8-8Pg1exHMNWJQE.qxd:8-8Pg1exHMNWJQE.qxd 1/1/02 6:10 AM Page 1

వారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
8-8-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 190 పేజీలు: 12 వెల: 6.50


ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు కేజ్రీవాల్ లేఖ

అమెరికా జాతీయ పక్షిగా 'బాల్డ్ ఈగిల్'

5లో

# మూడు నెలలు రిజిస్ట్రేషన్లు నిలిపివేత

- అక్టోబర్ 1నుంచి కొత్త మద్యం పాలసీ
- మావోయిస్టులపై నిషేధం పొడిగింపు
- ఇద్దరికి మించిన సంతానం ఉన్నా స్థానిక ఎన్నికల్లో పోటీకి ఛాన్స్
- రాజముద్ర, క్యూఆర్ కోడ్‌తో కొత్త పాస్‌పుస్తకాలు
- వైద్య కళాశాలల్లో 380 పోస్టులు పెంపునకు ఓకే
- కేబినెట్ సమావేశంలో సిఎం చంద్రబాబు నాయుడు



**విజయవాడ,ఆగస్టు 7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రెవెన్యూశాఖలో మూడు నెలల పాటు రిజిస్ట్రేషన్లు నిలిపివేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.జగన్ ప్రభుత్వంలో ఆయన బొమ్మలతో ముద్రించి ఇచ్చిన పట్టాదారు పాస్ పుస్తకాలను వెనక్కు తీసుకుంటామన్నారు.వాటి స్థానే రాజముద్రతోను, క్యూఆర్‌కోడ్‌తో కూడిన పాస్ పుస్తకాలను అందిస్తామన్నారు.మంత్రి మండలి సమావేశంలో ఈ నిర్ణయాన్ని ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం అమలో ఉన్న మద్యం విధానం రద్దు చేసి అక్టోబరు1 నుంచి నూతన ఎక్సైజ్ పాలసీ అమలు తెస్తామన్నారు.ఈ దిశలో మంత్రి మండలిలో చర్చించినట్లు తెలిపారు.ఏపీలో మావోయిస్టులపై నిషేదం మరో ఏడాది పాటు కొనసాగించాలని సిఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశం నిర్ణయించింది.

రాష్ట్ర సచివాలయంలోని నాలుగవ భవనంలోని సమావేశ ప్రాంగణంలో జరిగిన ఈ సమావేశం పలు అంశాలపై నిశితంగా చర్చించి ఆమోదించింది. సాధారణ పరిపాలనఅంశాలపైచర్చిస్తూ ఆంధ్రప్రదేశ్ సెక్యూరిటీ యాక్ట్-1992 సెక్షన్3 ప్రకారం(ఎ) కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా(మావోయిస్టు), రివల్యూషనరీ ఫ్రంట్(ఆర్‌డిఎస్) సంస్థలపై ప్రస్తుతం ప్రభుత్వ నిషేధం ఉంది.మరో ఏడాది పాటు నిషేధాన్ని కొనసాగించాలని మంత్రి మండలి నిర్ణయించింది.వామపక్ష బావజాలం ప్రచారం చేస్తూ ,ఘర్షణ వాతావరణానికి తెరతీయడం, రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలకి వ్యతిరేకంగా ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు భంగం కలిగించడం,శాంతియుత వాతావరణంకు విఘాతం కల్పించడం, వ్యక్తులు, పోలీసులు హత్యలకు కారణమవుతున్న నేపథ్యంలో ఏ కేటగిరిలోని సంస్థలపై 2005 ఆగస్టు17 నుంచి నిషేదం కొనసాగుతుంది. బి కేటగిరిలోని సంస్థలకు చట్ట వ్యతిరేక సంఘాలుగా గుర్తిస్తూ 2012 ఆగస్టు9 నుంచి నిషేదం కొనసాగుతుంది.

గత మూడు దశాబ్దాదాలుగా మత్స్యకార సంపద, సంక్షేమం కోసం నామ మాత్రపు లీజులతో ప్రభుత్వ చెరువులను మత్స్యకార సహకార సంఘాలకు ఇచ్చారు. మత్స్యకారుల హక్కులకు భంగం కలిగించే విధంగా జీవో నెంబరులు 144,217లను గత ప్రభుత్వ జారీ చేసింది.అందులో భాగంగా పైలట్ ప్రాజెక్టు కింద ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లాలో 25,380 హెక్టార్ల నీటి విస్తీర్ణంతో ఎంపిక చేసిన 27 ప్రభుత్వ చెరువులను 6592 మత్స్యకార కుటుంబాలకు చెందిన 27 మత్స్యకార సహకార సంఘాలకు కేటాయించకుండా పబ్లిక్ ఆక్షన్‌ను వేసారు.ఈ అంశంపై పలు మత్స్యకార సంఘాలు న్యాయస్థానాలను ఆశ్రయించాయి. మత్స్యకారులకు ఇబ్బందిని కలి >>2

## బంగ్లా తాత్కాలిక ప్రభుత్వ చీఫ్‌గా యూనస్



### 15 మంది సభ్యులతో సలహా మండలి

### నేడు ఉదయం 8 గంటలకు ప్రమాణస్వీకారం

**ఢాకా, ఆగస్టు 7:** బంగ్లాదేశ్‌లో ఏర్పడిన రాజకీయ సంక్షోభాన్ని తెరదించేందుకుగాను ఆర్మీ పగ్గాలు చేపట్టిన సంగతి తెలిసిందే. నోబెల్ పురస్కార గ్రహీత ముహ్మద్ యూనస్ మిలిటరీ మద్దతున్న తాత్కాలికప్రభుత్వ పగ్గాలు చేపట్టనున్నట్లు చెపుతున్నారు. నిరసనల్లో పాల్గొన్న విద్యార్థి నాయకులుందరూ కూడా హసీనా వైదొలిగిన తర్వాత ఆర్మీ చీఫ్ జనరల్ వాకర్‌ఉజ్ జమాన్, అధ్యక్షుడు షహబుద్దీన్‌ను కలిసి చర్చలుజరిపారు. అంతేకాకుండా తాత్కాలిక ప్రభుత్వాన్ని ముహ్మద్ యూనస్ ఆధ్వర్యంలోనే ఏర్పాటుజరగాలని స్పష్టంచేసారు. దీనితో 15 మంది సభ్యులతో కూడిన సలహాదారుల కూటమి తాత్కాలిక ప్రభుత్వం నడుస్తుంది. గురువారం ఉదయం ఎనిమిది గంటలకు వీరంతా ప్రమాణ స్వీకారంచేస్తారని ఆర్మీ జనరల్ కార్యాలయం ప్రకటించింది.

తాత్కాలిక ప్రభుత్వం నడిపే కూటమిని సలహాదారుల మండలిగా పిలుస్తారు. సూక్ష్మరుణాల వ్యవస్థను ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తిగా ఖాన్ యూనస్‌కు పేరు ఉంది. 2012 నుంచి 2018వరకూ స్కాట్లాండ్‌లోని గ్లాస్కో కాలెడోనియన్ వర్సిటీకి కులపతిగా ఉన్నారు. చిట్టగాంగ్ వర్సిటీలో ఆర్థికశాస్త్ర ఆచార్యునిగా సేవలందించి బంగ్లాదేశ్‌లోని పేదల అభ్యున్నతికోసం కృషిచేసారు. చిట్టగాంగ్‌లో 1940లో జన్మించిన ఆయన ఓ సామాజిక కార్యకర్త, బ్యాంకర్, ఆర్థికవేత్త, మైక్రోఫైనాన్స్ >>2





## అన్న క్యాంటీన్లపై ఉత్తర్వులు జారీ

**విజయవాడ,ఆగస్టు7,ప్రభాతవార్తప్రతినిధి:** అన్న క్యాంటీన్ల ప్రారంభంపై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఆగస్టు15 నుంచి ఈ క్యాంటీన్లు ప్రారంభించనున్నట్లు ఉత్తర్వుల్లో ప్రభుత్వం స్పష్టం చేసింది.ఈ నెల 15 నుంచి తొలివిడతలో 100 చోట్ల అన్నక్యాంటీన్లు పెట్టనున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో తెలిపింది.రెండో విడతలో 83, మూడో విడతలో 20 అన్న క్యాంటీన్లును ప్రారంభిస్తున్నట్లు తెలిపింది.మొత్తం 203 క్యాంటీన్లుకు హరేకృష్ణ పౌండేషన్ ఆహారం సరఫరా చేస్తుంది.ఈ క్యాంటీనుల్లో టీఫిన్, మిల్స్‌లను అందిస్తారు.టిడిపి 2014-2019 మధ్య అధికారంలో ఉన్న సమయంలో అన్నా క్యాంటీన్లు ప్రతిపాదన చేసి అమలులోకి తీసుకుని వచ్చింది.ఇక్కడ రూ.అయిదుకే ఆహారం లభించడంతో వీటిపై పలువురు పేద ప్రజలు ఆధారపడుతూ వచ్చారు.2019 తరువాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు నిర్వాహణను నిలిపివేసింది.అధికారంలోకి వస్తే ఈ క్యాంటీన్లు తిరిగి ప్రారంభిస్తామని టిడిపి ప్రజలకు వాగ్దానం చేసింది.అంతే కాకుండా పలు చోట్ల అన్నా క్యాంటీన్లును టిడిపి నేతలు, కార్యకర్తలు స్వయంగా నిర్వహిస్తూ వచ్చారు.ఈ క్రమంలో టిడిపి,జనసేన,బీజెపి నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. క్యాంటీన్లు పునరుద్ధరిస్తామని అధికారం చేపట్టినవెంటనే సిఎం చంద్రబాబు ప్రకటించి.సదన దస్త్రాలపై సంతకాలు చేసారు.



ప్రజలనుంచి వినతిపత్రాలు తీసుకుంటున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

## ప్రజా సమస్యలపై కూటమి ప్రభుత్వం ఫోకస్

### డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ, ఆగస్టు7,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తోందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల స్పష్టం చేసారు.ఎటువంటి సమస్యనైనా నేరుగా ప్రభుత్వం దృష్టికి తీసుకుని వచ్చే అవకాశం కల్పించామన్నారు. ప్రజలు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను సమస్యలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకువస్తున్నారు. ఆయన ప్రభుత్వ కార్యక్రమాలో బిజీబిజీగా ఉన్నా ప్రజల అర్జీలను దాదాపు నేరుగా స్వీకరిస్తున్నారు.ఈ క్రమంలో , జనసేన పార్టీ కేంద్ర కార్యాలయానికి నిత్యం అర్జీలతో రాష్ట్రం నలుమూలల నుంచీ ప్రజలు వస్తున్నారు. పవన్ కల్యాణ్ కార్యాలయం వద్ద ఉన్న అర్జీదారుల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు. వారు తెలిపిన సమస్యలు సాంతం విన్నారు. మదనపల్లెకు చెందిన ఎం.ఆర్.లహరి అనే విద్యార్థిని ఉన్నత విద్యకు అమెరికా వెళ్లేందుకు కన్సల్టెన్సీని సంప్రదించింది. కొలంబస్ సెంట్రల్ యూనివర్సిటీలో సీటు ఇప్పిస్తామని చెప్పి తమ నుంచి రూ.30 లక్షలు కన్సల్టెన్సీ నిర్వాహకుడు వెంకట రెడ్డి వసూలు చేశారనీ తీరా చూస్తే ఆ పేరుతో యూనివర్సిటీ లేదని, మోసపోయామని, లహరి, ఆమె తల్లి లక్ష్మి వాపోయారు. ఇందుకు సంబంధించి వివరాలు నమోదు చేసుకొని పోలీసుల దృష్టికి తీసుకువెళ్లాలని తన కార్యాలయ అధికారులను ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. అమెరికాలో ఉన్న విశ్వ విద్యాలయాలు, కాలేజీలకు సంబంధించిన సమాచారం, ఉన్నత విద్యకు వెళ్లేందుకు అవసరమైన గైడెన్స్ రాష్ట్ర విద్యార్థులకు అందించేలా చూడాలని విదేశాంగ మంత్రిత్వ శాఖకు లేఖ రాయాలని నిర్ణయించారు. చిత్తూరు జిల్లాకు చెందిన రిషిత అనే బాలిక నరాల బలహీనతతో బాధపడుతోంది. తమ బిడ్డకు వైద్యం అందించడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తల్లి దండ్రులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. వివరాలు తీసుకొని మెరుగైన వైద్యం అందించేందుకు వైద్య నిపుణులతో సంబంధిత శాఖతో మాట్లాడాలని కార్యాలయ అధికారులకు సూచించారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నుంచి మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్స్ తమ సమస్యలు వివరిస్తూ వినతి పత్రం అందించారు. రెండు తెలుగురాష్ట్రాల ప్రజల మధ్యక సఖ్యతే ప్రగతికి మార్గం ఆల్ ఇండియా పర్మిట్ తోను, తెలంగాణ టెంపరరీ పర్మిట్ కట్టుకొని క్యాబ్స్ నడుపుతున్న ఆంధ్రప్రదేశ్ డ్రైవర్లను హైదరాబాద్‌లో అక్కడి డ్రైవర్లు అడ్డుకొంటున్నారని, ఫలితంగా 2 వేల కుటుంబాలు రోడ్డునపడుతున్నాయని ఏపీకి చెందిన క్యాబ్ డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేశారు. జూన్ 2 వ తేదీ నుంచి ఉమ్మడి రాష్ట్ర పరిధి అయిపోయిందని చెబుతూ ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు.

పవన్ కళ్యాణ్ స్పందిస్తూ ఉమ్మడి రాజధాని గడువు కాలం అయిపోగానే ఆంధ్రప్రదేశ్ క్యాబ్‌లు హైదరాబాద్‌లో ఉండకూడదని అడ్డుకోవడం సబబు కాదు. 2 వేల కుటుంబాల వేదన దీనిలో దాగుంది. కార్మికులు కలసికట్టుగా ఉండాలి. ఇక్కడ రాజధాని పనులు మొదలైతే ఎపి డ్రైవర్లకు ఉపాధి మెరుగవుతుంది. అప్పటి వరకూ సాటి డ్రైవర్లపై మానవత దృక్పధంతో ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాను. తెలంగాణ ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించేలా చొరవ తీసుకుంటాం. రెండు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల సఖ్యతే మనల్ని ప్రగతిలో ముందుకు నడిపిస్తుందన్నారు.



బుధవారం హోంమంత్రి అనితతో భేటీ అయిన సునీత

## హోంమంత్రి అనితతో వివేకా కుమార్తె సునీత భేటీ

**విజయవాడ,ఆగస్టు7,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి డాక్టర్ వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె నర్రెడ్డి సునీత హోంమంత్రి వంగలపూడి అనితను కలిసారు.తన తండ్రి హత్యకేసులో జరిగిన అన్యాయాన్ని హోంమంత్రి అనితకు డాక్టర్ సునీత వివరించారు.వివేకానందరెడ్డి హత్య అనంతరం చోటు చేసుకున్న పరిణామాలన్నింటిని డాక్టర్ సునీత హోంమంత్రికి వివరించారు. సచివాలయంలోని రెండవ బ్లాక్‌లోని హోంమంత్రి చాంబర్‌లో సునీత, మంత్రి అనిత కలుసుకున్నారు.గత ప్రభుత్వ హాయంలో స్థానిక పోలీసులు హంతకులకు అండగా నిలిచారని ఆరోపించారు.వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.విచారణ సమయంలో కేసును నీరుగార్చేలా వ్యవహరించారని తెలిపారు.సిబిఐ అధికారులపై తప్పుడు కేసుతో పాటు సాక్షులను బెదిరించినట్లు ఆమె మంత్రి అనితకు తెలిపారు.ఈ కేసు సీబీఐ విచారణలో ఉన్నందున ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని మంత్రి అనిత సునీతకు తెలిపారు. దోషులకు శిక్ష పడేలా చూసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని చెప్పారు. తప్పు చేసిన వారైన ప్రభుత్వం వదిలిపెట్టదని అనిత వ్యాఖ్యానించారు. వివేకానందరెడ్డి 2019లో హత్యకు గురయాయ్యరు.ఆయన హత్యలో కడప ఎంపీ ప్రమేయం ఉన్నట్లు సునీత ఆరోపిస్తున్నారు.ఆమెను మాజీ సీఎం జగన్‌కుమార్తె పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సమర్ధిస్తున్నారు. ఈ కేసులో నిందితునిగా వారు అభియోగిస్తున్న అవినాష్‌రెడ్డి వారి వరసకు తమ్ముడు.రాజకీయ,ఆర్ధిక కక్షలతో వివేకానందరెడ్డిని హత్య చేసారని సునీత అభియోగం.ఈక్రమంలో సునీత హోంమంత్రి అనితను కలుసుకోవడం ఆసక్తికర అంశం.

## బిసిలకు 33% రిజర్వేషన్‌కు అసెంబ్లీలో తీర్మానం

### మా ప్రభుత్వ హయాంలో చేనేత కార్మికులకు స్వర్ణయుగమే

### నేతన్నల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెడతాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ.ఆగస్టు7,ప్రభాతవార్తప్రతినిధి:** చట్టసభల్లో వెనుకబడిన వర్గాలకు 33 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానం చేస్తామని సిఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఇది పార్లమెంటులో చట్టరూపం దాల్చేలా పోరాటం చేస్తామన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. నామినేటెడ్ పోస్టుల్లో బిసిలకు న్యాయం చేస్తాం. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, స్పీకర్ పదవులను బిసిలకే ఇచ్చాం. మంత్రి వర్గంలోనూ అగ్రస్థానం కల్పించిన పార్టీ మాది. బిసిలు, ఆది నుంచి పార్టీకి అండగా ఉన్నారు. స్థానిక సంస్థల్లో మళ్లీ రిజర్వేషన్లు తెస్తాం అన్నారు. చేనేత రంగంలో సమగ్ర విధానం తీసుకొస్తాం. చేనేత కారుల్లో నైపుణ్యం పెంచి ఆధునిక శిక్షణ ఇప్పిస్తాం. వారికి ఆరోగ్యబీమా కల్పిస్తాం. చేనేత కార్మికులకు జీఎస్టీ తొలగించేందుకు ప్రయత్నిస్తాం. జీఎస్టీ తొలగించకుంటే రియింబర్స్ చేస్తాం. నేతన్నతలకు రూ.67 కోట్లు ఇచ్చి న్యాయం చేస్తాం. నేతన్నలు సామూహికంగా పనిచేసే విధానానికి శ్రీకారం చుడతాం. చేనేత మగ్గాల కోసం రూ.50వేల సాయం చేస్తాం. ప్రజలంతా చేనేత వస్త్రాలు ధరించాలి. చేనేత పరిశ్రమ కాపాడటం మన భాధ్యత. నెలకు ఒకరోజైనా చేనేత వస్త్రాలు ధరించాలని పిలుపునిస్తున్నా. చేనేత వస్త్రాలకు ఆన్‌లైన్ మార్కెటింగ్‌ను ప్రోత్సహిస్తాం.

చేనేత మరమగ్గాల కార్మికులకు, సౌర విద్యుత్ ప్యానెళ్ల ద్వారా ఉచిత విద్యుత్ అందిస్తాం. చేనేత కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తాం. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా చేనేతలో సహజ రంగులను ప్రోత్సహిస్తాం అని చంద్రబాబు తెలిపారు. ఏపీలో ఏ శాఖలో చూసినా దోపిడీ, విధ్వంసం, అవినీతి, వ్యవస్థల నిర్వీర్యమే కనబడుతోంది. గతంలో ఎన్నడూ ఇలా జరగలేదు. ఏనాడూ ఇన్ని ఇబ్బందులు చూడలేదు. వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టి నిర్వీర్యమైంది. ఇబ్బందులు ఉన్నాయని ఇచ్చిన హామీలను వదిలిపెట్టలేదు. తొలి రోజే ఐదు సంతకాలు పెట్టాను. క్యాబినెట్‌లో పెట్టి నిర్ణయాలుచేసి అమలు చేస్తున్నాం. వైఎస్సార్సీ నేతలు ఐదేళ్లలో ప్రజలభూములు, ఆస్తులు కొట్టేశారు. రికార్డులు తారుమారు చేసి పేదలను అనేక ఇబ్బందులు పెట్టారు అని చంద్రబాబు మండిపడ్డారు. మౌళిక సదుపాయాల ప్రాజెక్టులను నిలిపివేసి సంపద సృష్టి కేంద్రాలను వైఎస్సార్సీ ప్రభుత్వం దెబ్బతీసిందన్నారు. >>2



## జగన్ అక్రమాస్తుల కేసు

### సిబిఐ తీరుపై సుప్రీం అసహనం

**విజయవాడ, ఆగస్టు7,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి జగన్ అక్రమాస్తుల కేసులపై సుప్రీంకోర్టు విచారణ నిర్వహించింది.ఈ కేసుల్లో సిబిఐ తీరుపై అసహనం వ్యక్తం చేసింది. సుప్రీం కోర్టులో ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు దాఖలు చేసిన పిటిషన్‌లో జగన్ కేసులను విచారణ వేగవంతం చేయాలని కోరారు. కేసులను తెలంగాణ నుంచి మరో రాష్ట్రానికి బదలీ పాటు జగన్ బెయిల్ రద్దు చేయాలని కోరారు, దీనిపై జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టి సిబిఐపై మండిపడింది. మే 2న సిబిఐ దాఖలు చేసిన అఫిడవిట్‌లో పేర్కొన్న అంశాలు ఆశ్చర్యకంగా ఉన్నాయని జస్టిస్ సంజీవ్ ఖన్నా వ్యాఖ్యానించారు. ఆరుగురు జడ్జిలు మారిపోవడం, రిటైర్ కావడం జరిగిందని రఘురామ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కోర్టుఇచ్చిన ఆదేశాలు తప్పంటూ కాలయా >>2

## కృష్ణమ్మ వరద పరవళ్లు

### భారీ వరదతో 70 గేట్లు ఎత్తివేత



బుధవారం ప్రకాశం బ్యారేజినుంచి నీటికి దిగువకు విడుదల చేస్తున్న దృశ్యం

**విజయవాడ,ఆగస్టు7,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ప్రకాశం బ్యారేజీకి భారీగా కృష్ణానది వరద నీరు తరలివస్తోంది.ఆనకట్టు జలశయానికి కృష్ణమ్మ పొటెత్తడంతో జలవనరుల శాఖ ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా 70 ఎట్లును ఏత్తివేసింది. దిగువకు 73,227 క్యూసెక్కుల నీటిని విడుదల అధికారులు విడుదల చేసారు.కాల్వల ద్వారా 13,477 క్యూసెక్కుల నీటని దిగువ విడుదల చేసారు.బుధవారం రాత్రికి వరద నీరు మరింతగా వచ్చి చేరే అవకాశం ఉందంటున్నారు.లక్షన్నర కూసెక్కులకు రిజర్వాయర్ నీరు చేరుకుంటుందంటున్నారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టు గేట్లు ఎత్తివేయడంతో నీరు దిగువకు వస్తూ ప్రకాశం బ్యారేజీకి చేరుతుంది.ఇక్కడ నది పరవళ్ళు తొక్కుతుంది.నదిలోకి జాలర్లును అనుమతించడం లేదు.భవానీ ద్వీపానికి పడవల ద్వారా ప్రయాణికుల వెళ్లేందుకు అనుమతినివ్వడం లేదు. బ్యారేజీ గేట్లు ఎత్తివేసిన క్రమంలో కృష్ణా,ఎన్టీఆర్ జిల్లాల అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తున్నారు.దిగువ ప్రాంతాల ప్రజలను ఇప్పటికే అధికారులు అప్రమత్తం చేసారు.కాల్వల ద్వారా విడుదల చేసే వరదనీరు పూడిక ప్రభావంతో రోడ్లపైకి చేరుకోకుండా ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ సాగిస్తున్నారు.కృష్ణకు ఉపనదులైన కట్టలేరు,వైరా, మున్నేరు వరద నీటితో పొంగి ప్రవహిస్తున్నాయి. కీసర దగ్గర ఉపనది ఉధృతంగా ముందుకు ప్రవహిస్తుంది . వరద నీరంతా కూడా ఎగువన ప్రకాశం బ్యారేజీ వైపుకు వెళ్లి కృష్ణానదిలో కలుస్తుంది. ప్రకాశం బ్యారేజీ వద్ద పరవళ్ళు తొక్కుతున్న కృష్ణమ్మ చూపరులకు ఆసక్తికరంగా మారింది. ఉండవల్లిలోని తన నివాసగృహం నుంచి విజయవాడలో ఒక కార్యక్రమానికి వెళ్లి వస్తూన్న సిఎం చంద్రబాబు తన కాన్వాయ్ ఆనకట్ట >>2

## రెజ్లర్ ఫొగట్‌పై అనర్హత వేటు..

### పార్లమెంటులో విపక్షాలు చర్చకు డిమాండ్

5లో

8-8pg2exHMNWJQE.qxd:8-8pg2exHMNWJQE.qxd 1/1/02 6:07 AM Page 1





బుధవారం విజయవాడలో కృష్ణా బ్యారేజి వద్ద వరద ఉధృతిని పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

# కృష్ణమ్మ వరద పరవళ్లు

>> వంతెనపై నిలిపి, కారు దిగి కిందకు వచ్చి స్వయంగా కృష్ణానది వరద ప్రవాహన్ని తిలకించారు. భవిష్యత్తులో కృష్ణానది నీరు వృధాగా సముద్రంలో కలువకుండా చర్యలు తీసుకోవాలని, ఈ దిశలో ఎగువన మరో బ్యారేజీ నిర్మాణం చేపట్టాలని అధికారులతో వ్యాఖ్యానించారు.

# ప్రభుత్వ చీఫ్‌గా యూనస్

>> బ్యాంక్ ద్వారా లక్షలమంది ప్రజలను పేదరికంనుంచి బయటపడేసి ఘనత సాధించారు. అందుకుగాను 2006లో నోబెల్ శాంతిబహుమతి అందుకున్నారు. అనేక ప్రతిష్టాత్మక అవార్డులు కూడా పొందారు. బంగ్లాదేశ్ ప్రభుత్వం రద్దుచేయాలని, తాత్కాలి సారధిగా యూనస్‌పేరును కూడా నిరసనకారులే ప్రతిపాదించారు. హసీనాతో ఘర్షణ పడినందుకు యూనస్‌పై కొన్ని డజన్లకేసులున్నాయి. ఒకకేసులో ఆరునెలల జైలుశిక్ష పడింది. తన దేశం తన ప్రజలకోసం ఎలాంటి బాధ్యతలైనా తీసుకుంటానని యూనస్ అన్నారు. స్వేఛ్ఛాయుత ఎన్నికలు జరగాలని పిలుపునిచ్చారు. హసీనా వైదొలగడంతో దేశానికి రెండోసారి విముక్తి లభించిందని అన్నారు. బంగ్లాదేశ్ ఆర్మీ ఈసందర్భంగా అనేక మంది ఆర్మీ జనరల్స్‌ను ప్రక్షాళనచేసింది. కొందరిని హోదా తగ్గించడం కూడా జరిగింది. షేక్ హసీనాకు దగ్గరగా ఉన్నవారంతా పదవులు కోల్పోయారు. జియావుల్ అహసన్ రాపిడ్ యాక్షన్ బెటాలియన్ పారామిలిటరీ ఫోర్స్‌కు కమాండర్‌గా ఉన్నారు. ఆయన్ను సైతం తొలగించారు. అంతే కాకుండా ఇప్పటివరకూ జైళ్లలో ఉన్న నాయకులు కూడా హడావిడిగా విడుదలయ్యారు. ఇందులో బంగ్లాదేశ్ నేషనల్ పార్టీచీఫ్ ఖలీదా జియాకూడా విడుదలయ్యారు. ఆమెను గృహనిర్బంధం పేరిట జైలులో ఉంచిన సంగతి తెలిసిందే. వందలాది హిందువుల గృహాలు, వాణిజ్య సంస్థలు, దేవాలయాలను ధ్వంసంచేసారని షేక్ హసీనా ప్రభుత్వం పతనం అయినప్పటినుంచి ఈవిధ్వంసం కొనసాగిందనిచెపుతున్నారు. బంగ్లాదేశ్‌లో మొదలయిన ప్రభుత్వ వ్యతిరేక ర్యాలీలు నిరసనల్లో సుమారు 400 మందికిపైగా చనిపోయారు. వెయ్యి మందికిపైగా తీవ్ర గాయాలపాలయిన సంగతి తెలిసిందే. బంగ్లాదేశ్ విముక్తిపోరాటంలో పాల్గొని అమరులైన కుటుంబాలకు 30శాతం రిజర్వేషన్లు కల్పించడమే ఇందుకు ప్రధాన కారణంగా మారింది.

# అక్రమాస్తుల కేసు

>>పన చేస్తున్నారని జస్టిస్ సంజీవ్ ఖన్నా అసహనం వ్యక్తం చేశారు. దీనికి, ట్రయల్‌కి సంబంధం లేదని వ్యాఖ్యానించారు. డిశ్చార్జ్ పిటిషన్లు వేస్తున్నారని. ట్రయిల్ ముందుకు సాగకుండా ఇది అడ్డంకిగా మారుతోందని సుప్రీంకోర్టుకు సిబిఐ తెలిపింది. సుప్రీంకోర్టులో తాము కూడా అనేక పిటిషన్లు విచారించి డిశ్చార్జ్ చేస్తున్నామని తమకు ఎలాంటి అడ్డంకి రావడం లేదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. సిబిఐ తరపున వాదనలు వినిపించేందుకు అదనపు సొలిసిటర్ జనరల్ రాజు అందుబాటులో లేరని ఇతర న్యాయవాదులు న్యాయమూర్తికి తెలిపారు. అనంతరం ఈ కేసును నవంబర్ 11కు వాయిదా పడింది. ఇలాంటి కేసుల విచారణలో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం ట్రయల్ చేపట్టాలని సూచించారు. ఇప్పటికే మార్గదర్శకాలు ఉన్నందున వాటిని అనుసరించాల్సిందేనని జస్టిస్ సంజీవ్ ఖన్నా స్పష్టం చేశారు. అవే సిబిఐకి కూడా వర్తిస్తాయని తెలిపారు.

# మూడు నెలలు రిజిస్ట్రేషన్లు నిలిపివేత

>> గించే క్రమంలో ఉన్న జీవోలను రద్దు చేయాలని మంత్రి మండలి నిర్ణయించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ మత్సకారులకు అండగా ఉండే దిశలో మన ప్రభుత్వం ఉండాలన్నారు. మంత్రి మండలి మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇద్దరు పిల్లలకు మించి ఉన్న వారు మున్సిపల్ కార్పోరేషన్, మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేయడం, సభ్యులుగా కొనసాగడాన్ని నిషేదిస్తూ ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ నగరపాలక చట్టం-1955, ఎపి పురపాలక చట్టం-1965లో చేసిన చట్టసవరణలు రద్దుకోసం చేసిన ప్రతిపాదనలను రాష్ట్రమంత్రి మండలి కీలక నిర్ణయం తీసుకుంది. తగ్గుతున్న పునరుత్పత్తి రేటును పరిగణనలోకి తీసుకుంటూ మారుతున్న సామాజిక ఆర్థిక అవసరాలను జనభా స్దిరీ కరణ, జనభా సమతుల్యతను దృష్టిలో ఉంచుకుని సదరు నిబంధనలు ప్రస్తుత పరిస్దితలకు వర్తించనందున ఆ చట్టసవరణ రద్దుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలున్న నగర, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా ప్రకటిస్తూ 1955, 1964, 1994లో వచ్చిన ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ చట్టాలకు సవరణల ద్వారా కుటుంబ నియంత్రణను ప్రోత్సహించేలా జత చేసిన నిబంధనలను రద్దు చేసే ప్రతిపాదనలకు రాష్ట్ర క్యాబినేట్ ఆమోదం తెలిపింది. పంచాయతీ రాజ్ స్థానిక సంస్థల పరిధిలో ఉన్న ఇదే మాదిరి నిబంధనను రద్దు చేసింది. జాతీయ వైద్య కమీషన్ నిబంధనలకు అనుగుణంగా విజయనగరం, రాజమహేంద్రవరం, ఏలూరు. మచిలీపట్టణం, నంద్యాలలో 150 సీట్లుతో ఏర్పాటు చేసిన నూతన వైద్య కళాశాలకు సంబంధించి గతంలో మంజూరైన పోస్టులకు అదనంగా 380 పోస్టుల భర్తీ చేపట్టాలన్న ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. పాడేరు, .మార్కాపురం, పులివెందుల., ఆదోని, మదనపల్లెలో నిర్మించిన నూతన వైద్యకళాశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి 100 సీట్లుతో మొదటి సంవత్సరం ఎంబిబిఎస్ కోర్సును ప్రారంభించడానికి అనుమతి కోరుతూ చేసిన ప్రతిపాదనకు కేబినేట్: ఆమోదం తెలిపింది.

నేషనల్ మెడికల్ కమీషన్ నూతన నిబంధనల అవసరాలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. పిపిపి మోడల్‌ను అధ్యయనం చేయాల్సిందిగా ముఖ్యమంత్రి మంత్రిమండలి సమావేశంలో సూచించారు. జలవనరుల శాఖ జీవో నెంబరు 40 రద్దు కోసం చేసిన ప్రతిపాదనను మంత్రి మండలి ఆమోదించింది. ఈ జీవో ప్రకారం నంద్యాల జిల్లా సుండిపెంట(శ్రీశైలం ప్రాజెక్ట్) గ్రామ పంచాయతీకి కేటాయించిన భూమిని రద్దు చేస్తూ నీటిపారుదల శాఖకు బదలాయించే ప్రతిపాదనను రాష్ట్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

జల వనరులశాఖకు బదిలీ చేసిన 208.74 ఎకరాల భూమిలో చేపట్టిన నిర్మాణాలను భవిష్యత్తు అవసరాల దృష్ట్యా యధాతధంగా ఉంచాలని చేసిన ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ తిరుపతి ఆధ్యాత్మిక క్షేత్రం తరువాత రాష్ట్రంలో అత్యధికంగా టెంపుల్ టూరిజం, రెవెన్యూ ఉన్న దేవాలయం శ్రీశైలం అన్నారు. ఈ శ్రీశైలం ప్రాజెక్టు నీటి విడుదల సందర్భంగా అత్యధిక భక్తులు, .పర్యాటకులు సుండిపెంట. శ్రీశైలం ప్రాజెక్టుకు దేవాలయానికి వస్తున్న తరుణంలో ఆదాయం పెంచేందుకు పర్యాటకాభివృద్ధికి ఈ స్థలాన్ని భవిష్యత్తులో బదలాయించాలని సూచించారు. మంత్రి మండలి పలు కీలక ప్రతిపాదనలు ఏకగ్రీవంగా ఆమోదించింది,

# కమలా హారిస్‌కు అనుకూలంగా 99 శాతం ఓట్లు

**వాషింగ్టన్, ఆగస్టు 7:** అమెరికా ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ డెమోక్రటిక్ పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థిగా లాంఛనంగా ఖరారయ్యారు. ఈ విధంగా దేశంలోని ప్రధాన పార్టీ నుంచి నామినేషన్ పొందిన తొలి భారతీయ అమెరికన్‌గా ఆమె గుర్తింపు పొందారు. ఈ యేడాది నవంబరు 5న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మాజీ అధ్యక్షుడు, డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌ను ఎదుర్కొంటారు. హారిస్ నామినేషన్ అధికారికమైంది. ఆమెకు అనుకూలంగా 99 శాతం మంది పార్టీ ప్రతినిధుల ఓట్లు లభించాయి. దేశవ్యాప్తంగా సుమారు 4,567 మంది హారిస్‌ను బలపరుస్తూ ఓటేశారు. ఇదిలా ఉండగా హారిస్ తన ఉపాధ్యక్ష అభ్యర్థిగా మిన్నెసోటా గవర్నర్ టిమ్‌వాజ్‌ను ఎంపిక చేసుకున్నారు. ఈ మేరకు పేరు వెల్లడించడానికి ఇష్టపడని ముగ్గురు వ్యక్తులు తెలిపినట్లు సమాచారం. వెస్ట్ పాయింట్‌కు చెందిన చిన్న పట్టణం నెబ్రాస్కాలో పెరిగిన వాజ్ సామాజిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా, ఫుట్‌బాల్ కోచ్‌గా పనిచేశారు. రాజకీయాల్లోకి రాకముందు వరకూ మిన్నెసోటాలోని మంకాటో వెస్ట్ హైస్కూల్ యూనియన్ మెంబర్‌గా వ్యవహరించారు. మిన్నెసోటా జిల్లా నుంచి 2006లో తొలిసారి కాంగ్రెస్‌కు ఎన్నికయ్యారు. ఆర్మీ నేషనల్ గార్డ్‌లో 24 ఏళ్లు పనిచేశారు. 2018లో గవర్నర్‌గా పోటీ చేసి గెలుపొందారు. ఆయన ఎంపిక ద్వారా దేశ పశ్చిమ మధ్య ప్రాంతంలో డెమొక్రటిక్ పార్టీకి కొత్త ఉత్సాహం వస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.



ఫిజి పర్యటనలో బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సుబ్రహ్మణ్యస్వామి మందిరంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

# మళ్లీ అధ్యక్ష ఎన్నికల బరిలో శ్రీలంక రాజపక్సే కుటుంబం!

**కొలంబో, ఆగస్టు 7:** దేశాన్ని తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టి ప్రజాగ్రహానికి గురై పదవి నుంచి వైదొలిగిన శ్రీలంకలోని రాజపక్సే కుటుంబం మరోసారి తెరపైకి వచ్చింది. ఈసారి దేశ అధ్యక్ష ఎన్నికల బరిలో తమ కుటుంబ వారసుడి పేరును ప్రకటించింది. ఎస్‌ఎల్‌పిపి పార్టీ తరపున దేశ అధ్యక్ష అభ్యర్థిగా నమల్ రాజపక్సే పేరును ప్రతిపాదించారు. ఈ విషయాన్ని పార్టీ ప్రధాన కార్యదర్శి సాగర కరియవసామ్ వెల్లడించారు. దీంతో లంక అధ్యక్ష ఎన్నికల పోరు ప్రధానంగా నలుగురి మధ్య జరగనుందని విశ్లేషకులు అంచనావేస్తున్నారు. ఇప్పటికే ప్రస్తుత అధ్యక్షుడు విక్రమసింఘే, ప్రతిపక్ష నేత సజిత ప్రేమదాస, జివిపి నాయకుడు అరుణకుమార దిశనాయకే బరిలో నిలిచారు. రాజపక్సాకు చెందిన కుటుంబమే 2022లో జులైలో విక్రమసింఘేకు అధికారం దక్కేలా సహకరించింది. ఆయన గొటబాయ నుంచి అధికారం స్వీకరించారు. 2022 ఏప్రిల్ మధ్యలో శ్రీలంక ప్రభుత్వం తొలిసారి అప్పులు చెల్లించలేక చేతులు ఎత్తేసింది. ఆ తర్వాత దేశ వ్యాప్తంగా చోటు చేసుకున్న ఆందోళనలు, అధ్యక్ష భవనం ఆక్రమణతో గొటబయ పదవిని వదులుకున్నారు. దీంతో విక్రమసింఘే అధికారం చేపట్టారు. తాజాగా ఎస్‌ఎల్‌పిపికి చెందిన దాదాపు 100 మంది ఎంపిలు రాజపక్సేకు మద్దతుగా వచ్చినవేళ నమల్ పేరు తెరపైకి రావడం గమనార్హం. తొలుత ఎస్‌ఎల్‌పిపి నుంచి వ్యాపారవేత్త దమ్మిక పెరేరాను అభ్యర్థిగా బరిలోకి దించాలని భావించారు. కానీ, వ్యక్తిగత కారణాలు చూపుతూ ఆయన పోటీకి విముఖ వ్యక్తం చేశారు. దీంతో అప్పటికప్పుడు నమల్ పేరును ప్రకటించారు. మహీందా రాజపక్సే కుమారుడే నమల్.

# మా అమ్మ ఎక్కడా ఆశ్రయం కోరలేదు..

## అమెరికా వీసా రద్దు వార్తలపై హసీనా తనయుడు

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా ఏ దేశంలోనూ ఆశ్రయం కోరలేదని ఆమె తనయుడు సాజీబ్ వాజెద్ వెల్లడించారు. అమెరికా ప్రభుత్వం ఆమె వీసాను రద్దు చేసిందంటూ మీడియా కథనాలు వెలువడిన తరుణంలో ఆయన నుంచి ఈ స్పందన వచ్చింది. ఆమె ఆశ్రయం విషయంలో యూకె, యుఎస్ ప్రభుత్వాలు స్పందించడం లేదనే వార్తల్లో ఎలాంటి నిజం లేదని తెలిపారు.

ఆమె ఆశ్రయానికి సంబంధించి వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు. ఆమె ఎక్కడా ఆశ్రయం కోరలేదు. కాబట్టి యుకె, యుఎస్ ఇంకా స్పందించలేదనే ప్రశ్నకు ఆస్కారమే లేదు అని సాజీబ్ వెల్లడించారు. అలాగే అమెరికాతో ఎలాంటి చర్చలు జరగలేదని తెలిపారు. తప్పనిసరి పరిస్థితుల్లో బంగ్లాదేశ్ ప్రధాని పదవి నుంచి వైదొలగాల్సి వచ్చిన షేక్ హసీనా మరో రెండ్రోజులపాటైనా భారత్‌లోనే ఆశ్రయం పొందడం అనివార్యమయ్యేలా ఉంది. వాస్తవంగా మనదేశం మీదుగా బ్రిటన్‌కు వెళ్లి అక్కడ తాత్కాలిక ఆశ్రయం పొందాలనేది ఆమె ఉద్దేశం. హిండన్ వైమానిక స్థావరంలో దిగడానికి ముందు ఇదే విషయాన్ని ఆమె సన్నిహిత వర్గాలు భారత ప్రభుత్వానికి తెలిపాయి.

THE GOVERNMENT OF BODOLAND
Results of 07/08/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 899583
2nd Prize Rs.7000/- 46292
3rd Prize Rs.3500/-
00779 12174 12941 33646 38277
40266 48397 53744 65778 88127
4th Prize Rs.200/-
0188 0746 2454 2955 3664
5506 6979 7299 9187 9278
5th Prize Rs.100/-
0095 0504 0528 1168 2113
4323 7692 8661 9416 9446
6th Prize Rs.50/-
0244 3069 4522 6102 7285 9019
0312 3107 4620 6179 7354 9174
0693 3235 4635 6243 7477 9349
0725 3350 4651 6312 7521 9438
0736 3355 4767 6415 7543 9516
0977 3383 4919 6474 7713 9561
1081 3498 4986 6607 7871 9645
1252 3501 5032 6785 7876 9706
1261 3545 5180 6790 7900 9746
1407 3729 5276 6878 7974 9752
1668 3813 5450 6894 8076 9759
2061 3832 5733 6944 8112 9815
2118 4016 5747 7048 8240 9943
2155 4275 5752 7119 8475 9986
2230 4300 6005 7158 8745 9996
2308 4357 6050 7174 8762
2737 4488 6069 7275 8803

KUIL SERIES Dr No:6
1st Prize Rs.100000/- 690228
2nd Prize Rs.7000/- 88572
3rd Prize Rs.3500/-
03000 18551 25226 27431 55380
56977 59268 61163 63175 86046
4th Prize Rs.200/-
0191 1892 2813 6299 6312
6325 6507 7036 8710 9065
5th Prize Rs.100/-
1683 2313 2318 2454 2750
3649 5538 7745 7795 7843
6th Prize Rs.50/-
0058 1710 4019 5613 6830 8686
0145 1994 4480 5620 6897 8747
0261 2171 4543 5701 6982 8821
0383 2204 4649 5751 6983 8922
0437 2561 4698 5778 7025 9108
0555 2648 4725 5845 7084 9115
0695 2705 4748 5896 7588 9238
0711 2709 4752 5949 7819 9252
0879 3069 4787 6204 7821 9259
0925 3101 4820 6216 7963 9350
1109 3359 4907 6326 7994 9358
1241 3552 4961 6479 8094 9487
1283 3566 5015 6576 8123 9509
1533 3570 5064 6698 8418 9526
1553 3707 5158 6719 8465 9762
1611 3749 5207 6779 8612
1658 3933 5285 6809 8623

ROSA SERIES Dr No:6
1st Prize Rs.100000/- 761747
2nd Prize Rs.7000/- 79942
3rd Prize Rs.3500/-
01256 22976 37799 40421 41688
64985 80433 83965 85610 87353
4th Prize Rs.200/-
0343 1404 1901 2225 3122
3516 4715 7000 8073 9558
5th Prize Rs.100/-
0911 2298 3633 3779 3913
5747 6469 7167 8971 9885
6th Prize Rs.50/-
0039 1971 3166 4916 6722 8673
0063 2094 3240 5153 6956 8924
0342 2202 3313 5164 7026 9170
0738 2296 3489 5206 7097 9233
0850 2349 3510 5242 7142 9333
0939 2422 3635 5445 7153 9379
1151 2500 3660 5863 7194 9380
1359 2624 3963 5933 7347 9482
1396 2670 3993 5937 7496 9567
1476 2676 4163 6067 7553 9656
1506 2799 4201 6199 7670 9709
1514 2802 4339 6365 7708 9778
1595 3009 4409 6404 7806 9807
1641 3130 4555 6420 7900 9815
1650 3134 4753 6536 8222 9856
1838 3143 4772 6673 8224
1945 3161 4861 6705 8227

DEAR SERIES Dr No:6
1st Prize Rs.100000/- 334531
2nd Prize Rs.7000/- 33448
3rd Prize Rs.3500/-
11703 18550 21916 23612 28552
31041 35293 42079 75473 93925
4th Prize Rs.200/-
1508 2404 3232 4556 6374
6777 7438 8665 8849 9593
5th Prize Rs.100/-
2268 2345 3664 3745 4662
6002 7100 7314 7430 9102
6th Prize Rs.50/-
0062 2039 4095 5388 6838 8605
0436 2114 4304 5433 6840 9054
0454 2272 4321 5588 6874 9226
0524 2299 4487 5610 6937 9251
0607 2346 4490 5754 6963 9266
0647 2478 4591 5841 7284 9345
0691 2731 4596 5951 7348 9444
0816 2737 4599 6123 7356 9481
0848 3124 4714 6162 7487 9491
1018 3364 4723 6315 7523 9637
1053 3373 4819 6341 7539 9662
1073 3425 5015 6426 7611 9840
1174 3580 5078 6604 7878 9858
1293 3626 5115 6669 7883 9899
1516 3742 5122 6687 7923 9945
1624 3948 5289 6696 8033
1980 4075 5367 6819 8438

THANGAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 847629
2nd Prize Rs.7000/- 06676
3rd Prize Rs.3500/-
11026 24441 31583 31991 39349
43319 53034 55121 65526 76946
4th Prize Rs.200/-
0695 1575 3582 4735 5696
6709 6900 7161 7243 8652
5th Prize Rs.100/-
0073 0182 0585 1029 2350
2421 2744 6149 6275 9221

NALLANERAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 776211
2nd Prize Rs.7000/- 57502
3rd Prize Rs.3500/-
09299 14620 14976 23483 25753
36252 50828 90336 97495 98659
4th Prize Rs.200/-
1205 2135 7662 7752 7927
8127 8345 8945 9633 9866
5th Prize Rs.100/-
0387 3024 4372 4965 5100
7300 7690 8329 8490 9245

THE GOVERNMENT OF BODOLAND
Results of 07/08/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:6
1st Prize Rs.100000/- 723159
2nd Prize Rs.7000/- 36673
3rd Prize Rs.3500/-
19192 39201 41711 43188 54924
60318 62385 63256 72193 74504
4th Prize Rs.200/-
0434 1195 1594 2528 4107
5536 6416 7256 7965 8200
5th Prize Rs.100/-
0287 1150 4057 4380 4653
4711 5290 5964 6268 7477
6th Prize Rs.50/-
0040 1883 3321 4913 6300 8049
0131 1996 3359 5212 6327 8090
0300 2212 3629 5259 6478 8302
0445 2309 3752 5332 6565 8380
0850 2330 3841 5544 6798 8589
1023 2355 3867 5546 6859 8837
1031 2449 3874 5644 6938 8851
1105 2468 4183 5689 6943 8901
1164 2485 4257 5771 7033 8950
1375 2488 4373 5896 7057 9257
1518 2773 4462 5897 7120 9357
1610 2803 4539 5917 7311 9487
1691 2908 4559 5939 7390 9659
1704 2967 4561 6096 7566 9740
1708 3133 4655 6100 7568 9800
1719 3230 4718 6255 7838
1772 3265 4794 6281 8011

VISHNU SERIES Dr No:6
1st Prize Rs.100000/- 472863
2nd Prize Rs.7000/- 81247
3rd Prize Rs.3500/-
12201 13940 14724 23765 33555
35803 54883 78129 80108 88257
4th Prize Rs.200/-
0047 0850 2273 3755 3988
5133 5361 6423 6424 7280
5th Prize Rs.100/-
1493 1730 3189 3696 4107
4338 6366 7206 7548 8278
6th Prize Rs.50/-
0016 1959 3728 5465 7343 9023
0051 2006 3751 5505 7365 9024
0184 2269 4204 5552 7447 9058
0241 2313 4267 5584 7708 9339
0348 2380 4588 5629 7710 9480
0403 2393 4613 5655 7884 9587
0553 2610 4674 5785 8061 9598
0760 2620 4717 5944 8151 9605
1015 2784 4757 6057 8182 9635
1019 3119 4809 6361 8402 9823
1166 3130 4852 6455 8456 9852
1315 3186 5260 6461 8470 9871
1566 3188 5261 6632 8517 9892
1727 3302 5280 6647 8859 9905
1750 3340 5323 7093 8921 9984
1882 3597 5383 7139 8992
1927 3711 5398 7185 9019

SWARNALAXMI SERIES Dr No:6
1st Prize Rs.100000/- 173402
2nd Prize Rs.7000/- 95506
3rd Prize Rs.3500/-
16732 27108 27445 38385 49681
51415 62431 62773 73787 84325
4th Prize Rs.200/-
1566 1606 2679 2893 3325
5638 5648 6460 7064 8912
5th Prize Rs.100/-
0171 1964 2090 4332 5156
5345 6604 7914 9077 9139
6th Prize Rs.50/-
0086 1530 2904 4950 6423 8264
0181 1802 2922 5013 6495 8326
0224 1837 2945 5038 6613 8343
0257 1952 2987 5104 7014 8350
0387 2094 3326 5114 7038 8367
0427 2118 3531 5131 7069 8458
0526 2197 3852 5240 7148 8498
0554 2237 3955 5331 7307 8516
0851 2277 4145 5358 7452 8673
0890 2428 4149 5359 7474 8816
0914 2459 4169 5389 7590 9140
0939 2460 4192 5707 7711 9442
1152 2587 4227 5725 7719 9844
1204 2634 4359 5786 7926 9887
1227 2648 4410 6163 7951 9953
1291 2668 4430 6256 7983
1446 2866 4503 6288 8002

LION SERIES Dr No:6
1st Prize Rs.100000/- 761394
2nd Prize Rs.7000/- 72224
3rd Prize Rs.3500/-
15776 26175 26767 37872 48376
59653 61825 83251 94362 94564
4th Prize Rs.200/-
2137 2973 3437 3669 3865
4863 8045 8765 8898 9429
5th Prize Rs.100/-
0353 0421 2159 2323 3286
3722 4272 6491 8662 9602
6th Prize Rs.50/-
0001 1966 3677 5087 6180 7953
0021 2072 3734 5216 6372 7960
0210 2080 3884 5306 6492 7986
0279 2140 3894 5376 6497 8165
0373 2205 3926 5422 6580 8672
0560 2269 3977 5471 6653 8792
0714 2308 4032 5494 6675 8905
0776 2385 4078 5636 6681 8955
1067 2398 4130 5688 6838 9020
1210 2421 4223 5740 6870 9108
1540 2562 4309 5769 7041 9408
1580 2744 4318 5999 7060 9517
1781 2764 4652 6056 7086 9607
1798 2807 4655 6080 7309 9758
1810 2844 4880 6154 7474 9790
1861 2869 4940 6156 7494
1945 3428 4946 6173 7595

6th Prize Rs.50/- (THANGAM SERIES)
0221 2697 3860 5188 7274 8894
0240 2714 3874 5200 7474 8952
0258 2737 3894 5291 7507 8966
0265 2846 3975 5332 7533 8975
0279 2958 4064 5353 7550 8990
0859 2987 4104 5534 7673 9078
0984 3008 4141 5705 7692 9174
1044 3009 4305 5822 7813 9407
1157 3015 4399 5851 7847 9434
1173 3057 4432 6090 7859 9436
1373 3086 4460 6103 8103 9539
1405 3183 4639 6174 8479 9633
1513 3271 4660 6456 8559 9656
1676 3466 4716 6589 8658 9846
1798 3486 4864 6691 8715 9850
1926 3489 4901 6986 8777
2166 3663 4912 7127 8779

6th Prize Rs.50/- (NALLANERAM SERIES)
0093 1765 3624 5501 6946 8500
0176 1774 3639 5528 7007 8578
0196 1918 3818 6146 7027 8668
0237 1980 4026 6214 7078 8773
0302 2053 4151 6270 7106 8890
0305 2354 4160 6275 7123 8964
0506 2650 4339 6514 7233 8978
0620 2661 4450 6575 7298 9026
0722 2738 4700 6699 7394 9048
0770 2858 4796 6737 7637 9052
0965 3186 4799 6748 7675 9131
1090 3229 4831 6753 7769 9172
1284 3335 4852 6774 7998 9301
1384 3338 4890 6790 8170 9600
1464 3340 4930 6865 8276 9922
1643 3406 5185 6873 8394
1740 3493 5286 6877 8458

# తాజ్‌మహాల్ వద్ద నీటి సీసాలపై నిషేధం

**ఆగ్రా, ఆగస్టు7:** తాజ్‌మహాల్‌పై మరోసారి వివాదం తలెత్తింది. ఆ అపురూప కట్టడంలోని ప్రధాన సమాధి వద్దకు నీటి సీసాలను తీసుకెళ్లడాన్ని నిషేధించారు. ఎవరైనా పర్యాటకులకు తాగునీరు అవసరమైదే ప్రధాన సమాధి సమీపంలోనే ఉండే చమేలీ ఫ్లోర్‌లోకి వచ్చి నీటిని తాగవచ్చని భారతీయ పురాతత్వ సర్వేక్షణ అధికారులు తెలిపారు. తాజ్‌మహాల్ అసలు పేరు తేజోమహాలయం అని అది శివుడికి నెలవు అని అఖిల భారత హిందూ మహాసభ వాదిస్తోంది. ఈ క్రమంలోనే ఆగస్టు 3న అఖిల భారత హిందూ మహాసభ కార్యకర్తలు శ్యామ్, వినేష్‌లు తాజ్‌మహాల్‌లోని ప్రధాన సమాధిపై గంగాజలం పోశారు. సిఐఎస్‌ఎఫ్ ఫిర్యాదు మేరకు శ్యామ్ వినేష్‌లపై తాజ్ గంజ్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదయింది. మీరా రాఠోడ్ అనే మహిళ తాజ్‌మహాల్‌లోని ప్రధాన సమాధి వద్దకు చేరుకుని గంగాజలాన్ని సమర్పించింది. ఈసారి శ్రావణ మాసం వేళ తాజ్‌మహాల్‌లో జలాభిషేకం, క్షీరాభిషేకం చేసేందుకు అనుమతి ఇవ్వాలంటూ యోగి యూత్ బ్రిగేడ్ స్థానిక కోర్టులో పిటిషన్ దాఖలుచేసింది. దీంతోపాటు తాజ్ మహల్‌పై సర్వే చేయించాలని, ఈ అధ్యయనం కోసం కోర్టు కమిషనర్‌ను నియమించాలని కూడా పిటిషన్‌లో డిమాండ్ చేసింది. తాజ్‌మహాల్ ప్రాచీన శివాలయమని పేర్కొంది. దీనిపై ఆగస్టు 13న విచారణ జరగనుంది.

# అసెంబ్లీలో తీర్మానం

>>మళ్లీ ఆ ప్రాజెక్టులు గాడిన పెట్టి త్వరితగతిన పూర్తి చెయ్యాలని సిఎం ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు, ఎపి మారిటైం ఇన్‌ఫ్రాస్టక్చర్ డెవలప్మెంట్ కార్పోరేషన్, వివిధ ప్రాజెక్టుల్లో స్పెషల్ పర్పస్ వెహికిల్స్ ఎపి ఇన్ లాండ్ వాటర్ వేసే అథారిటీ ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్లాలని సిఎం అన్నారు. వివాదాలకు తావు లేకుండా అన్ని పోర్టులు, షిపింగ్ హార్బర్‌లు వేగంగా పూర్తిచేయాలని అన్నారు. ఎపి మారిటైం మాస్టర్ ప్లాన్‌తో పాటు మారిటైం పాలసీ తీసుకువాస్తమన్నారు. నాడు సుదీర్ఘ కసరత్తు చేసి తలపెట్టిన ఇన్ లాండ్ వాటర్ వేస్ అథారిటీ ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్లాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో నాడు ప్రతిపాదించిన నెల్లూరు జిల్లా దగదర్తి, చిత్తూరు జిల్లా కుప్పం, పల్నాడు జిల్లా నాగార్జున సాగర్‌లలో ఎయిర్‌పోర్టులు, ఎయిర్ స్ట్రిప్‌ల నిర్మాణంతో పాటు శ్రీకాకుళం జిల్లా మూలపేట ఎయిర్ట్ నిర్మాణం చేపట్టాలని అన్నారు. గతంలో ఈ ప్రాజెక్టులకు ఆమోద ముద్ర వేయడంతో పాటు భూసేకరణ కూడా పూర్తి అయ్యిందని, అయితే గత ప్రభుత్వం వీటిని నిలిపివేసిందని సిఎం అన్నారు. ఈ ఎయిర్ పోర్టుల నిర్మాణం కార్యరూపం దాల్చాలని ఆదేశించారు.

రాష్ట్రంలో మొత్తం 12 నుంచి 14 చోట్ల ఎయిర్ పోర్టులు, ఎయిర్ స్ట్రిప్‌లు అందుబాటులోకి తేవాలన్నది ప్రభుత్వ ఆలోచన అని చెప్పారు. అనంతపురం జిల్లా తాడిపత్రి కాకినాడ జిల్లా తుని ప్రాంతంలో కూడా ఎయిర్ పోర్టులు/ఎయిర్ స్ట్రిప్‌లు నిర్మించే అంశంపై పరిశీలన చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే కర్నూలు ఎయిర్ పోర్టులో ఫ్లైయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేష్ వంటి సంస్థలను తీసుకురావాలన్నారు. ఎయిర్ పోర్టుల ద్వారా సరుకు రవాణా చేసేలా ప్రాజెక్టులు రూపకల్పన చేయాలని సిఎం అన్నారు. ఎయిర్ పోర్టులు, పోర్టులు, నేషనల్ హైవేలు అనుసంధానం చేయడం ద్వారా ఉద్యోగ కల్పనతో పాటు వేగవంతమైన అభివృద్ధి సాధించవచ్చని సీఎం అన్నారు. అంతకు ముందు చేనేత దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత, జౌళి, బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేతకు పూర్వ వైభవం తెచ్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారి నేతృత్వంలోని ప్రభుత్వం కృషిచేస్తోందని అన్నారు. చేనేత వస్త్రాలు దరిద్దాం..చేనేత కళను ప్రోత్సహిద్దామంటూ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి ఎస్.సవిత మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికుల కుటుంబ సభ్యులందరికీ జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. పోగును వస్త్రంగా తయారుచేసి మనిషి మానాన్ని కాపాడుతున్న చేనేత కార్మికులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ హయాం చేనేతకు స్వర్ణయుగమని, నేత కార్మికులకు రాజయోగమేమన్నారు. చేనేత కార్మికుల కష్టాలపై గౌరవ ముఖ్యమంత్రికి పూర్తి అవగాహన ఉందని వారిని అన్ని విధాలా ఆదుకునేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఆయన నేతన్నలకు పూర్తి ఆసరాగా నిలిచారన్నారు. వారికి సుస్థిర జీవనోపాధికి వివిధ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు అమలుచేశారన్నారు.

అయితే గత కొన్నేళ్లలో నేతన్నలకు సరైన ఆదాయం లేక, వారి ఉత్పత్తులు కొనేవారు లేక వలసపోయే పరిస్థితి వచ్చిందని ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయన్నారు. నిర్వీర్యమైన చేనేతకు మళ్లీ పూర్వవైభవం తెస్తామని నేతన్నలను ప్రోత్సహించే క్రమంలో ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు ధరించాలన్నారు. విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దె రామమోహన్, పశ్చిమ శాసన సభ్యులు సుజనా చౌదరి, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్యకార్యదర్శి కె.సునీత, కమిషనర్ జి.రేఖా రాణి, ఆర్కియాలజీ, మ్యూజియమ్స్ కమిషనర్ జి.వాణీ మోహన్, ఎంఎల్‌సీ పంచుమర్తి అనురాధ తదితరులు చేనేత వాకథాన్‌ను ప్రారంభించారు.

## వారం - వర్జ్యం

తేది : 08-08-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్ష ఋతువు, శుక్లపక్షం,
చవితి రా.12.37,
ఉత్తర రా.11.33,
వర్జ్యం ఉ.9.04-10.52,
దు.ఉ.10.13-11.04, 2) మ.3.21-4.12,
శుభసమయం : ఉ.7.40-8.20,
సా.5.30-6.15
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** పెట్టుబడులకు తగిన సమయం. సంగీత, సాహిత్యాలపై ఆసక్తిచూపుతారు. ప్రయాణాలు.

**వృషభం :** నూతన వస్తు,వస్త్రాలు విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**మిథునం:** కుటుంబసభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. వాహనసౌఖ్యం.

**కర్కాటకం :** కీలక నిర్ణయాలలో జాప్యం జరుగుతుంది. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.

**సింహం:** ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు. సోదరుల కలయిక.

**కన్య :** మీ మాటకు తిరుగు ఉండదు. కొత్త కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు.

**తుల :** సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. నూతన ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.

**వృశ్చికం:** రాజకీయ, కళారంగాల వారికి సన్మానాలు, సత్కారాలు పొందుతారు. వస్తులాభం.

**ధనుస్సు:** విందు, వినోదాలలో పాల్గొంటారు. సోదరులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు.

**మకరం:** భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.

**కుంభం:** విలువైన వస్తువులు భద్రంగా చూసుకోండి. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**మీనం :** పారిశ్రామిక, కళా, రాజకీయ రంగాలలోని వారికి అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

8-8Pg3exHMNWJQEC.qxd:8-8Pg3exHMNWJQEC.qxd 1/1/02 5:45 AM Page 1



# తిరుమలలో రోడ్డు ప్రమాదం

## - ఇద్దరు తమిళనాడు యాత్రికులు దుర్మరణం

**తిరుమల,ఆగస్ట్ 7ప్రభాతవార్తప్రతినిధి:** ద్విచక్ర వాహనంపై తిరుమలకు వస్తున్న ఇద్దరు తమిళనాడు యాత్రికులను జిఎన్‌సి టోల్‌గేట్‌కు చేరుకోకముందే బుధవారం ఉదయం విద్యుత్ ఆర్టీసి బస్సు ఢీ కొంది. ఈ సంఘటనలో తమిళనాడు పళ్ళిపట్టు వెలిఅగరంకు చెందిన ఏఎస్ కార్తీక్(28),అతనితో బాటు వెనుక కూర్చున్న మరో యువతి(26)అక్కడికక్కడే క్రిందపడటంతో దుర్మరణం చెందారు. యువతి తలకు బలమైన గాయాలవ్వడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ద్విచక్రవాహనాన్ని నడుపుతున్న కార్తీక్ మర్మాయవానికి బలమైన దెబ్బతగలడంతో సంఘటనాస్థలంలోనే మృతి చెందాడు. తిరుమలకు వచ్చి విద్యుత్ ఆర్టీసి బస్సు ఢీ కొనడంతో ప్రాణాలు కోల్పోవడం యాత్రికులనేగాక మృతుల కుటుంబాల్లో తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది.

మృతుడు చెన్నైలోని ఓ ప్రైవేట్ సంస్థలో పనిచేస్తున్నట్లు తెలిసింది. అతనికి పరిచయమైన యువతిని తీసుకుని తిరుమలకు వచ్చినట్లు పోలీసులకు ప్రాథమిక సమాచారం. ఇద్దరు ప్రాణాలు బలిగొన్న ఆర్టీసి విద్యుత్ బస్సుడ్రైవర్‌పై తిరుమల ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## నేటి నుంచి సీమాంధ్ర మీదుగా హౌరా-యశ్వంత్‌పూర్ మధ్య తిరిగే ప్రత్యేక రైళ్లు రద్దు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 7 ప్రభాతవార్త** రాష్ట్రంలో రైళ్ల నిర్వహణకు సంబంధించిన పనులు జరుగుతున్న, సీమాంధ్ర మీదుగా హౌరా-యశ్వంత్ పూర్-హౌరాల మధ్య తిరిగే ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 08, 15 తేదీల్లో గురువారాల్లో హౌరా నుంచి యశ్వంత్ పూర్‌కు బయల్దేరే నెంబర్ 02863 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌తోపాటు, ఈ నెల 10, 17 తేదీల్లో శనివారాల్లో యశ్వంత్‌పూర్ నుంచి హౌరాకు బయల్దేరే నెంబర్ 02864 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేశామన్నారు.

## రాజధాని భవనాల నిర్వహణను గత ప్రభుత్వం పట్టించుకోలేదు : మంత్రి నారాయణ



**విజయవాడ.ఆగస్టు 7,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీహయాంలో నిర్మించిన భవనాలు, రోడ్ల నిర్వహణను వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదని మంత్రి పి.నారాయణ అన్నారు. రాజధాని అమరావతిలో ప్రత్యేక పూజల అనంతరం జంగిల్ క్లియరెన్స్ పనులను ఆయన ప్రారంభించారు. ప్రోక్లయినర్‌ను నడుపుతూ ఆయన కొంత ముళ్ళపొదను తొలిగించారు. అనంతరం మీడియాతో మాట్లా డాతూ అమరావతి పునర్ నిర్మాణ పనులు ప్రారంభమైనట్లు తెలిపారు.సుమారు 24 వేల ఎకరాల్లో జంగిల్ క్లియరెన్స్ చేపడ తామని నెలలోపు ఆ పనులు పూర్తి చేస్తామన్నారు. నిర్మాణంలో ఉన్న భవనాల నాణ్యతను ఐఐటీ హైదరాబాద్, ఐఐటీ చెన్నై నిపుణులు పరిశీలించారని త్వరలో ప్రాథమిక నివేదిక ప్రభుత్వానికి అందజేస్తారన్నారు. వారు ఇచ్చిన నివేదిక ఆధారంగా ముందుకు వెళ్తామని చెప్పారు. 250 పొక్లెయిన్ల సాయంతో జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టారు.దీనికోసం రూ.36 కోట్లు కేటాయించారు. ముళ్ల చెట్లు తొలగించాక అమరావతిలో కేటాయించిన ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలకు స్థలాలను అప్పగించనున్నారు. నిర్దిష్ట వ్యవధిలో ఈ పని పూర్తవుతుందన్నారు. అమరావతి భవన నిర్మాణాలను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. నిర్దిష్ట వ్యవధిలో రాజధాని నగర నిర్మాణ మొదటి దశను పూర్తి చేస్తామన్నారు.

# కొత్త రోడ్లకు రూ.15కోట్లు: కాలువల నిర్మాణానికి రూ.కోటి



కన్నలి కాలువను పరిశీలిస్తున్న కమిషనర్ రమేష్‌బాబు, వివరిస్తున్న శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు

### - నిధులు తెస్తాను! శ్రీకాళహస్తిని సర్వాంగసుందరంగా తీర్చి దిద్దండి :ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి,ఆగస్టు 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుటకు ప్రభుత్వం నుంచి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ ఇంకా అవసరమైతే కేంద్రం నుంచి అవకాశం ఉన్న నిధులు తీసుకొస్తాను. మీరు జవాబుదారి తనంతో అభివృద్ధి పనులు చేపట్టాలని శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి మున్సిపల్ అధికారులకు సూచించారు. మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్‌బాబు,డిఇఇ లలిత ఇతర సిబ్బందితో ఆయన మున్సిపల్ అభివృద్ధిపై సమీక్షించారు. ఐదేళ్ళుగా అభివృద్ధి మరుగున పడిందని జన్మభూమిలో చేపట్టిన కన్నలి కాలువ(వర్షపు నీరుమళ్ళించే) పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేసారు.ఈ కాలువ పనులు పూర్తి చేయటానికి నిధులు ఎంత కావాలని అదికారులను ప్రశ్నించగా కనీసం రూ.2 నుంచి 3 కోట్లు కావాలని వివరించారు. శ్రీకాళహస్తి పుణ్య క్షేత్రంలో కొత్తగా 27కిలోమీటర్లు నిర్మించాల్సి ఉందని గుర్తించినట్లు అధికారులు ఎంఎల్‌ఏ దృష్టికి తెచ్చారు. ఇందుకు కనీసం రూ.15కోట్లు నిధులు కావాలని వివరించారు. పట్టణం పెరుగుతుందని దానికి తగ్గట్లు ఏర్పాట్లు, మురుగునీటి కాలువలు, రోడ్లు నిర్మించాల్సి ఉందన్నారు. ముఖ్యంగా పట్టణంలో అభివృద్ధి చెందుతున్న లే అవుట్లు ఎస్‌డికె నగర్,శ్రీరామనగర్ కాలనీ, రాజీవ్‌నగర్, మిట్ట కండ్రిగ తదితర ప్రాంతాల్లో కొత్త రోడ్లను అభివృద్ధి చేయాల్సి ఉందని ఎంఎల్‌ఏ దృష్టికి తెచ్చారు.ఎస్‌డికె నగర్,శ్రీరామనగర్ కాలనీల్లో వర్షాకాలం పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉంటుందన్నారు. వర్షపు నీరు రోడ్ల మీద నిలబడి వాహనాల రాకపోకలకు అంతరాయం కల్గు తుందన్నారు. కాబట్టి ప్రత్యేక నిధులు సాధిం చాల్సి ఉందని ఎంఎల్‌ఏ దృష్టికి తెచ్చారు. ఈ నేపధ్యంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు కన్నలి కాలువను పరిశీలించారు. శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలోని నాలుగు మాడావీధుల్లో పురాతన కాలం నాటి అవసరాలకు తగ్గట్లు నిర్మించిన మురుగునీటి కాలువలే ఉన్నాయి. కానీ నేటి అవసరాలకు అవి సరిపోవటం లేదని కాబట్టి ఇక్కడ కొత్త కాలువలను నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు.అయితే ఇందుకు కొత్త కాలువలను నిర్మించుటకు రూ.50లక్షలు అవసరమౌతుందని ఇంజనీరింగ్ అధికారులు ఎంఎల్‌ఏ దృష్టికి తెచ్చారు.ప్రస్తుతం ఉన్న కాలువలు అధ్వాన్నంగా మారాయని దాంతో నాలుగు మాడావీధుల్లో దేవుని గ్రామోత్సవం సందర్భంగా దుర్గంధం వెదజల్లుతుందని అధికారులు ఎంఎల్‌ఏకు వివరించారు.

ఇక్కడ కొత్త కాలువలు నిర్మించితే తప్ప సమస్య పరిష్కారం కాదన్నారు.అయితే ఇక్కడ కాలువల మీద ఆక్రమణలు విచ్చల విడిగా ఉన్నాయి. వాటిని తొలగించటమే సమస్యగా ఉందని సమావేశంలో పాలకులు అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ సమస్యను ఎలా అధిగమించాలనే అంశంపై చాలా సేపు సమీక్షించారు.

# రాష్ట్రంలో పాఠశాల విద్య అన్ని రకాల నష్టపోయింది

### పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి మిట్టా కృష్ణయ్య

**విజయవాడ.ఆగస్టు7,ప్రభాతవార్తప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాల విద్య అన్ని రకాల నష్టపోయిందని పీఆర్‌టియుఎపి రాష్ట్ర అధ్యక్షులు మిట్టా క్రిష్ణయ్య, ప్రధాన కార్యదర్శి ఎమ్ గిరిప్రసాద్ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం నియంతృత్వంగా, అనాలోచితంగా తీసుకువచ్చిన జీవో నంబర్ 117 వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు.బుధవారం పిఆర్‌టియుఎపి రాష్ట్ర అధ్యక్షులు మిట్టా క్రిష్ణయ్య, ప్రధాన కార్యదర్శి ఎమ్ గిరిప్రసాద్ మీడియాకు అందించిన సమాచార పత్రంలో ఈ జీవో నెంబర్ 117 ను రద్దు చేయాలని రాష్ట్రంలో అన్ని ఉపాధ్యాయ సంఘాలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నాయన్నారు., ప్రస్తుత ప్రభుత్వ పెద్దలు గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జీవో నెంబర్ 117 ను రద్దు చేస్తామని, 3,4,5 తరగతుల విలీనాని వెనక్కి తీసుకుంటామని పాఠశాల విద్యను గాడిలో పెడతామని, ఉపాధ్యాయుల పనిభారాన్ని తగ్గిస్తామని స్పష్టమైన హామీలు ఇవ్వడం జరిగిందని, అయితే ప్రస్తుతం అధికారంలోకి వచ్చాక రెండు నెలలు గడుస్తున్నా ఏమాత్రం పట్టించుకోకుండా జీవో నెంబర్ 117 ను రద్దు చేయకపోగా అదే జీవోతో టీచర్ల పని సర్దుబాటు చేయడానికి పూనుకోవడం ఎంత వరకు సబబు అని, విద్యాశాఖ మంత్రి మరియు విద్యాశాఖ ఉన్నతాధికారులు ఇంతవరకు ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశం ఏర్పాటు చేయలేదని, సమస్యలు తెలుసుకునే ప్రయత్నమే చేయలేదని ఇది ఏ మాత్రం సరి కాదన్నారు. వెంటనే ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసి విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

# చేనేత కార్మికుల సంక్షేమానికి సిఎం చంద్రబాబు కృషి

### ఎమ్మెల్యేలు గద్దె రామమోహన్, సుజనా చౌదరి, ఎమ్మెల్సీ అనురాధ

**సచివాలయం. ఆగస్టు 7. ప్రభాతవార్త:** చేనేత కార్మికుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో కృషి చేశారని విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దె రామమోహన్ అన్నారు. బుధవారం విజయవాడ మేరీస్ స్టెల్లా కాలేజీ ఆడిటోరియంలో జరిగిన జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో ఎంఎల్‌ఏ గద్దె రామమోహన్ మాట్లాడుతూదేశంలో వ్యవసాయ రంగం తరువాత చేనేత రంగంపైనే ఆధారపడ రన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనేక సంస్కరణలు చేపట్టి ప్రపంచ వాప్త గుర్తింపు తెచ్చారన్నారు. చేనేత కార్మికులు అంటే ఓ ప్రత్యేకత కలిగినవారన్నారు. కూటమి ప్రభుత్వ సారథ్యంలో రాష్ట్రంలో చేనేత కార్మికుల సంక్షేమానికి తీసుకున్న చర్యలు యావత్ భారతదేశానికి మార్గదర్శకంగా నిలవనున్నాయన్నారు. జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మరోక విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సుజనా చౌదరి మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా చేనేతను, చేనేత కార్మికులను కాపాడుకోవాలని బాపూజీ ఎన్నో కార్యక్రమాలు తలపెట్టారన్నారు. అనేక సందర్భాల్లో ఉద్యమాలు కూడా చేశారన్నారు. బ్రిటీష్ వారితో చేసే పోరాటంలోనూ చేనేత ప్రధాన భూమిక పోషించినట్లు మనం చదువుకున్నామన్నారు. నేత కార్మికుల సంక్షేమం కోసం మార్కెటింగ్ అవకాశాలు కల్పించేందుకు సీఎం కృషి చేయడం జరిగిందన్నారు. చేతి వృత్తులను నమ్ముకున్న వారి తలసరి ఆదాయాన్ని పెంచడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మరో శాసనమండలి సభ్యులు పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ గత కొన్నేళ్లలో సరైన అసరా లేక అనేక మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ముఖ్యంగా ధర్మవంలో ఈ పరిస్థితి చూశామన్నారు. చేనేత కార్మికులు పలు విధాలుగా దోపిడికి గురయ్యారన్నారు. అప్కోను బలోపేతం చేయడం, జనతా వస్త్రాలు ప్రారంభించడం లాంటి అనేక పథకాలు అమలు చేయడంతో పాటు నూలుకు సంబంధించి రాయితీ ఇవ్వడం, వందల కోట్ల రుణాలు మాఫీ చేయడం, నేత కార్మికులకు ప్రత్యేక పెన్షన్లు ఇవ్వడం, పావలా వడ్డీ రుణాలు ఇలా అనేక పథకాలు సీఎం చంద్రబాబు పాలనలోనే జరిగాయన్నారు. చేనేతలు ఎక్కువగా ఉన్న మంగళగిరిలో మంత్రి లోకేష్ అనేక మంచి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి నేత కార్మికులకు భరోసా కల్పించారన్నారు.

# దేవస్థానం కార్ పార్కింగ్ టెండర్ రద్దు



ఆలయం వద్ద పార్కింగ్ చేసిన వాహనాలు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయంలో టెండర్ల వ్యవస్థ ఇంకా కుదుట పడట లేదు. ఇందుకు నిదర్శనమే కార్‌పార్కింగ్ టెండర్ రద్దు.గత ప్రభుత్వంలో టెండర్ల వ్యవస్థ ప్రహసనంగా మారింది. అస్మదీయులకు కాంట్రాక్టులు కట్టబెట్టడానికి సంకోచించని నాయకుని దేవస్థానం అధికారులు దాసోహం అన్నారు. మొక్కుబడిగా టెండర్లు నిర్వహించి నాయకుడు చెప్పిన వారికి కాంట్రాక్టులు కట్టబెట్టి శివయ్య ఆదాయాలకు శఠగోపం పెట్టారు. ప్రస్తుతం ప్రభుత్వం మారింది.కానీ ఆలయంలో ఇంజనీరింగ్ విభాగం తీరుమాత్రం మారలేదు. రెండేళ్ళుగా మూడు సార్లు కార్‌పార్కింగ్‌కు టెండర్లు నిర్వహించిన ప్రైవేటు కాంట్రాక్టర్‌కు అప్పగించని వైనం. స్థానిక నాయకుల ప్రతిపాదనలకు దేవాదాయశాఖ అనుమతించటం లేదు. గత పాలనలో టెండర్లు నిర్వహించగా అస్మదీయ కాంట్రాక్టర్ రూ.97 లక్షలకు టెండర్ దాఖలు చేయగా దేవా దాయశాఖ తిరస్కరించింది. శ్రీకాళహస్తీశ్వ రాలయానికి సంబంధించిన కార్‌పార్కింగ్‌కు సంబందించి ప్రత్యేక స్థలం లేదు. పట్టణంలోనికి ప్రవేశిస్తూనే పొన్నాలమ్మగుడి వద్ద దేవస్థానం సిబ్బంది పార్కింగ్ ఫీజులను వసూలు చేస్తున్నారు.8 నెలల నుంచి దేవస్థానం సిబ్బంది వసూలు చేస్తుంటే సుమారు రూ.1.5కోట్లు వచ్చింది. దీనిని బట్టి ఏడాదికి కనీసం రూ.2.5కోట్లు ఉంటుంది. ఇందులో జియస్‌టి,సియస్‌టిలు మినహాయించిన కనీసం రూ.1.75కోట్లు దేవస్థానంకు ఆదాయం వస్తుంది. అయితే ప్రైవేటు కాంట్రాక్టర్లకు అప్పగిస్తే కనీసం రూ.1.5కోట్లు వస్తే తప్ప ఆమోదించేది లేదని గత పాలనలో దేవాదాయశాఖ స్పష్టం చేసింది.దాంతో దేవస్థానమే ఉద్యోగులను నియమించుకొని వసూళ్ళు చేస్తున్నారు.ఈ నేపద్యంలో గత నెలలో నిర్వహించిన టెండర్లలో రెండు టెండర్లు దాఖలయ్యాయి.దానిలో ఒక టెండర్ రూ.97లక్షలకు దాఖలు చేసారు.

# తిరుమల సమాచారం

## పురుశైవారితోటకు మలయప్ప



**తిరుమల,ఆగస్ట్ 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరువాడిపురం సాత్తుమొరలో భాగంగా బుధవారం సాయంత్రం సహస్రదీపాలంకార సేవ అనంతరం శ్రీదేవిభూదేవులతో కలసి మలయప్పస్వామి ఆలయానికి సమీపంలోని పురుశైవారితోటకు వేంచేశారు. అక్కడ ఆలయ అర్చకులు మంగళవాయిద్యాల నడుమ విశేష పూజలు నిర్వహించారు. అనంతరం నైవేద్యం సమర్పించారు. అనంతరం తోటలో స్వామిఅమ్మవార్లు శఠారి, కర్పూర హారతులు అందుకుని తిరిగి ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ పేష్కార్ శ్రీహరి, పారుపత్తేదార్ బాలసుబ్రమణ్యం, అర్చకులు పాల్గొన్నారు.

## అంకితభావంతో విధులు

### - భక్తులకు నిజాయితీతో సేవలు : టిటిడి నూతన సివిఎస్‌ఓ శ్రీధర్



**తిరుమల,ఆగస్ట్ 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనమ్ కోసం తిరుమలకు వస్తున్న భక్తులకు నిజాయితీ,అంకితభావంతో సేవలందించేలా విజిలెన్స్ సెక్యూరిటీ విభాగం విధులు నిర్వహిస్తుందని టిటిడి ముఖ్యనిఘాభద్రత అధికారి ఎస్. శ్రీధర్ తెలిపారు. పోలీసు విభాగంతో సమన్వయం చేసుకుని ఆలయ భద్రత, భక్తుల రక్షణకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటానన్నారు. సామాన్యభక్తులు దళారీల బారిన పడకుండా పారదర్శకంగా స్వామివారి సేవలు అందేలా, టిటిడి సేవలపై భక్తుల్లో అవగాహన కల్పిస్తామన్నారు. టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ విభాగంలో ముఖ్యభద్రత నిఘా అధికారిగా స్వామిచెంత పనిచేసే అవకాశం కలగడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. సివిఎస్‌ఓగా నియమితులైన ఎస్. శ్రీధర్ బుధవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఆయనకు టిటిడి విఎస్‌ఒలు ఎన్టీవి రామ్‌కుమార్, నందకిశోర్ స్వాగతం పలికారు. అనంతరం ఆయన తిరుమలేశుని ఆలయంలోనికి చేరుకున్నారు.

సివిఎస్‌ఓగా ఆయన బాధ్యతలు చేపట్టారు. అనంతరం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం అందుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటం బహుకరించారు.

## ఆండాళ్ అమ్మవారికి సాత్తుమొర



**తిరుమల,ఆగస్ట్ 7ప్రభాతవార్తప్రతినిధి:** శ్రావణ మాసం పురస్కరించుకుని తిరుపతిలోని గోవిందరాజ స్వామి ఆలయంలో ఆండాళ్అమ్మవారికి తిరువాడిపురం ఆండాళ్ సాత్తుమొర జరిగింది. అమ్మవారిని పల్లకీలో ఆలయ మాఢవీధుల్లో ఊరేగించి అనంతరం సాత్తుమొర నిర్వహించారు. ప్రత్యేక పూజలు, ప్రసాదం నివేదించిన భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, అర్చకులు పాల్గొన్నారు.

# జగన్ బొమ్మల పిచ్చితో రూ.700కోట్లు దుర్వినియోగం

### - సమాచార మంత్రి కొలుసు పార్థసారథి



**విజయవాడ.ఆగస్టు7,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యక్తిగత బ్రాండు ఇమేజ్ పెంచుకోవడానికి మాజీ సీఎం జగన్ ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసారని ఏపీ సమాచార ,పౌరసంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి వ్యాఖ్యానించారు.ఎక్కడ పడితే అక్కడ,ఆఖరికి ఉండరాని చోట కుడా బొమ్మల పిచ్చితో జగన్ వ్యవహరించారన్నారు.తనను ప్రమోట్ చేసుకోవడానికి ల్యాండ్ సర్వే రాళ్ళపైన బొమ్మలు వేయించు కున్నారన్నారు. వీటి విలువ రూ.700కోట్లు అన్నారు.వీటిని తీసి పక్కపెడుతున్నామన్నారు. ప్రచారానికి పెట్టిన రూ.వేల కోట్లు పెడితే కొన్ని ప్రాజెక్టులు కట్టుకునే వాళ్ళం,మంచి రహదారులు నిర్మించుకునే వాళ్ళమన్నారు.సచివాలయం మీడియా ప్రచార ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడారు.మంత్రిమండలిలో జరిగిన అంశాలను వివరిస్తూ ఆయన గత ప్రభుత్వ విధానాలపై విరుచుకుని పడ్డారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో ప్రజలను జగన్ భయపెట్టారన్నారు.

జగన్ బొమ్మతో ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలు వెనక్కి తీసుకుంటా మన్నారు. మళ్ళీ కొత్తవి ఇస్తామన్నారు. భూముల సర్వేతో భూయాజ మానుల్లో ఆందోళన పెరిగి, గ్రామాల్లో వివాదాలకు దారి తీస్తాయన్నారు. రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాలకు పలు పంక్షేమ పథకాలను అందించాలని నిర్ణయించామన్నారు.

ఈ రోజు చేనేత కార్మికుల దినోత్సవమన్నారు. వారందరికి తన శుభాకాంక్షలన్నారు.అందురు చేనేత వస్త్రాలను ధరించాలన్నారు.

## పాత బ్రాండ్లు తీసుకొచ్చేందుకు ప్రాధాన్యం:మంత్రి కొల్లు రవీంద్ర

**సచివాలయం,ఆగస్టు 07,ప్రభాతవార్త :** ప్రజల ప్రాణాలు హరిస్తున్న కల్తీ మద్యం బ్రాండ్ల నుండి విముక్తి కలిగించేలా త్వరలోనే మెరుగైన పాలసీ తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నామని రాష్ట్ర గనులు,భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.సచివాలయంలో మద్యం తయారీ ఎంఎన్‌సి కంపెనీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. 2019లో ప్రభుత్వం మారిన తర్వాత నాటి పాలకులు మద్యాన్ని ఆదాయ వనరుగా మార్చుకొని ప్రజల ప్రాణాలు హరించారు. సంక్షేమ పథకాలకు,మద్యం అమ్మకాలకు ముడివేసి ప్రజల ఆదాయాన్ని హరించారు. అమ్మకాలకు, కొనుగోళ్ళకు సంబంధమే లేకుండా వేలకోట్లు దోచుకున్నారన్నారు. దేశమంతా డిజిటల్ పేమెంట్ల వైపు వెళ్తుంటే ఏపిలో మాత్రం క్యాష్ అండ్ క్యారీ విధానంలో మద్యం అమ్మకాలతో వేలకోట్లు లూటీచేశారు.రాష్ట్రంలో జరిగిన మద్యం అక్రమాలను త్వరలోనే బయటపెడతాం.అక్టోబర్ 1నాటికి నూతన మద్యం పాలసీని అందుబాటులోకి తీసు కొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నాం.

అందుకోసం మెరుగైన పాలసీల కోసం అధ్యాయనం చేస్తున్నాం,

నాణ్యమైన మద్యం బ్రాండ్లను అందుబాటులోనికి తీసుకొచ్చేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# బాడంగి ఎయిర్‌ఫోర్స్‌కు పూర్వవైభవం వచ్చేనా?

### - రెండవ ప్రపంచయుద్ధంలో కీలక పాత్ర - కేంద్ర దృష్టికి తీసుకువచ్చిన కూటమి ప్రభుత్వం

**(బొబ్బిలి/ప్రభాతవార్త)** రెండవ ప్రపంచయుద్ధంలో కీలకంగా వ్యవహరించి దేశభద్రతకు వెన్నుదన్నుగా నిలిచిన బాడంగి రాయల్ ఎయిర్‌ఫోర్స్ స్థావరం కనుమరుగైంది. రన్‌వే, శిథిలాలు మాత్రమే గత వైభవానికి చిహ్నంగా నిలిచాయి. విజయనగరం జిల్లా బొబ్బిలి నియోజకవర్గంలోని బాడంగి ఎయిర్‌ఫోర్స్ స్థావరం గురించి గత తరాలు చెబితేనే గాని దాని ప్రాముఖ్యత వెలికి రాని దీనస్థితిలో ఉంది. ప్రస్తుతం కేంద్ర ఏవియేషన్ మంత్రిగా ఉత్తరాంధ్రకు చెందిన కింజరపు రామ్మోహన్‌నాయుడు బాధ్యతలు స్వీకరించడం, పార్లమెంటు సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు ఈ అంశాన్ని ప్రస్తావించడంతో ఈ స్థావరం తిరిగి ప్రజలకు అందుబాటులోకి వస్తుందన్న ఆశలు చిగురిస్తున్నాయి. బొబ్బిలి నియోజకవర్గం రాజాం సాలూరు రహదారి



మార్గంలో ఆకులకట్ట అనే గ్రామానికి మూడు కిలోమీటర్ల దూరంలో బాడంగి ఉంది. మొదటి యుద్ధ సమయంలో బంగాళాఖాతం తీరం వెంబడి యుద్ధ విమానాలు సంచరిస్తూ ఉండేవి. భువనేశ్వర్, హైదరాబాద్ మినహా వేరే ప్రాంతాలు యుద్ధ విమానాలు దిగేందుకు అవకాశం ఉండేది కాదు. విశాఖపట్నం విమానాశ్రయం రక్షణ అవసరాల కోసం మాత్రమే ఉపయోగపడేది. ఈ సమయంలో శత్రు సైనికులకు తెలియకుండా కనీస ఆనవాళ్ల ఉనికి కనిపెట్టకుండా ఉండేలా తూర్పుతీరానికి సమీపంలో రాయల్ ఎన్‌ఫీల్డ్‌ను నిర్మించేందుకు అనువైన ప్రాంతంగా అప్పటి బ్రిటీష్ పాలకులు నిర్ణయించారు. 1939-45 మధ్య కాలంలో రెండవ ప్రపంచ యుద్ధం మొదలైంది. ఐరోపా దేశాల్లో అగ్రరాజ్యాల కూటమి తరుపున జర్మనీ, ఇటలీ దేశాలు యుద్ధంలో భాగస్వామ్యం అయ్యాయి. అదే సమయంలో జపాన్ తూర్పు ఆసియా ఖండంపై దృష్టి సారించింది. అప్పటికే సింగపూర్ దాదాపుగా జపాన్ వశమైంది. అక్కడి నుంచి తూర్పు బంగాళాఖాతం తీరం వెంబడి బెంగాల్‌లో ఈస్ట్ ఇండియా స్థావరాలపై దాడి చేయాలన్నది జపాన్ వ్యూహం పన్నింది. ఈస్ట్ ఇండియా కంపెనీని తమ చేతుల్లోకి తీసుకుంటే భారత్ తమ వశం అవుతుందని జపాన్ భావించింది. ఈ తరుణంలో జపాన్ నుంచి ముప్పు తప్పదని భావించిన ఆంగ్లేయులు పెద్ద సంఖ్యలో యుద్ధ విమానాలను మోహరింపచేశారు. యుద్ధ విమానాల కదలికను గుర్తించే అత్యాధునిక రాడార్ యంత్రాలను జపాన్ సమకూర్చుకుంది. ఈ తరుణంలో 1940లో బాడంగి వద్ద ఎయిర్ ఫీల్డ్‌ను నిర్మిస్తే జపాన్‌ను ఎదుర్కొవచ్చని భావించిన ఆంగ్లేయులు పరిసర ప్రాంతాలకు చెందిన 600 మంది కూలీలతో ఎయిర్ ఫీల్డ్ నిర్మాణం చేపట్టింది. బ్రిటన్‌కు చెందిన ఇంజనీర్ల పర్యవేక్షణలో ఏడు అంగుళాల మందంతో రెండు రన్‌వేలను కేవలం సంవత్సర కాల వ్యవధిలో నిర్మించారు. రెండవ ప్రపంచ యుద్ధం చివర్లో ఈ ఎయిర్ ఫీల్డ్ పూర్తి స్థాయిలో అద్భుత సేవలందించింది.

8-8Pg6exHMNWJQE.qxd:8-8Pg6exHMNWJQE.qxd 1/1/02 6:22 AM Page 1



# నష్టపరిహారం చెల్లించకుండా వైఎస్సార్సీ ప్రభుత్వం ఇంటిని కూల్చేసింది

## - 22వ రోజు మంత్రి నారా లోకేష్ 'ప్రజాదర్బార్' కు వినతుల వెల్లువ



**మంగళగిరి,ఆగస్టు 07,ప్రభాతవార్త :** సమస్యలు పరిష్కరించాలంటూ ఉండవల్లిలోని విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న "ప్రజా దర్బార్"కు వినతులు వెల్లువెత్తాయి.మంత్రి లోకేష్ ను నేరుగా కలసి సమస్యలు విన్నవించేందుకు జోరువానను సైతం లెక్కచేయకుండా ఉదయం నుంచే ప్రజలు బారులు తీరారు.22వ రోజు "ప్రజాదర్బార్" లో ప్రతి ఒక్కరి కష్టాన్ని విన్న మంత్రి..ఆయా సమస్యలను సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు.పలు విజ్ఞప్తులపై అప్పటికప్పుడే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. మంగళగిరి 17వ వార్డుకి చెందిన ఓసూరి వెంకయ్య మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. గౌతమ బుద్ధా రోడ్డులో నివాసముండే తన ఇంటిని గత వైసీపీ ప్రభుత్వంలో రోడ్డు వెడల్పు పేరుతో సగ భాగం కూల్చారని, ఎలాంటి నష్టపరిహారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తంచేశారు.ఎలాంటి అనుమతులు లేకుండా విద్యుత్ ట్రాన్స్ ఫారమ్ కూడా ఏర్పాటు చేశారు.తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లి హరిజనవాడకు చెందిన జే.ప్రియాంక మంత్రి లోకేష్‌ను కలిసి,తన భర్త చనిపోయి ఇబ్బందులు పడుతున్నానని,తన ఇద్దరు పిల్లల భవిష్యత్ కోసం సీఆర్‌డిఏ రైతు కూలీ పెన్షన్ అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పుట్టుకతో దివ్యాంగుడైన తనకు ఎలాంటి ఆధారం లేదని,అంగన్‌వాడీ ఉద్యోగం చేసే తన సతీమణి గతేడాది మరణించిందని ఉండవల్లికి చెందిన శిఖా శేఖర్‌బాబు మంత్రిని కలసి కన్నీటి పర్యంతమయ్యారు. తన ఇద్దరు కుమార్తెలకు ఉద్యోగం కల్పించడంతో పాటు టిడ్కో ఇంటిని మంజూరు చేసి ఆదుకోవాలని విన్నవించారు. మంగళగిరికి చెందిన ఆర్.అశోక్‌బాబు అనే కాంట్రాక్టర్ మంత్రి నారా లోకేష్‌ను కలసి తన సమస్యను వివరించారు.తాడేపల్లి,తెనాలి మున్సిపాలిటీ పరిధిలో ఎస్సీ సబ్ ప్లాన్ కింద పూర్తిచేసిన సివిల్ పనులకు గత వైసీపీ ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో తీవ్రంగా నష్టపోయానని తెలిపారు.అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. బిల్లులు మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న తాను అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్నానని,స్థలం మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరి నియోజకవర్గం చినకాకాని కి చెందిన కె.ధనరాజ్ విజ్ఞప్తి చేశారు.

పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. రేషన్ కార్డులో తన ఇద్దరి పిల్లల పేర్లు నమోదుచేసేలా ఆదేశాలు జారీ చేయాలని మంగళగిరికి చెందిన కె.పూర్ణశేఖర్ మంత్రి నారా లోకేష్‌ను కలసి విజ్ఞప్తి చేశారు.గతంలోఎన్నిసార్లు అర్జీలు పెట్టినా పట్టించుకోలేదన్నారు.

ఆయా సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

# రాష్ట్రం సుభిక్షంగా సురక్షితంగా ఉండాలి



## - పసుపు - కుంకుమలతో కృష్ణమ్మకు చీర, సారె సమర్పణ

## - పులిచింతల గేట్లు లిఫ్ట్‌చేసిన ఎమ్మెల్యేలు రాజగోపాల్, ప్రవీణ్

**జగ్గయ్యపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపాడిపంటలతో సుభిక్షంగా-సురక్షంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), గుంటూరు జిల్లా పెద్దకూరపాడు ఎంఎల్‌ఏ భాష్యం ప్రవీణ్ ఆకాంక్షిస్తూ కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం పులిచింతల ప్రాజెక్టును సందర్శించిన ఎంఎల్‌ఏలు ఇరువురు జలహారతి కార్యక్రమంలో పాల్గొని కృష్ణమ్మకు పసుపు-కుంకుమలతో సారె, చీరలను సమర్పించారు. తొలుత ఎంఎల్‌ఏలకు పులిచింతల ప్రాజెక్టు అధికారులు చేసిన ఏర్పాట్లతో వేదపండితులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అధికారులు సూచించిన విధంగా గేట్లు లిఫ్ట్‌చేశారు. తదనంతరం పులిచింతల అతిథి గృహంలో వరద నీటి ప్రవాహంపై అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా ఎంఎల్‌ఏలు మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి రావటంతోనే మొట్టమొదటగా రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులపై అధికారులతో సమీక్షలు నిర్వహించారన్నారు. ప్రాజెక్టుకు ఎగువ నుండి భారీగా వరదనీరు వచ్చే అవకాశాలున్నాయన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించినట్లు చెప్పారు. గత పాలకులు ప్రాజెక్టు నిర్వహణపై నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. ప్రాజెక్టు మరమ్మతులకు కూడా నిధులు లేకుండా చేశారని విమర్శించారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల అనుసంధానంగా త్వరలో కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మించనున్నట్లు వెల్లడించారు.

ఇందుకు టెండర్ ప్రక్రియ కూడా ముగిసిందని, త్వరలో నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయన్నారు. వీలైనంత త్వరగా బ్రిడ్జి నిర్మిస్తామని తద్వారా ప్రజలకు ఎంతో సౌలభ్యం కలుగుతుందని తెలిపారు.

# జిల్లా అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలి

## - అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి: కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త బ్యూరో** విజన్ ఆంధ్ర-2047లో భాగంగా జిల్లా అభివృద్ధికి విజన్ అనంతపురం కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. బుధవారం రాత్రి అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో ఈ నెల 5వ తేదిన ఏపి సెక్రెటేరియట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన కలెక్టర్స్ కాన్ఫరెన్స్‌పై వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 5వ తేదిన ఏపి సెక్రెటేరియట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలెక్టర్స్‌తో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ వికసిత్ భారత్-2047కి అనుగుణంగా వికసిత్ ఆంధ్ర-2047 అనే విజన్ ప్లాన్‌ను సిద్దం చేస్తోందని, అందులో భాగంగా జిల్లాలోని అన్ని శాఖల డిపార్ట్‌మెంట్ గురించి సంక్షిప్త వివరాలు, ప్రత్యేకత, 100 రోజుల యాక్షన్‌ప్లాన్, ఒక సంవత్సరం కార్యచరణ ప్రణాళిక, విజన్ 2047కు సంబంధించి రాష్ట్ర పిపిటిని అనుసరించి జిల్లా పిపిటిని తయారు చేసి గురువారంలోపు అందజేయాలన్నారు. ఇందుకు నోడల్ అధికారిగా సిపిఓని నియమించడం జరిగిందన్నారు. విజన్ 2047కు సంబంధించి ఆన్‌లైన్ పోర్టల్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులు జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చేలా పని చేయాలని, ప్రతి ఒక్కరూ పోటీ స్ఫూర్తిని తీసుకోవాలని, చిత్తశుద్దితో, క్రమశిక్షణతో అందరూ పని చేయాలన్నారు. విజన్-2047కు సంబంధించి గురువారం నుంచి డైలీ రిపోర్టింగ్ మొదలవుతుందని, ప్రతిరోజు డైలీ రిపోర్టింగ్ చూడాలన్నారు. అధికారులకు పని తీరుపై స్పష్టత ఉండాలని, మండల అధికారులతో విజన్ డాక్యుమెంట్, మండల ప్లానింగ్ తయారు చేయించాలన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులు రాష్ట్రస్థాయిలోని హెచ్‌ఓడిలు వాట్సాప్ గ్రూపులలో పెట్టిన రిపోర్టులపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ముందంజలో ఉండేలా అధికారుల పనితీరు ఉండాలన్నారు. జిల్లాలో ఈ పంట రిజిస్ట్రేషన్‌పై పురోగతి చూపించాలని, సిసిఆర్‌సి కార్డుల మంజూరు మరింత పెంచాలన్నారు. పశుసంవర్ధక శాఖ పరిధిలో వ్యాక్సినేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎస్ఆర్‌ఈజిఎస్ కింద క్యాటిల్ సీసడ్స్ ఏర్పాటుపై శ్రద్ద పెట్టాలన్నారు. ఉద్యాన శాఖ కింద అరటి, డ్రాగన్ ఫ్రూట్స్, ఇతర ఉద్యాన పంటల క్లస్టర్‌లని మరింత అభివృద్ధి చేయాలని, ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని మరింత పెరిగేలా చూడాలని, రైతులకు అవగాహన కల్పించాలన్నారు. హెచ్ఎల్‌సి, హెచ్ఎస్ఎస్ఎస్ పరిధిలో కాలువలను నింపుతామనే దానిపై ప్రణాళిక తయారు చేయాలని, తాగునీటి సమస్య రాకుండా చూసుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి జిల్లా అభివృద్దిపై ప్రత్యేక దృష్టి ఉందని, వచ్చే వంద రోజుల ప్రణాళికపై



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

అధికారులంతా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులు ప్రతి సోమవారం సాయంత్రం 30 నిమిషాలు ఆల్ ఇండియా రేడియో కార్యక్రమంలో రైతులు, ప్రజలకు ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా అందుబాటులో ఉండి వారి సమస్యలకు పరిష్కారం చూపించాలన్నారు. జిల్లాలో అటవీ ప్రాంతంలో ప్లాంటేషన్ మరింత పెంచాలని, అధికారులంతా ఫైళ్లను ఈ ఆఫీస్‌లోనే పంపాలన్నారు. ఇతర జిల్లాలకు చెందిన వారు జిల్లాలకు వచ్చి ఇసుకకు తీసుకెళ్తున్నారని, ఇది మంచిదని, జిల్లాలో ఎక్కడ అక్రమ ఇసుక మైనింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలని, కొత్త ఇసుక రీచ్‌లను గుర్తించాలన్నారు.

# ఎమ్మెల్సీగా బొత్సను గెలిపించండి

## - మాజీ సిఎం వైఎస్ జగన్



**విజయవాడ.ఆగస్టు7,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి విశాఖ జిల్లా ప్రజాప్రతిధులతో వైసీపీ అధినేత వైఎస్ జగన్ సమావేశమయ్యారు.ఈ సమావేశ:లో ఆయన మాట్లాడుతూ స్దానిక సంస్దల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాజీ మంత్రి బొత్స సత్యనారాయణను గెలిపించాలన్నారు.ఈ ఎన్నికల్లో గెలిచిన వారు పోటీ చేసిన వారు అందరు ఏకగ్రీవంగా బొత్స సత్యనారాయణను పోటీకి నిలపాలన్నారు.ఆయన గెలుపుకు మీరంతా అండగా ఉండాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీకి తగిన సంఖ్యాబలం లేదన్నారు.నైతిక విలువలు పాటిస్తే గనుక టీడీపీ పోటీ పెట్టకూడదన్నారు.మనం అధికారంలో ఉంటే విలువలు పాటిస్తూ పోటీ పెట్టె వాళ్ళం కాదన్నారు.ఇక్కడ 380పై చిలుకు ఓట్ల అధికత్యత ఉందని తెలిసినా టీడీపీకి పెటీకి దిగుతోందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో చంద్రబాబు తన నైజం చూపించారన్నారు. చంద్రబాబు అధర్మ యుద్ధం చేసే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. డబ్బుతో ప్రలోభ పెట్టాలని చూస్తున్నాడని,రాజకీయాల్లో విలువలను మరింత దిగజారుస్తున్నాడని ఆరోపించారు. విలువలు విశ్వసనీయ కలిగిఎన రాజకీయాలు చిరకాలం నిలుస్తాయన్నారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పెట్టి తరువాత మనల్ని అందరు వెక్కిరించారన్నారు. రాజకీయాల్లో ఇద్దరుతో ఆరంభమైన తన ప్రయాణాన్ని అధికారాన్ని సాధించే స్దితికి చేరిందని వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.కాంగ్రెస్ పార్టీ నుంచి తాను బయటకు వచ్చిన తన వెంట అమ్మనడిచిందన్నారు. తరువాత తనను నమ్మిన వాళ్ళు రాజీనామాలు చేసి బయటకు వచ్చారు.

మళ్ళీ పోటీ చేసి గెలిచారు.2014లోని మనం అబద్దాలు చెబితే గెలిచే వాళ్ళం, మనం చేయలేని పనులు చేయలేమని స్పష్టం చేసారు.చంద్రబాబు అధికారంలోకి రుణమాఫీ తదితర వాగ్దానాలతో వచ్చారు.

# సిపిఐ సీనియర్ నేత ఎం.వి.రమణ కన్నుమూత

**అనంతపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త బ్యూరో** ఉమ్మడి అనంతపురం జిల్లా సీపిఐ సీనియర్ నేత మాలపాటి వెంకటరమణ (ఏం.వి.రమణ) (82) బుధవారం అనారోగ్యం మృతి చెందారు. గత వారం రోజుల నుంచి చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించడంతో తుది శ్వాస విడిచారు. నీతి నిజాయితీతో విలువల కోసం కమ్యూనిస్టు పార్టీలో పార్టీలో వివిధ హోదాల్లో పని చేశారు. నిరాడంబరమైన జీవితాన్ని కొనసాగుతూ ప్రజా సమస్యలు ముఖ్యంగా రైతు సమస్యలపై సిపిఐ తరపున ఎంవీ రమణ పని చేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. కళ్యాణదుర్గం తాలూకా బెలుగుప్ప మండలం వెంకటాద్రి పల్లి గ్రామంలో జన్మించిన కామ్రేడ్ రమణ విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు భావాజాలం పట్ల ఆకర్షితులై విద్యార్థి దశ నుంచే ఏ.ఐ.ఎస్.ఎఫ్‌లో చురుకుగా పని చేశారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఉద్యమానికి కన్వీనర్‌గా నాయకత్వం వహాజంచారు. ఆ తర్వాత సిపిఐ అగ్ర నాయకులు స్వర్గీయ నీలం రాజశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం తాలూకా పార్టీ కార్యదర్శిగా పని చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులుగా ఆ తర్వాత జిల్లా పార్టీ కార్యదర్శిగా, రాష్ట్ర సమితి సభ్యులుగా, కంట్రోల్ కమిషన్ సభ్యులుగా ప్రస్తుతం రాష్ట్ర సమితి ప్రత్యేక ఆహ్వానితులుగా కొనసాగుతున్నారు. ఆయన నమ్మిన సిద్దాంతానికి కట్టుబడి ఎన్నో ఆటుపోట్లు ఎదురైన మొక్కవోని ధైర్యంతో అనంతపురం జిల్లాలో పార్టీ ఉన్నతికి ఎంతో కృషి పార్టీ క్రమశిక్షణ గల నాయకునికి పార్టీలో గుర్తింపు పొందారు. కళ్యాణదుర్గం సిపిఐ నాయకులుగా పని చేసినప్పుడు పార్టీ బలోపేతం కోసం భూ పోరాటాలకు నాయకత్వం కామ్రేడ్ ఎంవి.రమణ వహించారు. కామ్రేడ్ సదాశివన్, నీలం రాజశేఖర్‌రెడ్డి, వి.కె.ఆదినారాయణరెడ్డి, పిఎస్.శర్మ, బంగి ఎర్రిస్వామిల నాయకత్వంలో గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతం కోసం పని చేసి వారి మన్నాలు పొందారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు సురవరం సుధాకర్‌రెడ్డితోపాటు ఉద్యమం పాల్గొన్నారు. కామ్రేడ్ రమణకు కుమారుడు, కోడలు, మనవడు, మనవరాళ్లు ఉన్నారు. వీరి అంతిమ సంస్కారాలు రేపు మధ్యాహ్నం నిర్వహిస్తాం అని ఆయన కుమారుడైన వేణుగోపాల్ తెలిపారు.

# తిరుమల ఘాట్‌లో జెట్‌స్పీడ్‌తో విద్యుత్ బస్సులు !

**తిరుమల,ఆగస్ట్ 7ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లో పర్యావరణ పరిరక్షణలో భాగంగా తిరుమల-తిరుపతి మధ్య నడుస్తున్న ఆర్టీసి విద్యుత్ బస్సులు జెట్‌స్పీడ్‌తో దూసుకెళుతున్నాయి. ఈ బస్సుల వేగనియంత్రణలో అటు ఆర్టీసి అధికారులుగానీ ఇటు విద్యుత్ బస్సులు నడుపుతున్న ఔట్‌సోర్సింగ్ డ్రైవర్లుగానీ అవగాహన లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. బుధవారం ఉదయం తిరుమల కొండపై జిఎన్‌సి టోల్‌గేట్‌కు చేరుకోకముందే పైకి వచ్చే ఘాట్‌లో విద్యుత్ ఆర్టీసి బస్సు ద్విచక్రవాహనాన్ని ఢీ కొనడంతో ఇద్దరు యువకులు దుర్మణం చెందారు. టిటిడి అటవీశాఖ నర్సరీ పక్కన ఘాట్‌రోడ్డుపై వస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీ కొనడంతోనే ఈ ప్రమాదం జరిగిందని తిరుమల ట్రాఫిక్ పోలీసుల ప్రాథమిక అంచనా. ఈ సంఘటనలో తమిళనాడు తిరువళ్ళూరు జిల్లా పళ్ళిపట్టుకు సమీపంలోని వెలిఅగరంకు చెందిన ఏఎస్ కార్తీక్(28),అతనితో బాటు వచ్చిన మరో యువతి(26) అక్కడికక్కడే దుర్మణం చెందారు. ఈ దారుణసంఘటనకు ఆర్టీసి విద్యుత్ బస్సు డ్రైవర్ వేగమే కారణంగా పోలీసులు అనుమానిస్తున్నారు. సరిగ్గా ఏడాది క్రిందట తిరుమల మొదటిఘాట్‌లో విద్యుత్ ఆర్టీసి బస్సు డ్రైవర్ అజాగ్రత్తతో అదుపుతప్పి చిన్నపాటి లోయలోకి బోల్తాపడిన ఘటన విదితమే. ప్రయాణీకులు స్వల్పగాయాలతో బయటపడ్డారు.తిరుమలకొండపైన,తిరుపతి నగరంలోనూ విద్యుత్ ఆర్టీసి బస్సులు జెట్‌ల్లా అత్యంత వేగంతో రోడ్లపై దూసుకుపోతున్నాయి. ఘాట్‌లో విద్యుత్ బస్సుల సమయపాలన, వేగనియంత్రణలేని విషయాలపై ఇప్పటికే ఆర్టీసి అధికారులకు టిటిడి విజిలెన్స్ అధికారులు ఫిర్యాదులు చేసిన సందర్భాలు ఉన్నాయి. తిరుమల-తిరుపతి మధ్య ఆర్టీసి విద్యుత్ బస్సులు పూర్తిగా ఆ సంస్థ ఔట్‌సోర్సింగ్ డ్రైవర్లే బస్సులు నడుపుతున్నారు. దీంతో ఆర్టీసి అధికారులు కేవలం పర్యవేక్షణ మాత్రమే ఉంది. బుధవారం జరిగిన దారుణప్రమాదం తొలికేసుగా నమోదైంది. ఇద్దరు యాత్రికుల ప్రాణాలు బలిగొంది. విద్యుత్ బస్సులు వేగంగా వెళ్లడంతోనే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయనేది తెలుస్తోంది. తిరుమలలో కాలుష్యంలేని పర్యావరణ పరిరక్షణకు విద్యుత్‌తో నడిచే ఆర్టీసి బస్సులను ఒప్పందంమేరకు ఓ ప్రైవేట్ సంస్థ 70వరకు బస్సులను ఆర్టీసికి అప్పగించింది. ఈ బస్సులు రెండు సంవత్సరాల క్రిందట తిరుమల-తిరుపతి మధ్య ప్రవేశపెట్టారు. అప్పటినుండి ప్రయాణీకులను సురక్షితంగానే గమ్యస్థానాలకు చేర్చుతున్నాయి. గతంలోనూ అదుపుతప్పి బోల్తాపడింది. తాజాగా బుధవారం ఉదయం అలిపిరి డిపోకు అనుబంధంగా ఉన్న ఓ ఎలక్ట్రికల్ బస్సును డ్రైవర్ కాంతారావు నడిపే సమయంలో తిరుమలలో ఇద్దరు యాత్రికుల ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. ఇప్పటికైనా ఆర్టీసి ఉన్నతాధికారులు ఆర్టీసి సంస్థకు చెందిన విద్యుత్‌తో నడిచే బస్సులను ప్రవేశపెట్టి డ్రైవర్లకు శిక్షణ ఇవ్వడం మంచిదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# రాష్ట్రంలో వరల్డ్ క్లాస్ ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు



## - ఉన్నత విద్యశాఖ అధికారులతో మంత్రి నారా లోకేష్

**మంగళగిరి,ఆగస్టు 07,ప్రభాతవార్త :** ఏపిని ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ హబ్‌గా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ ధ్యేయమని ఇందులో భాగంగా ప్రతిష్టాత్మక గ్లోబల్ యూనివర్సిటీ ఏర్పాటుచేస్తామని రాష్ట్ర విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.రాష్ట్రంలో హయ్యర్ ఎడ్యుకేషన్ విభాగం పనితీరు,ర్యాంకింగ్ మెరుగుదల, ఇంటిగ్రేటెడ్ యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఏర్పాటు తదితర అంశాలపై అధికారులతో మంత్రి లోకేష్ బుధవారం సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ఏఐ వర్సిటీని రాష్ట్రంలో ఒకక్కడ ఏర్పాటుచేయాలి,ఇతర అంశాలపై అధ్యాయనం చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు.ఇప్పటికే విద్యా సంవత్సరం ప్రారంభమైనందున వచ్చే ఏడాది నుంచి యూనివర్సిటీలు,డిగ్రీ కళాశాలల్లో అకడమిక్ క్యాలెండర్ పక్కగా అమలు చేయాలని ఆదేశించారు.ర్యాంకింగ్ విషయంలో ఆంధ్రా యూనివర్సిటీ వెంకటేశ్వర యూనివర్సిటీ జెఎన్‌టియు మాత్రమే సంతృప్తికర పనితీరు కనబరుస్తున్నాయన్నారు.పిజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు.విద్యార్థులు కుల ధృవీకరణ పత్రాల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని త్వరలో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని చెప్పారు.సమర్థవంతమైన నిర్వహణకోసం నిపుణులతో ఎక్స్‌ఫర్ట్ కమిటీ నియామకం, ఇంటిగ్రేటెడ్ యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఏర్పాటు ద్వారా సమీకృత సేవలు అందించడం,అప్రెంటిస్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ పనితీరు తదితర అంశాలపై మంత్రి లోకేష్ సమీక్షించారు.సమావేశంలో ఉన్నత విద్య కార్యదర్శి సాగర్ ,హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్‌చార్జ్ చైర్మన్ రామ్మోహనరావు,కాలేజ్ ఎడ్యుకేషన్ కమిషనర్ పోలా భాస్కర్,స్కిల్ డెవలప్‌మెంట్ విసి అండ్ ఎండి గణేష్‌కుమార్ పాల్గొన్నారు.



రాజధాని అమరావతిలో జంగిల్ క్లియరెన్స్ పనులను ఎమ్మెల్యేలతో కలసి ప్రారంభిస్తున్న మంత్రి నారాయణ

# అమరావతికి కొత్తకళ, జంగిల్ క్లియరెన్స్ పనులకు శ్రీకారం

## - పురపాలక శాఖ మంత్రి నారాయణ

**సచివాలయం,ఆగస్టు 07,ప్రభాతవార్త :** రాజధాని అమరావతికి కొత్త కళ రానుందని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఎలాంటి పనులు చేపట్టకపోవడంతో దట్టమైన అడవిని తలపించేలా ఏపుగా పెరిగిపోయిన తుమ్మచెట్లు,ముళ్ళకంపలతో భూములిచ్చిన రైతులు కూడా తమ భూమి ఎక్కడుందో తెలుసుకోలేని పరిస్థితి ఏర్పడింది.సీఎం చంద్రబాబు ఆదేశాలతో పురపాలక శాఖ మంత్రి నారాయణ అమరావతి స్థితిగతులపై రోజువారి సమీక్షలు చేస్తూ పనులను ఎలా మొదలెట్టాలనే దానిపై దృష్టి పెట్టారు.దీంట్లో భాగంగానే ముందుగా అమరావతిలో జంగిల్ క్లియరెన్స్ పనులకు శ్రీకారం చుట్టారు.మొత్తం 36.5కోట్లతో నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ లిమిటెడ్ (ఎన్‌సీసీ) సంస్థ ఈ పనులను టెండర్ ద్వారా దక్కించుకుంది.మొత్తం 23వేల 429ఎకరాల్లో జంగిల్ క్లియరెన్స్ పనలను యుద్ధప్రాతిపదికన చేపట్టింది.ఇవాళ ఉదయం 9గంటలకు అమరావతిలోని రహదారిని ఆనుకొని ప్రస్తుత సచివాలయం ఉన్న వెనుకవైపు జంగిల్ క్లియరెన్స్ పనులను ప్రారంభించారు.స్థానిక ఎమ్మెల్యే తాడికొండ శ్రావణ్‌కుమార్ తో కలసి ప్రత్యేక పూజలు అనంతరం స్వయంగా పొక్లెయిన్ ను ఆపరేట్ చేసి పనులను ఉత్సాహంగా ప్రారంభించారు మంత్రి నారాయణ.

# వైఎస్సార్సీకి రాజీనామా చేస్తున్నా!

## - పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 7, (ప్రభాతవార్త) :** 25 ఏళ్ళుగా పిఠాపురం ప్రజానీకంతో మమేకం అయి ఉన్నానని, నా కింద క్యాడర్ కోసమే వైసీపీకి రాజీనామా చేస్తున్నానని మీడియా ముఖంగా మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు వెల్లడించారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడారు. పిఠాపురం ప్రజలు నన్ను రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని తెలిపారు. వారికి నేను రుణపడి ఉంటానన్నారు. నాకు వెన్నుపోటు రాజకీయాలు తెలియవన్నారు. జగన్‌తో నాకు ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. నాకు ఎవరితో ఎటువంటి ఇబ్బంది అనేది మీకు తెలుసని అన్నారు. అనుచరులతో చర్చించి భవిష్యత్తుపై ఓ నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. పిఠాపురంలోనే ఉంటానన్నారు. అందరికీ అండగా నిలుస్తానన్నారు. కూటమిలో అన్ని పార్టీలు నుంచి ఆహ్వానం ఉందన్నారు.

కూటమి పార్టీలో చేరతానన్నారు. ఏ పార్టీ అనేది క్యాడర్‌తో కలిసి నిర్ణయం తీసుకుంటానన్నారు. పెత్తనం చేయడానికి మాత్రం వెళ్లడం లేదన్నారు.

# నేతన్న చేయూతకై ప్రత్యేక ప్రణాళిక: టిఎస్ మంత్రి తుమ్మల

## నేతన్నలకు,డిజైనర్లకు కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డులు అందజేత

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** చేనేత కార్మికులకు చేయూత నిచ్చేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించనున్నట్లు చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. అలాగే నేత రంగం అభివృద్ధికి శాశ్వత పథకాలు అమలు చేస్తామన్నారు. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డులను 32 మంది నేత, డిజైనర్లకు బుధవారం మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేత కార్మికులకు మేలైన జీవితం కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు.

చేనేత కార్మికుల సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. ప్రతీ చేనేత కళాకారునికి ప్రభుత్వ సహకారం అందాలన్నారు. నేతలన్నల జీవితాల్లో వెలుగులు నింపే బాధ్యత ప్రభుత్వానిదేనని తేల్చి చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పోటీ ప్రపంచానికి అనుగుణంగా ఉత్పత్తులు తయారు చేయాలని




సూచించారు. 36,133 మంది నేత కార్మికులకు చేయూత నిచ్చేందుకు

బడ్జెట్‌లో 90 కోట్ల రూపాయలు, నేతన్న బీమా కింద 36,777 మంది కార్మికులకు 15 కోట్ల రూపాయలు కేటాయించామని వివరించారు. బీమా నిమిత్తం ఇప్పటి వరకూ 124 మరణాలకు సంబంధించిన

క్లైమ్‌లకు ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయలు చొప్పున 20 కోట్లు వారి కుటుం బసభ్యులకు అందించినట్లు తెలిపారు.

# భగవద్గీతపై షార్ట్ విడియో.. నటుడు బిత్తిరి సత్తిపై కేసు

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** తెలంగాణ యాసతో గుర్తింపు పొందిన నటుడు బిత్తిరి సత్తి (చేవెళ్ల రవి) భగవద్గీతపై తీసిన ఓ చిన్నపాటి షాట్ వీడియోపై వివాదం ఏర్పడింది. ఈ వీడియో హిందువులకు పవిత్రమైన భగవద్గీతను అపవిత్రం చేసేలా వుందని రాష్ట్రీయ వానరసేన హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు మేరకు బిత్తిరి సత్తిపై సైబర్ క్రైం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. భగవద్గీతను బిల్లు గీత అంటూ బిత్తిరి సత్తి పేరడీ చేస్తూ షాట్ వీడియో రూపొందించాడు. ఇందులో భగవద్గీతను అనుకరిస్తూ తనదైన శైలిలో వ్యంగంగా సత్తి తెలంగాణ యాసలో పదాలు కలిపాడు. ఇది సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. దీనిపై మొదట హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేయగా తాజాగా రాష్ట్రీయ వానరసేన హైదరాబాద్ సైబర్ క్రైంపోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేబట్టారు. మరోవైపు సోషల్ మీడియాలో భగవద్గీతను కించపరిచే విధంగా వున్న ఈ వీడియోను తొలగించడంతో పాటు సత్తి క్షమాపణ చెప్పాలన్నారు.

# కొనసాగుతున్న 'కోటా' మంటలు



## మొత్తం 440 మంది మృతి...వేలాది ఇళ్లు ధ్వంసం
## హిందూ వాణిజ్యసంస్థలు, దేవాలయాలపై దాడులు
## ప్రభుత్వ మార్పిడి తరుణంలో పెచ్చుమీరిన ఆందోళనలు

**ఢాకా, ఆగస్టు 7:** బంగ్లాదేశ్‌లో నెలకొన్న రిజర్వేషన్ కోటా మంటలు ఇప్పటికీ చల్లారలేదు. కోటా రిజర్వేషన్లను ఐదుశాతానికి కుదించినా ప్రధాని షేక్ హసీనా రాజీనామాచేయాలని, ఆప్రభుత్వాన్ని రద్దుచేయాలన్న ఏకైక డిమాండ్‌తో సాగిన ఈనిరసనలు పలు ప్రభుత్వ ఆస్తులను ధ్వంసంచేసాయి. బంగ్లా ప్రధాని నివాసాన్ని సైతం ఛిద్రంచేసాయి. అలాగే పలు హిందువుల ఆస్తులు, హిందుప్రముఖులు, దేవాలయాలపైనా దాడులు జరిగాయి. అవామీ లీగ్‌ప్రభుత్వానికి మద్దతున్న నాయకులను కూడా అదుపులోకి తీసుకుంటున్నారు. అలాగే మరి కొందరు అప్పటికే దేశాన్ని వీడి వెళ్లిపోగా హసీనా ప్రభుత్వంలో మంత్రులుగా పనిచేసిన వారిని దేశం వీడకుండా వారిని ఎయిర్‌పోర్టులోనే అదుపులోకి తీసుకుంటున్నారు. సముద్ర మార్గంలో వెళ్లాలని భావించినా ఎక్కడికీ పోనీయకుండా గట్టిభద్రత ఏర్పాటుచేసారు. హిందూ మైనార్టీ వర్గాలే లక్ష్యంగా ఆందోళనకారులు రెచ్చిపోతున్నట్లు అక్కడ పరిస్థితులు వెల్లడి అవుతునానయి. అయితే కొన్ని ప్రాంతాల్లో హిందువులకు మద్దతుగా ప్రజలు బయటకి వచ్చారు. అలాగే దేవాలయాలను కూడా ముస్లింలు, హిందువులు కలిసి సమిష్టిగా భద్రత కల్పిస్తున్నట్లు తెలియవచ్చింది. బంగ్లాదేశ్‌లోని 17 కోట్ల జనాభాలో ఎనిమిదిశాతం వరకూ హిందువులున్నారు. ఎక్కువ మంది షేక్ హసీనా ఆవామి లీగ్‌నే బలపరుస్తూ వచ్చారు. అందువల్లనే హసీనా భారత్‌లో పటిష్టమైన బంధం ఏర్పాటుచేసుకున్నారు. ప్రభుత్వం కూలిపోయి కొత్త పాలన యాత్రంగా ఛార్జితీసుకున్న తరుణంలో అల్లరిమూకలు మళ్లీ రెచ్చిపోయాయి. పోలీస్ స్టేషన్లు, జైళ్లు, అవామీ లీగ్ నాయకుల ఇళ్లు, హిందూ వ్యవస్థలనే టార్గెట్‌చేసుకుంటున్నారు. మాజీ ప్రధాని ఖలీదా జియా కుమారుడు బిఎన్‌పి నాయకుడు తారిక్ రహమాన్ ఇప్పటికే అల్లర్లకు కారణం కావద్దంటూ నిరసనకారులను శాంతిపచేసే ప్రయత్నాలుచేస్తున్నారు. కులం మతం ప్రాతిపదికన కాకుండా రాజకీయ రహితంగా బంగ్లాదేశీయులందరినీ రక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

ఎవ్వరిపైనా ప్రతీకారం ఉండకూడదని, ముస్లింలు, హిందూలు, క్రైస్తవులు, బౌద్ధులు, నాస్తికులు, ఆస్తికులు ఎవ్వరైనా సరే అందరినీ సమాన ప్రాతిపదికన పరిగణించాలని అందువల్లనే మనం ఈరోజు సర్వమత సమానత్వంతో కొనసాగుతున్నట్లు తెలిపారు. సుమారు 300కు పైగా హిందూమతస్తులకు చెందిన వ్యాపార సంస్థలు, ఇళ్లు టార్గెట్‌గా దాడులు జరిగాయి. 15 నుంచి 20 వరకూ హిందూ దేవాలయాలను ధ్వంసంచేసారని, 40మందికిపైగా తీవ్రగాయాల పాలయినట్లు హెచ్‌బిసియూనిటీ మండలి రాణాదాస్‌గుప్త అన్నారు. పలువురు జర్నలిస్టులు, కళాకారులను కూడా లక్ష్యంగాచేసుకుని దాడులుచేసినట్లు తెలిపారు. 25 మంది జర్నలిస్టులను తీవ్రంగా గాయపరిచారని అన్నారు. వారిలో ఎక్కువమంది ముస్లింలే కావడం గమనార్హం.బంగ్లా గాయకుడు రాహుల్ ఆనాంద పూర్వీకుల ఇంటిని దగ్ధంచేసారు. ఆతని సంగీతపరికరాలు, ఫర్నిచర్ మొత్తం కాలి బూడి అయ్యాయి. కుటుంబసభ్యులు ఎలాగో తప్పించుకుని బయటపడ్డారు. 19 వేలమందివరకూ భారతీయులు ప్రస్తుతం ఉన్నారని, వారిలో తొమ్మిదివేలమంది విద్యార్థులేనని తేలింది. వారందరినీ సరిహద్దులద్వారా భారత్‌లోకి పంపించే ఏర్పాట్లుచేసారు. ఎయిర్ ఇండియా ఛార్టర్డ్ విమానం కూడా ఇందుకోసం సర్వీసులు నడిపింది.

ఇదిలా ఉంటే సైన్యంలో మేజర్ జనరల్‌గా ఉన్న జియావుల్ అహసాన్‌పై వేటువేసారు. లెఫ్టినెంట్ జనరల్ మహ్మద్ సైఫుల్ అలాంను విదేశాంగమంత్రిత్వశాఖకు కేటాయించారు. కొందరు లెఫ్టినెంట్ జనరళ్లను వారిస్థానాలనుంచి తప్పించారు. భారత్‌కువెళ్లేందుకు ప్రయత్నించిన ఐటి మంత్రి జునైద్ అహ్మద్ పలక్‌ను విదేశాంగ శాఖమాజీ మంత్రి హసన్ మహమూద్‌ను అధికారులు ఢాకా విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్నారు. సముద్రమార్గంగుండా భారత్‌కు వెళ్లాలని తొలుత మహమూద్ విఫల యత్నం చేసారు. హసీనా కంటే ముందే పలువురునేతలు వీడివెళ్లిపోయారు. హసీనాను ఆమె సోదరిని అరెస్టుచేసి బంగ్లాకు అప్పగించాలని బంగ్లాదేశ్ సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మహబూబ్ ఉద్దీన్ ఖోఖోన్ భారత్‌కు విజ్ఞప్తి చేయడం గమనార్హం. కాగామూడు వారాల ఆందోళనల్లో 440మందికిపైగా చనిపోతే సోమవారం ఒక్కరోజే 109 మంది మృతిచెందారు. సరిహద్దులవద్దభారత్ గట్టినిఘా ఏర్పాటు చేసింది. విమానసర్వీసులన్నీ రద్దయ్యాయి. ఢాకావైపు వెళ్లే రైళ్లన్నింటినీ భారతీయ రైల్వే రద్దుచేసింది.



# గంగా నదికి భారీ వరదలు

## గంటకు నాలుగు సెంటీమీటర్లు పెరుగుతున్న నీటిమట్టం

**వారణాసి, ఆగస్టు 7:** గంగానదిలో ఉప్పొంగిన వరదలకు నీటిమట్టాలు పెరుగుతున్నాయి. అకాల వర్షాలతో కొండప్రాంతాలనుంచి భారీగా వర్షాలు రావడంతో గంగానదికి వరదలు ఉప్పొంగాయి.కేంద్ర జలవనరుల సంఘం అంచనాల మేరకు గంటకు నాలుగు సెంటీమీటర్ల చొప్పున వరదలు పెరుగుతున్నట్లు తేలింది. గంగానదీ తీరంలోని ప్రముఖ ఘాట్‌లలో కూడా వరద జలాలు భారీ ఎత్తున ఉప్పొంగడంతో గంగాఆర్తికి ఆటంకాలు ఏర్పడ్డాయి. చిన్న చిన్న పడవలన్నింటినీ నదిలో తిరగకుండా ఆంక్షలు విధించారు. మాఝి కులానికి చెందిన ప్రజానీకం ఈ నదీ తీరంలో ఎక్కువ నివసిస్తుంటారు. వీరందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ప్రయాగ రాజ్‌లోని ఘాట్‌లలోనికి కూడా గంగా వరద నీటిప్రవాహం పెరిగిపోవడంతో ఆప్రాంత వాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. గంగా, యమున వరదలతో యుపిలోని నదీ తీరప్రాంత వాసులు అల్లాడిపోయారు. అంతేకాకుండా నదిలోకి ఎక్కువగా ప్లాస్టిక్ ఉత్పత్తులు పడేస్తుండటంతో వాతావరణ కాలుష్యానికి కూడా ఎక్కువ కారణం అవుతునన్నదని చెపుతున్నారు. ముందు నదీతీరంలో పారవేస్తున్న ప్లాస్టిక్ ఉత్పత్తులను నివారిస్తే గంగా కాలుష్యం కొంత మేర నివారించవచ్చని అంచనా. ప్రస్తుతం యపిలో కురుస్తున్న భారీ వర్షాలతో గంగా, యమునా నదులకు వరదలు వెల్లువెత్తినట్లు సమాచారం. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం వారణాసి కావడంలో అధికారులు యుద్ధప్రాతిపదికన అక్కడ సహాయ కార్యక్రమాలను పర్యవేక్షిసున్నారు. వరద ఉధృతి తగ్గేంతవరకూ మత్స్యకారులను చేపల వేటకు వెళ్లవద్దని అధికార యంత్రాంగం ఉత్తర్వులు జారీచేసింది.



# వయనాడ్ ఉపద్రవాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలి

### - రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** కేరళలోని వాయనాడు జిల్లాలో వరదలతో కొండచరియలు విరిగిపడిన ఘటనను జాతీయ విపత్తుగా ప్రకటించాలని లోక్‌సభప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేంద్రాన్ని కోరారు. రాహుల్ బుధవారం లోక్‌సభలో జీరో అవర్‌లో మాట్లాడుతూ కొండచరియలు విరిగిపడినప్రాంతాలను సందర్శించానని ఈ ఉత్పాతం జరిగిన ప్రదేశంలో కీలకమైన రహదారులన్నీ దెబ్బతిన్నాయని అన్నారు. ఈఘటనలో 200 మందికిపైగా మృతిచెందగా వందలమంది ఆచూకీ ఇప్పటికీ గల్లంతయిందని ఆయన అన్నారు. మృతులసంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని, బాధితుల్లో కుటుంబ సభ్యులందరినీ కోల్పోయి ఒంటరిగా మిగిలినవారుసైతం ఉన్నారన్నారు. ఇటువంటి సందర్భాల్లో కేంద్రం బాధిత కుటుంబాలకు అండగా నిలవాలి. ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలని వారికి ఇచ్చే పరిహారంపెంచి సమగ్ర పునరావాసం కల్పించాలనికోరారు. సంక్షోభ సమయంలో బాధితులకు సాయం చేసిన వారికి రాహుల్ కృతజ్ఞతలు తెలిపారు. సహాయక చర్యల్లో సహకరించిన కేంద్రబలగాలు సైనికులతోపాటు కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రప్రభుత్వాలను ఆయన ప్రశంసించారు.

## బంగ్లా మాజీ ప్రధాని హసీనా తండ్రి బయోపిక్‌లో నటించిన

# యువ నటుడి దారుణ హత్య!



**ఢాకా, ఆగస్టు 7:** రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బంగ్లాదేశ్‌లో నెలకొన్న అల్లకల్లోల పరిస్థితుల కారణంగా షేక్ హసీనా ప్రధాని పీఠం నుంచి దిగిపోయి, దేశాన్ని వీడాల్సి వచ్చింది. ఆమె రాజీనామా చేయగానే అవామీలీగ్ మద్దతుదారులను లక్ష్యం చేసుకుని అల్లరిమూకలు హింసాకాండకు పాల్పడ్డాయి. ఈ క్రమంలోనే ఓ యువ నటుడు, దర్శకుడైన అతడి తండ్రిని నిరసనకారులు అతికిరాతకంగా చంపేశారు. కాగా ఈ నటుడు గతంలో హసీనా తండ్రి షేక్ ముజిబుర్ రెహమాన్ బయోపిక్‌లో నటించడం గమనార్హం. బంగబంధు షేక్ ముజిబుర్ రెహమాన్ జీవితం, కెరీర్ తొలినాళ్లలో జరిగిన సంఘటనల ఆధారంగా బంగ్లాదేశ్‌కు చెందిన దర్శకనిర్మాత సలీమ్‌ఖాన్ 2021లో ఓ సినిమాను తెరకెక్కించారు. తుంగిపరార్ మియా భాయ్ పేరుతో నిర్మించిన ఈ సినిమాలో సలీమ్ కుమారుడు, నటుడు శాంతోఖాన్ హసీనా తండ్రి రెహమాన్ యుక్తవయసు పాత్రను పోషించాడు.

ఈ సినిమాతో శాంతోఖాన్ కెరీర్ మలుపు తిరిగింది. చిత్రానికి కూడా ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ పెరిగింది. అయితే హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేశారన్న వార్త బయటకు రాగానే శాంతో, సలీమ్‌ను ఆందోళనకారులు లక్ష్యంగా చేసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న తండ్రికుమారులు చాంద్‌పుర్‌లోని తమ స్వగ్రామానికి పారియేందుకు ప్రయత్నించారు. మార్గమధ్యంలో ఆందోళనకారులు వీరిని అడ్డుకున్నారు. ఆత్మరక్షణ కోసం వీరు కాల్పులు జరిపేందుకు ప్రయత్నించారు. కానీ అప్పటికే నిరసనకారులు వీరిని చుట్టుముట్టి కర్రలతో కొట్టి చంపినట్లు స్థానిక పోలీసులు ధృవీకరించారు. ఈ తండ్రీకొడుకులకు భారత సినీరంగంతోనూ అనుబంధంఉంది. పశ్చిమబెంగాల్‌లోని టాలీవుడ్‌లో సలీమ్‌ఖాన్ పలు సినిమాలను నిర్మించారు. శాంతోకూడా కొన్ని బెంగాలీ చిత్రాల్లో నటించి భారత ప్రేక్షకులకు చేరువయ్యారు. వీరి మృతి గురించి తెలియగానే పలువురు బెంగాలీ సినీ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సలీమ్‌ఖాన్ స్థానికంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహించేవారు.

హసీనా, ఆమె పార్టీతో ఆయనకు సన్నిహిత సంబంధాలున్నాయి. ఢాకాలోని ప్రముఖ బంగ్లాదేశీ జానపద గాయకుడు రాహుల్ ఆనందో నివాసానికి ఆందోళనకారులు నిప్పు పెట్టారు. నిరసనకారులు దాడి చేయగానే రాహుల్ కుటుంబం అక్కడి నుంచి పారిపోవడంతో వారు ప్రాణాలతో బయటపడ్డారు. ప్రస్తుతం వారు రహస్య ప్రాంతంలో తలదాచుకున్నట్లు తెలుస్తోంది.



# రెజ్లర్ ఫొగట్‌పై అనర్హత వేటు..

## పార్లమెంటులో విపక్షాలు చర్చకు డిమాండ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** ప్యారిస్ ఒలింపిక్స్‌లో రెజ్లింగ్ ఫైనల్‌కు చేరిన వినేశ్ ఫొగట్ పతకం ఆశలుగల్లంతయ్యాయి. అధిక బరువు కారణంగా ఆమెపై అనర్హత వేటు పడింది. నంబర్‌వన్ రెజ్లర్ సుసాకిపై విజయం సాధించి ఫైనల్‌కు చేరిన ఫొగట్‌పై అనర్హత వేటు పడటంతో భారత రాజకీయాల్లో కూడా దుమారం రేగింది. వినేశ్ అనర్హతపై లోక్‌సభలో కేంద్రంప్రకటనచేసింది. విపక్ష ఇండియా కూటమి పార్టీల ఎంపిలు చర్చ జరపాలని పట్టుబట్టాయి.కేంద్ర క్రీడల మంత్రి మన్సుక్ మాండవీయమాట్లాడుతూ వంద గ్రాముల అదనపు బరువు కారణంగా వినేశ్ అనర్హతకు గురైనట్లు తెలిపారు. ఈ వ్యవహారంపై యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ వద్ద భారత ఒలింపిక్‌సంఘం తీవ్రనిరసన వ్యక్తంచేసిందని తెలిపారు. వినేశ్ ఫొగట్ బరువు 50 కిలోల 100 గ్రాములు ఉన్నట్లు గుర్తించారు. దీనితో రెజ్లర్ అనర్హతకు గురయ్యారు. ఈ వ్యవహారంపై అంతర్జాతీయ సంఘం వద్ద భారత ఐఒఎ తీవ్ర నిరసన వ్యక్తంచేసింది.

ఐఒఎ అధ్యక్షురాలు పిటి ఉష ప్రస్తుతం పారిస్‌లోనే ఉన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ కూడా అంతర్జాతీయ ఒలిం పిక్ అసోసియేషన్ చీఫ్‌తో మాట్లాడారు. అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు వినేశ్‌ఫొగట్ సన్నద్ధత కోసం కేంద్రం అన్ని విధాలుగా సాయం అందించిందని మాండవీయ అన్నారు. అనర్హత వేటు వెనుక కుట్ర ఉందని ఫొగట్ తండ్రి ప్రకటించారు. పప్పుయాదవ్, చంద్రశేఖర్, అసదుద్దీన్ ఒవైసీ, హరేంద్ర మాలిక్‌లు లోక్‌సభలో కేంద్రాన్ని ప్రశ్నించారు. వినేష్‌ను కావాలని టార్గెట్‌చేసారని ఎంపిలు ఆరోపించారు. ఈ మొత్తం వ్యవహారం ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని ఆప్‌ఎంపి సంజయ్ సింగ్ కోరారు. సమాజ్‌వాదినేత అఖిలేష్‌యాదవ్ ఈమొత్తం ఉదంతంపై విచారణజరిపించాలని పట్టుబట్టారు. సాంకేతిక కారణాలను లోతుగా అధ్యయనంచేసి నిర్ధారించాలని కోరారు. ఆమె కోసం ప్రభుత్వం 70.45 లక్షలు ఖర్చుచేసిందని మంత్రి వివరించారు. టోక్యో స్వర్ణపతక విజేత సుసాకిని ఓడించి రికార్డు సాధించిందన్నారు.

**ప్రధాని మోడీ ఓదార్పు**

వినేష్ ఫొగట్‌పై అనర్హత వేటు వేయడంపై భారత ప్రధాని నరేంద్రమోడీ స్పందించారు. వినేశ్ నువ్వుఛాంపియన్లకే ఛాంపియన్. నీవు భారత్‌కే గర్వకారణం. ప్రతిభారతీయుడికి నీవు స్ఫూర్తిదాయకం. ఈరోజు నీకు తగిలిన ఎదురుదెబ్బ బాగాబాధిస్తుంది.నిన్ను ఓదార్చేందుకు నావద్ద మాటలు కూడా లేవని ఈ బాధనుంచి సత్వరమే బయటకు రాగలవని ఆకాక్షిస్తున్నట్లు ఆయన ట్వీట్‌చేసారు. సవాళ్లను ఎదిరించడం నీకు బాగా తెలుసని అన్నారు. అలాగే అంతర్జాతీయ ఒలింపిక్‌సంఘం ప్రతినిధులతో కూడా మాట్లాడిన మోడీ ప్యారిస్‌లోనే ఉన్న భారత ఒలింపిక్‌సంఘం చీఫ్ పిటిఉషతో మాట్లాడి అవసరమైన చర్యలుతీసుకోవాలని సూచించారు.

# ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు కేజ్రీవాల్ లేఖ

## పంద్రాగస్టు వేడుకలకు ఆప్ మంత్రి అతిషి జెండావందనం



**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 వేడుకల్లో జెండా వందన కార్యనరకమం నిర్వహించేందుకు మంత్రి అతిషికి అనుమతి ఇవ్వాలని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాకు సిఎం అరవింద్‌కేజ్రీవాల్ లేఖరాసారు. ఈమేరకు ఆమ్ ఆద్మీపార్టీ ప్రకటన కూడా విడుదలచేసింది. ప్రతి ఏడాది ఆగస్టు 15న ఛత్రసాల్‌స్టేడియం వేదికగా కేజ్రీవాల్ ప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులోను, మనీలాండరింగ్ జరిగిందన్న కేసులు ఎదుర్కొనడంతో ఈ ఏడాది మార్చినెలలో ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్టుచేసారు. అప్పటినుంచి ఆయన తీహార్‌జైలులోనే ఉన్నారు. సార్వత్రిక ఎన్నికలవేళ తాను ఎన్నికల ప్రచారం నిర్వహించుకోవాలని సుప్రీంకోర్టులో ఆయన పిటిషన్ దాఖలుచేసారు. దీనితో ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరుచేసింది. ఎన్నికల ప్రచారం పూర్తికాగానే సిఎం కేజ్రీవాల్ మళ్లీ జైలులోకి వెళ్లిపోయారు. అప్పటినుంచి ఆయన తీహార్‌జైలులోనే ఉన్నారు. ఇదే కేసులో ఇటీవలే స్థానిక కోర్టు కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరుచేసింది.

దాంతో ఆయన విడుదలవుతారని అంతా భావించారు. కానీ ఇదే కేసులో ఆయన్ని సిబిఐ సైతం అరెస్టుచేసింది. దీనితో బెయిల్ వచ్చినా బయటకు రాలేని పరిస్థితిలో అరవింద్ కేజ్రీవాల్ జైలులోనే ఉండిపోయారు. బెయిల్‌కోసం ఆయన ప్రస్తుతం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కానీ ఆయనకు బెయిల్ రానిపరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితుల్లో ఆగస్టు 15 జెండా వందన కార్యక్రమంలో ఢిల్లీ ఆప్ ప్రభుత్వం నిర్వహించాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఏటా హాజరవుతున్నారు. ఈఏడు ఆ పరిస్థితి లేదు. ఇక ఢిల్లీ డిప్యూటి సిఎం మనీశ్ సిసోడియా కూడా తీహార్ జైలులోనే ఉన్నారు. ఆయన కూడా ఇదే కేసులో అరెస్టు అయ్యారు. ఈపరిస్థితుల్లో మరో వారం రోజుల్లో జెండా పండుగవేడుకల్లో ఎవరూ పాల్గొంటారంటూ ఓ చర్చ సైతం మొదలయింది.

ఆ క్రమంలో మంత్రి అతిషి పేరును పార్టీలోని నేతలు తెరపైకి తీసుకువచ్చినట్లు సమాచారం. అదీకాక ప్రభుత్వ పరంగా ఏమైనా నిర్ణయాలు వెల్లడించాల్సి ఉన్నా మోడీ ప్రభుత్వంపై నిప్పులు చెరగాలన్నా అతిషి ముందుంటారనే అంశం అందరికీ తెలిసిందే. దీనితో త్రివర్ణ పతాకం ఎగరవేసే బాధ్యతలు ఆమెకు అప్పగించాలని ఆమ్ ఆద్మీపార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ ఎల్జీ నిర్ణయంపైనే ఆమ్ ఆద్మీపార్టీ ఎదురుచూస్తోంది.



# అడుగేస్తే కరెంటు!

## విద్యుదుత్పత్తి చేసే బూట్లు

**ఇండోర్, ఆగస్టు 7:** సైనిక దళాల కోసం ఇండోర్ ఐఐటి పరిశోధకులు వినూత్న బూట్లను డిజైన్ చేశారు. ఇవి నడక నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేయగలవు. అంతేకాదు వీటిని ధరించినవారి ప్రస్తుత ప్రదేశాన్ని ఉన్నతాధికారులకు తెలియజేయగలవు. ఇప్పటికే 10 జతల బూట్లను రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థకు సరఫరా చేసినట్లు ఐఐటి అధికారులు తెలిపారు. వీటివల్ల సైనికుల భద్రత, సమర్థత, వారి మధ్య సమన్వయం మరింత మెరుగవుతాయని వివరించారు. ఈ బూట్లలో ట్రిబోఎలక్ట్రిక్ నానోజనరేటర్ పరిజ్ఞానాన్ని ఉపయోగించారు. ఫలితంగా వీటిని ధరించిన సైనికుడు వేసే ప్రతి అడుగుకీ విద్యుదుత్పత్తి జరుగుతుంది. ఈ కరెంటును బూట్లలోని ఒక సాధనం నిల్వ చేస్తుంది. చిన్నపాటి ఉపకరణాల నిర్వహణకు ఈ విద్యుత్‌ను వాడవచ్చు.

# అమెరికా జాతీయ పక్షిగా 'బాల్డ్ ఈగిల్'

**వాషింగ్టన్,ఆగస్టు 7:** రెండుశతాబ్దాల తర్వాత అమెరికా ఇపుడు తన జాతీయ పక్షిని ఎంపిక చేసుకుంది. దశాబ్దాలుగాఈ పక్షిని గుర్తుగా వాడుతున్నా హోదా మాత్రం రాలేదు. ది బాల్డ్ ఈగిల్ పక్షిని అమెరికానుసూచించేచిహ్నంగా అమెరికా సెనేట్ ఆమోదించింది. అధికారపక్షిగా ఎంపిక చేసిన బిల్లుకు వమోంలభించింది. మిన్నెసోటాకు చెందిన డెమ్రాట్ సెనేటర్ అమీ క్లోబుచర్ ఈ ప్రతిపాదనచేస్తే సెనేట్ ఏకగ్రీవంగా ఆమోదించింది. సుమారు 240 ఏళ్లుగా బాల్డ్ ఈగిల్ (ప్రత్యేక తరహా గద్ద)ను అమెరికాప్రభుత్వంలో కూడా అనేక సందర్భాల్లో గుర్తుగాను, ప్రత్యేక చిహ్నంగాను వాడుతున్నారు.అయితే అధికారిక హోదా మాత్రం రాలేదు. రోమన్ హయాంనుంచి కూడా ఈ గుర్తును కొనసాగిస్తున్నా, రోమన్ సామ్రాజ్యం పతనం అయినా కూడా ఈ గద్దలు తిరుగుతూనే ఉన్నాయి. తలభాగంమొత్తం తెల్లగాను, మిగిలిన భాగం మొత్తం నలుపురంగుతో ఉండే ఈ గద్ద ఇపుడు అధికారిక చిహ్నంగా మారింది. అమెరికా వ్యవస్థాపకులప్పటినుంచి కూడా ఈ గద్దను గుర్తుగా కొనసాగించారు. అయితే సరిహద్దులు దాటి ఈ పక్షులు వెళ్లిపోయాయి. ప్రాథమికంగా అమెరికాలోను, కెనడా, మెక్సికో ప్రాంతాల్లో ఈగద్దలు తిరుగుతుంటాయి. 1782 ప్రాంతంనుంచి కూడా అధికార పక్షి క ఆకపోయినా ఈ గద్దను పలుపర్యాయాలు వాడుతూనే వచ్చారు. కాంగ్రెస్‌ప్రతినిదుల సభ కార్యదర్శి ఛార్లెస్ థామస్సన్‌కూడా వైట్ ఈగల్‌ను అధికార పక్షిగా ప్రకటించేందుకు సాగించిప ఏకాభిప్రాయంలో విఫలం అయ్యారు. ఇపుడు అమెరికా గ్రేట్ సీల్ అంటే రాజముద్రగా కూడా వ్యవహరిస్తారు. రెండోప్రపంచ యుద్ధం తర్వాత కొన్ని జంతుజాలాలను తరిమేసేందుకు అమెరికా యంత్రాంగం రసాయనాలను వాడింది. ఈ పక్షులనుప్రమాదకర పక్షులుగా పరిగణించారు.



# ఎలాన్ మస్క్ నన్ను ఇంటర్వ్యూ చేస్తారు: ట్రంప్





**వాషింగ్టన్, ఆగస్టు 7:** అమెరికాలో అధ్యక్ష ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. అటు డెమొక్రటిక్, ఇటు రిపబ్లికన్ పార్టీ అభ్యర్థులు హోరాహోరీగా ర్యాలీలు చేస్తున్నారు. వివిధ కార్యక్రమాలతో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ పరంపరలో వివిధ టివి ఛానెళ్లకు ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. ప్రముఖులతో చర్చిస్తూ తమ అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళుతున్నారు. ఈ క్రమంలో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ తాజాగా ఓ కీలక విషయం వెల్లడించారు.

టెస్లా, స్పేస్‌ఎక్స్ సంస్థల అధినేత, బిలియనీర్ ఎలాన్ మస్క్ తనని ఇంటర్వ్యూ చేయబోతున్నట్లు ట్రంప్ వెల్లడించారు. బుధవారం ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మస్క్ మాత్రం దీనిపై ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. ఈ ఇంటర్వ్యూ ఎక్స్‌లో ప్రసారమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో ట్రంప్‌ను ఎక్స్ నిషేధించిన విషయం తెలిసిందే. మరోవైపు మస్క్ తానే సృష్టించినట్లుగా చెబుతున్న పొలిటికల్ యాక్షన్ కమిటీపై మిషిగన్, నార్త్ కరోలినా ఎన్నికల బోర్డు అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

ఈ కమిటీ ఓటర్ల సమాచారాన్ని దుర్వినియోగం చేస్తోందని, అనేక మందిపై నిఘా వేస్తోందని ఆరోపణలున్నాయి. ఓటర్ల వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తోందనే వాదన ఉంది. వీటన్నింటిపై తాజాగా ఎన్నికల అధికారులు విచారణ ప్రారంభించారు. ఈ పిఏసి ట్రంప్‌కు మద్దతుగా పనిచేస్తోంది. ఈ తరుణంలో మస్క్‌తో ఇంటర్వ్యూ ప్రకటన వెలువడడం ప్రాధాన్యం సంతరించుకుంది.



## దశాబ్దాలుగా కనీస రహదారి సౌకర్యానికి నోచుకోని గిరిజన గ్రామాలు

**ట్రైబల్ సబ్‌ప్లాన్ నిధులన్నీ ఏమౌతున్నట్లు -అభివృద్ధిని వెక్కిరిస్తున్న గ్రామాల్లో దుస్థితి**

చింతూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త

చింతూరు మండలంలోని మారుమూల గిరిజన గ్రామాలు దశాబ్దాలుగా కనీస రహదారి సౌకర్యానికి నోచుకోక అక్కడి గిరిజనులు అవస్థలు పడుతున్నారు. వర్షాకాలం వచ్చిందంటే వాగు వంకలు ఉప్పొంగి బాహ్య ప్రపంచంతో ఆ గ్రామాలకు సంబంధాలు తెగిపోతాయి. ట్రైబల్ సబ్ ప్లాన్ నిధులతో గిరిజన ప్రాంతాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన ప్రభుత్వాలు వాటిని వేరే పనులకు మళ్లించడంతో గిరిజన ప్రాంతాల్లోని కుగ్రామాల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. అక్కడి గ్రామాల్లో నెలకొన్న దుస్థితి అభివృద్ధిని వెక్కిరిస్తుంది. ఎందుకీ దుస్థితి. అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందుకునే హక్కును ఆ గిరిజన గ్రామాలు ఎందుకు కోల్పోతున్నాయి. ప్రభుత్వ శాఖలు, రాజకీయ పార్టీలు, పాలకులు, స్వచ్ఛంద సంస్థలు మారుమూల గిరిజనుల అభ్యున్నతిపై ఎందుకు దృష్టిసారించడం లేదు. విద్యలేదు. వైద్యం లేదు, రహదారి సౌకర్యం లేదు, కమ్యూనికేషన్ లేదు, కరంటు ఉంటే ఉంటుంది లేకపోతే లేదు, మందులు లేవు, పౌష్టికాహారం లేదు. ఎందుకీ నరక యాతన వారికి. నేటి స్వతంత్ర్య భారతదేశంలో ఇంకా ఎన్నాళ్ళీ పరిస్థితి. రహదారుల నిర్మాణానికి ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులతో ఆ గ్రామాల్లో కనీస రహదారి సౌకర్యం కల్పించవచ్చు. కాని ఆ దిశగా అడుగులు పడే పరిస్థితి లేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైద్యం కోసం గిరిజన గ్రామాల నుండి డోలీమోతలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. చింతూరు మండలంలోని పంగొండ, నారాయణ పురం, పుంగుట్ట, దాంపెల్లిగొంపు, తెల్లవారి గొంపు గ్రామాలు ఏగ పంచాయితీ పరిధిలో ఉన్నాయి. ఆ గ్రామాలు దాటితే ఛత్తీస్‌గడ్ సరిహద్దు గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాలకు కనీస రహదారి సౌకర్యం కల్పించాలంటే చింతూరు మండలం సర్వేల నుండి లచ్చిగూడెం వరకు మెటల్ రోడ్డు ఉంది. అక్కడ నుండి వంకగూడెంలోని మిడియం గొంపు నుంచి పాలవాగును దాటుకొని తాత్కాలికంగా ఇసుక వంతెన ఏర్పాటు చేసుకొని ఆ గ్రామాలకు కనీస రహదారి సౌకర్యం కల్పించవచ్చు. వాహనాలు వెళ్ళే పరిస్థితి లేకున్నా కనీసం నడిచి వెళ్ళే మార్గం అయినా కల్పించాలని అన్నదే అక్కడి గ్రామస్తుల డిమాండ్. చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కావూరి చైతన్య ఆ మారుమూల గిరిజన పల్లెవాసుల కనీస అవసరాలు తీర్చుటకు కృషిచేయాలని కోరుతూ ప్రభాతవార్త చింతూరు నుంచి అందిస్తున్న ఈ కథనం.

## హక్కులను తెలియజేసేందుకు న్యాయ విజ్ఞాన సదస్సు : జిల్లా సివిల్ జడ్జి కె.ప్రకాష్‌బాబు

రాజవొమ్మంగి, ఆగస్టు 7, ప్రభాతవార్త



ప్రతీ ఒక్కరికి వారి హక్కులను తెలుసుకునేందుకు ఉచిత న్యాయ సహాయం పొందటానికి ఏర్పాటు చేసిన కార్యక్రమమే న్యాయ విజ్ఞాన సదస్సు అని జిల్లా న్యాయసేవా కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాష్‌బాబు అన్నారు. అమీనాబాద్ కాలనీలో సర్పంచ్ కించు వెంకటలక్ష్మి అధ్యక్షతన న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ప్రకాష్‌బాబు మాట్లాడుతూ ఆడపిల్లలను చిన్నప్పటి నుండే జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. ఆడపిల్లలకు రక్షణ కొన్ని చట్టాలు ఉన్నాయన్నారు. హిందూ వివాహ చట్టం, గిరిజన చట్టాలు, పీసాచట్టం, పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. అడ్వకేట్ కె.వి.వి. రమణ మాట్లాడుతూ బాల్యవివాహాలు చేయడం నేరమన్నారు. అటవీ హక్కుల చట్టం, గ్రామసభలపై సోషల్ వర్కర్ ఇ.గౌరీశంకర్ వివరించారు. న్యాయసదస్సు ఏర్పాటుపై సర్పంచ్ వెంకటలక్ష్మి జడ్జి ప్రకాష్‌బాబు, ఎస్ఐ అభినందనలు తెలిపారు. సర్పంచ్ కించు వెంకటలక్ష్మి, జడ్జి కె.ప్రకాష్‌బాబు, అడ్వకేట్ కె.వి.వి.రమణ, జెడ్పీటీసీ ఎస్ బి.రఘునాధరావు, సోషల్ వర్కర్ ఇ.గౌరీశంకర్, యస్ఐ హెడ్‌కానిస్టేబుల్ దుర్గారావు, న్యాయ సదస్సు ప్రతినిధులు గౌతమి, అనంతలక్ష్మి, స్థానిక పెద్దలు గంగిరెడ్డి బుజ్జి, కోటిలింగ వీరబాబు, వేదులూరి అర్జునుడు, నేశం నాగేశ్వరరావు, మొండెం రాజబాబు, ప్రజలు పాల్గొన్నారు.

## బొత్స గెలుపు మన అందరి బాధ్యత : అవంతి

భీమిలి, ఆగస్టు 7, ప్రభాతవార్త

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి చొరవతో ఉమ్మడి విశాఖ జిల్లా ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించిన నేపథ్యంలో బోయిపాలెం ఫంక్షన్ హాల్లో మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన వైయస్ఆర్సీపీ కార్పొరేటర్ వైయస్ఆర్సీపీ నాయకులతో ఎన్నికల విధి విధానాలపై సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసమావేశంలో ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్సీ అభ్యర్థి బొత్స సత్యనారాయణ మాజీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు మాజీ వ్యవసాయశాఖ మంత్రి విప్ ధర్మశ్రీ, విజయనగరం జిల్లా మాజీ యంపీ బెల్లాన చంద్రశేఖర్ హాజరయ్యారు. బొత్స నాయకులు కార్యకర్తలకి మధ్య వారధి లా పని చేసే మంచి మనసున్న నాయకుడు అని ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఏ రంగంలో అయినా నాయకులు ఓటములు అనివార్యం గెలుపోటముల మనకు మనపే రాబోయే విజయం అని దృష్టిలో పెట్టుకొని ఆగస్టు 30న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీరంతా ఓటేసి నన్ను గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం సభాధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఉమ్మడి విశాఖ జిల్లా ఎమ్మెల్సీ అభ్యర్థి మన అందరికి అత్యంత ఇష్టమైన బొత్స సత్యనారాయణని ఎంపిక చేయడం వైయస్ఆర్ పార్టీలో నూతన ఉత్తేజం తీసుకొని వచ్చిందని అని, ఉమ్మడి విశాఖ జిల్లాలో 841 ప్రజాప్రతినిధులు ఓట్లు ఉన్నాయని అందులో అధికంగా మన ప్రజాప్రతినిధులు ఉండటం కనుక మనమంతా ఎమ్మెల్సీ ఎలక్షన్ లను బాధ్యతగా తీసుకుని ఈ ఎన్నిక విజయం రాబోయే ఎన్నికల్లో విజయానికి పునాదిగా భావిస్తూ బొత్సా ని గెలిపించాలని, అధికార పక్షం ఎన్ని ప్రలోభాలు పెట్టినా మీరంతా వారి తాత్కాలిక తాయిలాలకు లోబడకుండా మన అభ్యర్థికి ఓటు వేసి వైయస్ఆర్ పార్టీ విలువలకు కట్టుబడి ఉండే పార్టీ అని బొత్స గెలుపు ద్వారా చూపాలని ఆయన గెలుపు తథ్యం అయినా మనమంతా ఎలాంటి అలసత్వం చూపకుండా అలాగే ఎంపీటీసీలు కార్పొరేటర్లు కూడా ఓటు వేసే విధంగా మన కూటమి ఉన్న ఆలోచన ఎవరిలోనూ రానీయకుండా ఈ దఫా బొత్స విజయం మన అందరి విజయం అంటూ అన్నారు. ఈసమావేశంలో జీవీఎంసీ డిప్ విప్ 6వ వార్డు కార్పొరేటర్ డా.ముత్తంశెట్టి లక్ష్మీ ప్రియాంక భీమిలి నియోజకవర్గం కార్పొరేటర్లు ఇంచార్జి ఎంపీటీసీలు వైయస్ఆర్సీపీ జెడ్పీటీసీలు సర్పంచ్‌లు ఆయా ఆయా పదవుల్లోఉన్న వారు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అపరిశుభ్రానికి నిలయంగా విశాఖ రైల్వేస్టేషన్..

జ్ఞానాపురం, ఆగస్టు 7, ప్రభాతవార్త

దేశంలో పది అభివృద్ధి చెందుతున్న నగరాల్లో విశాఖ పదో స్థానంలో ఉంది. ఐటి రంగంలో దూసుకుపోయేందుకు సిద్ధమవుతున్న విశాఖ రైల్వే ప్రయాణికులకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించలేకుంది. నిత్యం లక్షలాది మంది రైల్వేల ద్వారా ప్రయాణాలు సాగిస్తున్నారు. లక్షలాది మంది ప్రయాణికులు విశాఖ రైల్వే స్టేషన్ మక్కువ చూపిస్తారు. వేలాది రూపాయలు ఖర్చు చేస్తూ ప్రయాణాలు సాగిస్తున్న ప్రయాణికులకు సాధారణ వసతులు కూడా కల్పించలేని పరిస్థితిలో విశాఖ రైల్వే స్టేషన్ ఉంది. స్టేషన్‌లో పరిశుభ్రత, రైళ్లలో పరిశుభ్రత, నీరు నింపడం..... ఇలా ఒకటేమిటి ప్రయాణికులకు స్టేషన్ చాలా బాగుండాలని కోరుకునే వారు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది చెందుతున్నారు. ఆర్థిక రాజధానిగా రూపాంతరం చెందుతున్న విశాఖకు నిత్యం లక్షలాది మంది వస్తున్నారు. వారిలో మన రాష్ట్రం నుంచి కాకుండా ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి కూడా వస్తున్నారు. స్టేషన్‌లో ప్రయాణికులకు అభద్రతాభావం పెరిగే పరిస్థితి నెలకొంది. స్టేషన్ నుంచి బయటకు రాకుండానే ఆటోవాలాలు ప్రయాణికులను వెంబడించడం, ఇది చాలా జుగుప్సాకరంగా మారింది. ప్రయాణికులు ఆటో వద్దంటే వారిని అడ్డదే తిట్టిపోయడం... ఇలాంటి ఘటనలను అడ్డుకోవాల్సిన ప్రధాన అధికారులు ఆలా చూడటం లేదు. ఇలా స్టేషన్ ద్వారా ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. గత కొంతకాలంగా విశాఖ రైల్వేస్టేషన్ అపరిశుభ్రానికి ఆలవాలమవుతోంది. గతంలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చేవారు. ప్రస్తుతం విశాఖ రైల్వేస్టేషన్లో చెత్త పేరుకుపోయి కనిపిస్తున్నాయి. పట్టాలపై పేరుకు పోతున్న చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేయకపోవడంతో వాతావరణం చెడుతుంది. తెల్లారి జామున కాంటినెంట్ కొంత జరుగుతున్నా రోజంతా చెత్త గురించి పట్టించుకోవడం లేదు. పట్టాలపై భరించలేని దుర్వాసనలు వస్తున్నాయి. చెత్తను శుభ్రం చేయాల్సిన సిబ్బంది వారికి ఇష్టం వచ్చినప్పుడు వచ్చి శుభ్రపరుస్తున్నారు. భువనేశ్వర్ నుంచి జనరల్ మేనేజర్ వస్తున్నారంటే పరిశుభ్రత మెరుగు పడుతోంది. లేదంటే పట్టించుకుంటున్న నాధుడు లేరు. స్టేషన్ బయట వాతావరణం కూడా జుగుప్సాకరంగా మారింది. తినుబండారాలు కూడా ఎక్కువధరకు విక్రయిస్తున్నారు. తినుబండారాలు విక్రయ స్టాల్స్ వద్ద మేనేజ్మెంట్‌ను పాటించడం లేదు. స్టాల్స్ ద్వారా వచ్చే చెత్తను సరిగా వేయకుండా పడేస్తున్నారు. జ్ఞానాపురం వైపు అపరిశుభ్రత మరింత దారుణంగా మారింది. ఎనిమిదో నెంబర్ ప్లాట్‌ఫారం ద్వారా వేలాది మంది ప్రయాణాలు సాగిస్తున్నారు. అలాంటి ప్లాట్‌ఫారంపై ప్రయాణికులు నడిచేందుకు ఇబ్బందులు ఏర్పడేలా రైల్వే పార్సిల్ వాహనాలు అడ్డదిడ్డంగా పెడుతున్నారు. రైలు కదులుతున్న సమయాల్లో ప్రయాణికులకు పార్సిళ్ల వాహనాలు మరింత ఇబ్బందులు పెడుతున్నాయి. అవి తొలగించమని ప్రయాణికులు ప్రశ్నిస్తే సిబ్బంది రిపోర్టు చేసుకోమని చెబుతున్న నేపథ్యంలో ఎవరూ ఏమీ చేయలేని పరిస్థితిలో బాధపడుతున్నారు. స్టేషన్‌కు వచ్చే రైళ్లను శుభ్రపరచడం లేదు. రైలుకు ఉన్న కోచ్‌ల్లో కొన్నింటిలో నీటిని నింపడం, బాత్‌రూంలను శుభ్రం చేయడం లేదని ప్రయాణికులు చెబుతున్నారు.

**తాగునీరు అత్యంత దారుణం..**

ప్రయాణికులకు తాగునీటి కోసం స్టేషన్‌లో దిగితే పరిశుభ్రమైన నీరు పంపుల ద్వారా లభించడం లేదు. ఒకటో నెంబర్‌లో ఏర్పాటు చేసిన తాగునీటి పైపు లైన్లు తుప్పు పట్టి ఉన్నాయి. పైపులు ఏర్పాటు చేసిన జెనెస్ట్ నుంచి వేస్ట్ వాటర్ పోవడం లేదు. తాగునీటిని కూడా చిన్నారి పిల్లలు వస్తున్నట్లు ప్రయాణికులు చెబుతున్నారు. ఈ అవస్థ వదలక ప్రయాణికులు వాటర్ బోటిల్ కొనుగోలు చేస్తున్నట్లు చెబుతున్నారు. నీటి వ్యాపారం కోసం స్టేషన్‌లో తాగునీరు సక్రమంగా అందించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. అలాగే బాత్రూం వ్యవస్థ అత్యంత దారుణంగా మారింది. బాత్‌రూంలో దూరితే కంపు .... కంపు కొడుతున్నాయి. ఉదయాన్నే బాత్రూంలోకి వెళితే ముక్కు మూసుకుని వెళ్ళాల్సిందే. ఆతరువాత ఇక ముక్కులో కంపు భరించాలి.


**డిఆర్ఎం పర్యవేక్షణ చేయాలంటున్న ప్రయాణికులు..**

విశాఖ రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులకు అందుతున్న వసతులపై డిఆర్ఎం పర్యవేక్షణ చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. స్టేషన్‌లో పరిశుభ్రత, సాధారణ ప్రయాణికులకు కల్పించాల్సిన మౌలిక వసతులపై డిఆర్ఎం తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## జీవీఎంసీలో ఎన్డీయే కూటమి హవా...

**వైకాపాకు షాక్..... నిరసన తెలిపిన నాయకులు**

విశాఖపట్నం ఆగస్టు 7, ప్రభాతవార్త



జీవీఎంసీ స్థాయి సంఘం ఎన్నికల్లో వైకాపాకు గట్టి షాక్ తగిలింది. ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు జెండా ఎగురవేసింది. పది స్థానాలు కైవసం చేసుకొని ఘన విజయం సాధించారు. వైకాపా ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జ్ వైవీ సుబ్బారెడ్డి విశాఖలో మకాంవేసి పన్నిన వ్యూహాలేవి వర్కవుట్ అయ్యే ఫలితం లేకపోయింది.

**కూటమి నాయకుల సంబరాలు..**

స్థాయి సంఘం ఎన్నికల్లో జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన పది స్థానాలు టీడీపీ అభ్యర్థులు పోటీ పడ్డారు. ఈ విజయంతో కూటమి శ్రేణుల్లో సంబరాలు మిన్నంటాయి. జీవీఎంసీ కార్యాలయం బయట సంబరాలు చేసుకొని మిఠాయిలు తినిపించుకున్నారు.

**వైసిపి నాయకుల నిరసన..**

ఓటమి చవిచూసిన వైసిపి స్థాయి సంఘం ఎన్నికల్లో తమకు అన్యాయం జరిగిందని వైసీపీ కార్పొరేటర్లతో పాటు కార్యకర్తలు నిరసనకు దిగారు. ఈకరకూ కూటమి ప్రభుత్వం ఇచ్చి ఎవరు ఓటు వెయ్యాలో చెప్పారని మేయర్ సిగ్నల్ పంపారని వారు ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్యంలో సరికాదని ఎన్నికలు పెట్టకుండా పేర్లు వ్రాసి జీవోవిడుదల చేస్తే బాగుండేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఓటేసినటువంటి వారిని అడ్డుకుని చేసేందుకు ప్రయత్నించారు.

## ఎన్ఎస్‌టిఎల్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ప్రారంభం

విశాఖపట్నం ఆగస్టు 7, ప్రభాతవార్త

డీఆర్‌డీఓ సెంట్రల్ జోన్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ఎన్ఎస్‌టిఎల్ లో బుధవారం ప్రారంభమైంది. ఈ క్రీడలు రెండు రోజులపాటు నిర్వహించనున్నారు. విశిష్ట శాస్త్రవేత్త ఎన్‌ఎస్‌టిఎల్ డైరెక్టర్ జనరల్ (నేవల్ సిస్టమ్స్ అండ్ మెటీరియల్స్) డాక్టర్ వై.శ్రీనివాసరావు టోర్నమెంట్‌ను గౌరవ అతిథి అబ్రహం వరుగీస్, అత్యుత్తమ శాస్త్రవేత్త అండ్ డైరెక్టర్ ఎన్‌ఎస్‌టిఎల్ సమక్షంలో అధికారికంగా ప్రారంభించారు. టీమ్ ఛాంపియన్‌షిప్, పురుషుల సింగిల్స్ అండ్ డబుల్స్‌తో కూడిన ఈ మూడు రోజులలో కమ్ నాకౌట్ టోర్నమెంట్‌లో 08 జట్లు లో మొత్తం 120 మంది ఆటగాళ్లు పాల్గొంటారు.



## ప్రేమ సమాజం వృద్ధాశ్రమంలో డా.కుప్పిలి సురేష్‌బాబు జన్మదిన వేడుకలు

మధురవాడ, ఆగస్టు 7, ప్రభాతవార్త

సామాజిక ప్రజా వైద్యులు డా.కుప్పిలి సురేష్‌బాబు దిపిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా కన్వీనర్ డాడాగార్డెన్స్‌లో గల ప్రేమ సమాజంవృద్ధాశ్రమంలో వయోవృద్ధులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో వృద్ధులకు, ఇతరులకు తన వైద్య సేవాలను అన్నివేళలా అందుబాటులో ఉంటాయని రాబోయే కాలంలో కూడా తన వైద్య సేవలు ఇలాగే కొనసాగిస్తానని తెలిపారు. వైద్య సేవలు చేసేందుకు అవకాశం ఇచ్చిన వయోవృద్ధులకు ఎంతో రుణపడి ఉంటానని అన్నారు. అక్కడి వృద్ధులు తనపై చూపించిన ప్రేమాభిమానాలు జీవితంలో మరువలేని అన్నారు. డా.సురేష్ మాట్లాడుతూ వైద్యరంగంలో ఇంతటి ఉన్నత ప్రగతికి తన తల్లిదండ్రులే ముఖ్య కారకులని తెలిపారు.



## తుపాకీ సంస్కృతి మానవ మనుగడకు వినాశనం

జగదాంబ, ఆగస్టు 7, ప్రభాతవార్త

తుపాకీ సంస్కృతి అంశంపై ఫౌండేషన్ ఫర్ పీస్ అండ్ హార్మోనీ ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ రిలీజియస్ ఫ్రీడమ్ సంస్థలు డా.లంకపల్లి బుల్లయ్య కళాశాలలో గల గాంధీసెంటర్ హాల్లో నిర్వహించారు. సంస్థ చైర్మన్ నరవప్రకాశరావు సభాధ్యక్షతవహించారు. తొలుత గాంధీ చిత్రపటాఇకి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సర్వమత రపార్థన నిర్వహించారు. వక్తలుగా ఆచార్య బాలమోహన్‌దాస్, ఆచార్య కె.రవి, ఆచార్య పద్దయ్య, డాక్టర్ కెవిఎస్ఎం మూర్తి తదితరులు పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ వ్యాప్తంగా ముఖ్యంగా సిద్దన్న పాత్ర పోషిస్తున్న అమెరికాలో ఈ సంస్కృతి పెరుగుతూనే ఉందన్నారు. ఇది మానవ మనుగడకు వినాశకారి అవుతోందని ఆవేదన వ్యక్తం చేసారు. ఇటీవల ట్రంప్‌పై జరిగిన తుపాకీ కాల్పులు అందరూ ఖండించాలని అన్నారు. బ్రహ్మకుమారి రమక్క, మహమ్మద్ మున్నార్, బి.చిన్నారావు, హుస్సేన్, చాట్లబాబురావురెడ్డి, జోగారావు తదితరులు పాల్గొన్నారు.



## 9న డా.విఎస్ కృష్ణ కాలేజీలో జాబ్ మేళా

విశాఖపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త

స్థానిక డాక్టర్ విఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల నందు ఆగస్టు 9న ప్రముఖ ఐటీ కంపెనీ జెన్‌పేక్ట్ జాబ్ డ్రైవ్‌నో జవహర్ నాలెడ్జ్ సెంటర్, మ్యాజిక్ బస్సు సంయుక్త ఆద్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్ను కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.జయ ఆవిష్కరించారు. క్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ రవిబాబు, ఎక్కడమిక్ కోఆర్డినేటర్ డా.డి శ్రావణ్‌కుమార్, జేకేసి కోఆర్డినేటర్ డా.శ్రీనివాసరావు, మ్యాజిక్ బస్సు ప్లేస్మెంట్ కోఆర్డినేటర్ రాజు పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం పరచుకోవాలని జాబును పొందాలని కోరారు.

## కన్యకాపరమేశ్వరి ఆలయంలో శ్రావణమాస పూజలు



జగదాంబ, ఆగస్టు 7, ప్రభాతవార్త

వన్‌టౌన్ కురుపాం మార్కెట్ ప్రాంతంలో గల శ్రీకన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శ్రావణమాసం పురస్కరించుకుని ఈనెల 5 నుంచి సెప్టెంబర్ 3వ తేదీ వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఆలయ సంఘ అధ్యక్షులు ఆరిశెట్టి దినకర్, కార్య దర్శి పెనుగొండ కామరాజు తెలిపారు. శ్రావణమాసంలో వచ్చే నాలుగు శుక్రవారాల్లో అమ్మవారి మూల విరాట్ కు ప్రాత:కాల ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు, మహిళలచే వివిధ అమ్మవార్ల స్తోత్రపారాయణాలు తదితర పూజలు నిర్వహిస్తున్నట్టు శ్రావణమాస ఉత్సవ కార్యక్రమం నిర్వహణ కమిటీ అధ్యక్షురాలు కొల్లూరు వెంకటనాగసుజాత తెలిపారు. దేవస్థాన సంఘం అధ్యక్షులు, ట్రెజరర్ దోమా వెంకట బాలాజీ కుమార్, కొల్లూరురాము, ఉత్సవ కమిటి ఉపసంఘం ఉపాధ్యక్షురాలు కొల్లూరు విశాల, దేవాలయ ఆస్థానాచార్యులు, ఆర్‌బిబి కుమార్‌శర్మ, కట్టమూరి ప్రసన్న పాల్గొన్నారు. మహిళలంతా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## విశాఖ అభివృద్ధికి సీఎం చంద్రబాబు కృషి

విశాఖపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త

జీవిఎంసీ స్థాయి సంఘం ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించడం పట్ల భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సంతోషం వ్యక్తం చేశారు. సభ్యులుగా ఎన్నికైనా పివి నరసింహం బల్ల శ్రీను బుధవారం గంటా శాలువా కప్పి అభినందించారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యులు కావడానికి కార్పొరేటర్లు అందరూ కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించారని పేర్కొన్నారు. విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు పయనిస్తున్న కూటమి ప్రభుత్వానికి అండగా నిలబడడానికి అందరూ ముందుకు వస్తున్నారని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. విశాఖ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూట్ మ్యాప్ తయారు చేశారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కోరాడ రాజబాబు చిక్కాల విజయ్‌బాబు, బీజేపీ భీమిలి ఇంచార్జి కె.రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.



## కొలెస్ట్రాల్ తగ్గడంలో స్టాటిన్స్ పాత్ర కీలకం

విశాఖపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త

కొలెస్ట్రాల్ తగ్గడంలో స్టాటిన్స్ పాత్ర కీలకం అని ముఖ్యంగా ఎక్కువ కొలెస్ట్రాల్ ఉన్న వారిలో గుండె జబ్బులను తగ్గించడంలో ఉపయోగపడతాయిని హైదరాబాద్‌లోని డా.రెడ్డీస్ ఇనిస్టి ట్యూట్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ ప్రధాన శాస్త్రవేత్త డా.పరిమళ్ మిశ్ర పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం స్కూల్ ఆఫ్ ఫార్మశీలో బుధవారం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ లాలేయం ఉత్పత్తి చేసే కొలెస్ట్రాల్ మొత్తాన్ని తగ్గించడానికి సహాయ పడతాయని అలాగే రెండవసారి గుండెపోటు రాకుండా నిరోధిస్తాయని ఆయన పేర్కొన్నారు. అయితే స్టాటిన్స్ వంటి ముందులు కొలెస్ట్రాల్ తగ్గించడంలో ఎంత ముందుంటాయో శరీరంపై వాటి ప్రభావం కూడా అంతగా ఉంటుందన్నారు. ముఖ్యంగా కండరాల నొప్పి, కాలేయ సమస్యలు తలెత్తుతాయన్నారు. స్టాటిన్స్‌ను హటాత్తుగా ఆపేయకుండా వ్యాయామం ద్వారా కొలెస్ట్రాల్‌ను తగ్గించుకునే ప్రయత్నం చేయాలని తరువాత వైద్యుల సలహ తీసుకోవాలని సూచించారు. స్కూల్ ఫార్మశీ డీన్ ప్రొఫెసర్ జగత్తరణ్‌దాస్ అధ్యక్షత వహించగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.రాజా పాల్గొన్నారు.



## 35వ వార్డులో చెత్త, కాలువలు పరిశుభ్రత

అల్లిపురం, ఆగస్టు 7, ప్రభాతవార్త

దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆదేశాల మేరకు 35వ వార్డులో ఇన్చార్జ్ కోసూరు శ్రీనివాసరావు ఆద్వర్యంలో 35వ వార్డులో గల అన్ని ప్రాంతాల్లో కూడా చెత్త పేరుకుపోయిన కాలువలు అన్నింటిలోనూ కూడా చెత్తను యుద్ధప్రతిపదికన తీసివేసి పరిశుభ్రత పాటించడం జరిగింది. ప్రొక్లెయినర్ల సహాయంతో అనేక కాలువల్లో పూడికతీత విజయవంతంగా జరిగింది. కాలువల్లోను చెత్తను పూర్తిగా తీసి వేయడం జరిగింది. ఈకార్యక్రమంలో 35వ వార్డు జనసేన అధ్యక్షుడు లంక త్రినాధ్ ఆర్టీవో శ్రీను, కె.రఘు, హెచ్ బొగ్గు శ్యామ్, రమణ, ఆనందరావు, అరుణ, నగేష్, పాల్గొన్నారు.




## అగనంపూడిలో ఘనంగా జరిగిన జాతీయ చేనేత దినోత్సవం

అగనంపూడి, ఆగస్టు 7, ప్రభాతవార్త

అగనంపూడి పెదమడక గ్రామంలో శ్రీపద్మ మార్కండేయ సేవా సంఘం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పద్మశాలీల ఆరాధ్య దైవం భావనాఋషి పద్మావతి చిత్రపటానికి ముఖ్య అతిథి ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ సంఘం పెద్దలు జ్యోతి ప్రజ్వలన చేశారు. బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ పోగును వస్త్రంగా మలిచి మనిషి మానాన్ని కాపాడే కులవృత్తి చేనేత వృత్తి చేనేత వస్త్రాలను దరిద్దాం నేతన్నకు అండగా ఉందాం అని అన్నారు. ఈరోజు నా ప్రధానమంత్రి మన రాష్ట్ర ముఖ్యమంత్రి చేనేత వృత్తి దారులకు పెద్దపీట వేశారు. సంఘం ప్రతినిధులు గందోలి నర్సింగరావు, గుదే రాజు, గుదే మణికంఠ ప్రసాద్, పచ్చిరి ప్రభావతి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రహదారిపై ప్రవహిస్తున్న మురుగునీరు .. పట్టించుకోని అధికారులు



ఆరిలోవ, ఆగస్టు 7, ప్రభాతవార్త

స్థానిక 12వ వార్డు పరిధిలోగల సూర్యతేజనగర్ నుండి ఆరిలోవ వైపుగా వెళ్లే రహదారిలో గత కొన్ని రోజులుగా మురుగునీరు రహదారిపైకి ప్రవహి స్తుండడంతో పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజులు గడుస్తున్న మురుగునీరు సమస్య జీవీయంసీ అధికారులు పరిష్కరించక పోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మురుగునీటి వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి ప్రధాన రహదారిపైకి మురుగునీరు నిల్వ అవ్వడంతో స్థానికులు ఇబ్బందులకు గురవడమేకాకుండా, తీవ్ర దర్గంధం వ్యాపించడంతో చుట్టు ప్రక్కల నివాసితులు రోగాన బారిన పడుతున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## కోరమాండల్ ఇంటర్నేషనల్ ఎండి సీఈఓగా ఎస్.శంకర సుబ్రమణియన్

విశాఖపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త

కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ డైరెక్టర్ల బోర్డు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సీఈఓగా న్యూట్రియంట్ బిజినెస్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.శంకర సుబ్రమ ణియన్‌ను నియమించినట్లు వెల్లడించింది. ఈ నియామకం ఆగస్టు 7నుంచి అమలులోకి వచ్చింది. శంకర సుబ్రమణియన్ అపారమైన అనుభవాన్ని కలిగి ఉన్నారని సమస్త ప్రకటించింది చీఫ్ ఫైనాన్సియల్ ఆఫీసర్ బిజినెస్ హెడ్‌గా ఆయన నిరూపితమైన ట్రాక్ రికార్డును కలిగి ఉన్నారన్నారు. 2009లో ఆమర హార్వర్డ్ బిజి నెస్ స్కూల్‌లో అడ్వాన్స్‌డ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్ పూర్తి చేశారు. న్యూట్రియంట్ విభాగంలో బిజినెస్ హెడ్‌గా ఉన్న ఆయన పదవీకాలంలో పరిశ్రమలో తనస్థానాన్ని కోరమాండల్ సుస్థిరం చేసుకుంది. లాభాయకంగా అభివృద్ధిచెందింది. నానో టెక్నాలజీ డ్రోన్ స్ప్రేయింగ్ సేవలతో పాటు మైనింగర్ కార్యకలాపాల్లోకి కూడా ప్రవేశించడం ద్వారా కొత్త ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియోలలోకి విస్తరించింది. కొన్ని అనుబంధ సంస్థల బోర్డులలో కూడా ఆయన తన సేవలను అందించారు. ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ట్యూనీషియా ఇండియా ట్యునీషియా ఇండియన్ ఫెర్టిలేజర్ ఎస్ఏట్యునీషియా దక్షిణాఫ్రికాలోని ఫోస్కోర్ లిమిటెడ్‌తో పనిచేశారు.

## ఎంబ్రేయర్ విమానాలను ప్రారంభించనున్న స్కూట్

ఆరిలోవ, ఆగస్టు 7, ప్రభాతవార్త

సింగపూర్ ఎయిర్‌లైన్స్ తక్కువ -ధర అనుబంధ సంస్థ అయిన స్కూట్ తన మూడవ, నాల్గవ ఎంబ్రేయర్ ఈ 190-ఈ2 విమానాలను సెప్టెంబరు అక్టోబర్ 2024లో సింగపూర్‌లో అందుకోనున్నట్లు ప్రకటించింది. మూడవ విమానానికి జలాన్-జలాన్ అని పేరు పెట్టగా, నాల్గవ విమానానికి ట్రావెల్ కాకీ అని పేరు పెట్టారు. కొత్త విమానం చేరికతో, ఇండోనేషి యాలోని కెర్టాజటి, మలేషి యాలోని మలక్కా అనే రెండు కొత్త ఆగ్నేయాసియా గమ్యస్థానాలకు స్కూట్ విమాన సేవలను ప్రారంభించనుంది. కెర్టాజటికి విమానాలు 28 సెప్టెంబర్‌న, వారానికి రెండు సార్లు ఫ్రీక్వెన్సీతో ప్రారంభమవుతాయి. మలక్కాకు 23 అక్టోబర్ నుండి వారానికి ఐదుసార్లు సేవలు అందించబడతాయి.

## ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

**-ఉమ్మడి జిల్లాల ఏఆర్వో లను ఆదేశించిన ఆర్వో జేసీ కె.మయూర్ అశోక్**

విశాఖపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త

స్థానిక సంస్థల కోటాలో ఈనెల 30వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నిర్వహణకు సంబంధించి పటిష్ట ఏర్పాట్లు చేయాలని శాంతిభద్రతల సమస్య రాకుండా అప్రమత్తంగా వ్యహరించాలని ఉమ్మడి జిల్లా ఏఆర్వోలను పోలీసు అధికారులను ఉమ్మడి జిల్లాల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. ఎమ్మెల్సీ ఉపఎన్నిక నేపథ్యంలో ఉమ్మడి జిల్లాల అధికారులతో బుధవారం ఉదయం తన ఛాంబర్లో జేసీ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈనెల 30న ఉప ఎన్నిక జరగనున్న క్రమంలో తీసుకోవాల్సిన చర్యలు గురించి అధికారులకు దిశనిర్ధేశం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరించి ఎన్నికను ప్రశాంతంగా జరిగేలా చూడాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాల గుర్తింపు జాబితా రూపకల్పన బ్యాలెట్ పేపరు తయారీ గుర్తుల కేటాయింపు తదితర అంశాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. సాంకేతికపరమైన విషయాల్లో ఆచితూచి వ్యవహరించాలని సూచించారు. అనుమతుల జారీకి సంబందించి సింగిల్ విండో విధానం అమలు చేయాలని పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని దృష్టిలో ఉంచుకుని అన్ని కార్యకలాపాలు నిర్వహించాలని హితవు పలికారు. ఉమ్మడి జిల్లాల నుంచి సమావేశానికి హాజరైన ఏఆర్వోలు పోలీసు అధికారులు అక్కడి పరిస్థితులను రిటర్నింగ్ అధికారికి వివరించారు. వారు చేపడుతున్న చర్యల గురించి తెలిపారు. విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల ఏఆర్వోలు, కె.మోహన్ కుమార్, కె పద్మావతి, వై శ్రీనివాసరావు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులను అన్ని విధాల ఆదుకుంటాం : జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

నక్కపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త

చేనేత వస్త్రాలు ధారణ దేహానికి ఆరోగ్యాన్ని సమకూర్చుతాయని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. సోమవారం పాయకరావుపేట చేనేత సహకార సంఘం భవనం నందు ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల ప్రదర్శనను ఆమె సందర్శించారు. కలెక్టర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో భాగంగా 1905 సంవత్సరంలో విదేశీ వస్త్రాలనను బహిష్కరిస్తూ స్వదేశీ వస్త్రాలను ప్రోత్సహించే ఉద్దేశంతో స్వదేశీ ఉద్యమం నిర్వహించబడిందని ఆ సందర్భాన్ని పురస్కరించు 2015 సంవత్సరం నుంచి ప్రధాన మంత్రి ప్రతి సంవత్సరం ఆగస్టు 7న జాతీయ చేనేత కార్మికుల సంక్షేమానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. సం ఘంలోని సీనియర్ చేనేత కార్మికులను సత్కరించారు. ఆప్కో సహాయ సంచాలకులు ఆర్‌వి మురళీకృష్ణ మాట్లాడుతూ దేశంలో ప్రాచీన కాలం నుంచి చేనేత వస్త్రాలు తయారవుతున్నాయన్నారు. చేనేత కళాకారులు వస్త్రాల నేతలో అనేక రికార్డులను కూడా నెల కొల్పడం జరిగిందన్నారు. చేనేత అభివృద్ధి అధికారి రమణమ్మ, మండల రెవెన్యూ అధికారి మండ ప్రజా పరిషత్ అధికారి పాల్గొన్నారు.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 9(1)తో చదువుకోవలసిన రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు,

తేది: 02-08-2024

ఋణగ్రహీత'ల చిరునామా: 1. శ్రీ మోపాద రాములు నాయుడు, (లేటు కోలా సత్యవతి గారి భర్త మరియు బేబి కోలా భవిష్య యొక్క సహజ సంరక్షకుడు), డి.నెం. 1-75, వలందపేట, తాళ్ళవలస, భీమునిపట్నం, తగరపువలస, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 531162. 2. శ్రీమతి జి. దుర్గ, (బేబి కోలా భవిష్య యొక్క సంరక్షకురాలు), ఫ్లాట్ నెం. 202, సమీప డి.నెం. 8-44-2, ఎస్.నెం. 29/11, వార్డు నెం. 8, బ్లాక్ నెం. 44, రాయల్ అబోడ్స్ అపార్ట్‌మెంట్, తగరపువలస గ్రామం, భీమునిపట్నం, విశాఖపట్నం.

హామీదారు : శ్రీమతి జి. దుర్గ, (బేబి కోలా భవిష్య యొక్క సంరక్షకురాలు), ఫ్లాట్ నెం. 202, సమీప డి.నెం. 8-44-2, ఎస్.నెం. 29/11, వార్డు నెం. 8, బ్లాక్ నెం. 44, రాయల్ అబోడ్స్ అపార్ట్‌మెంట్, తగరపువలస గ్రామం, భీమునిపట్నం, విశాఖపట్నం.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది. 11-08-2023న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది. 02-05-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ. 23,11,880/- (అక్షరాల ఇరవై మూడు లక్షల పదకొండు వేల ఎనిమిది వందల ఎనభై రూపాయలు మాత్రమే) + తేది. 03.05.2023 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది. 18.10.2023న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది. 22-10-2023న (వార్త : విశాఖపట్నం ఎడిషన్ (తెలుగు) మరియు టైమ్స్ ఆఫ్ ఇండియా: విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది. 11-08-2023న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

విశాఖపట్నం జిల్లా మరియు భీమునిపట్నం సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, భీమునిపట్నం మున్సిపాలిటీ & మండలం, తగరపువలస గ్రామం, ఎస్.నెం. 29/11 లోని 4606 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 3224.20 చ॥గ॥లలో 46.34 చ॥గ॥లు లేదా 38.746 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటాతో గల "రాయల్ అబోడ్స్" మొదటి అంతస్తు నందు 1120 చ॥అ॥ల (కామన్ ఏరియాలతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల ఫ్లాట్ నెం. 202 ఆస్తి లేటు కోలా సత్యవతి గారి పేరున కలదు. (రిజిస్టర్డు సేల్ డీడ్ నెం. 794/2017, తేది. 22.02.2017 ప్రకారం) ఆస్తి హద్దులు: తూర్పు: 30 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : అమ్మకందారు నెం. 1 నుండి 7కు చెందిన భూమి, పడమర: ఇతరులకు చెందిన భూమి, ఉత్తరం : అమ్మకందారు నెం. 1 నుండి 7కు చెందిన భూమి. మొదటి అంతస్తు నందు గల ఫ్లాట్ నెం. 202 హద్దులు: తూర్పు: ఖాళీ ప్రదేశం, దక్షిణం : ఖాళీ ప్రదేశం & లిఫ్ట్, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : ఖాళీ ప్రదేశం.

తేది: 07-08-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ బి. వరప్రసాద్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. 77028 77188, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 98660 27578

**ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 6(2), 8(6)కు నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము) SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు " అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు): మెస్సర్స్ అస్త్ర ఇంట్రాక్టివ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, రిజిస్టర్డ్ చిరునామా: ఫ్లాట్ నెం. 201, శ్రీనివాస టవర్స్, రామ్‌నగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530003, కమ్యూనికేషన్ చిరునామా: మూడవ అంతస్తు, 16-11/20/7/హెచ్/2ఎ, వైష్ణవి కాంప్లెక్స్, డామినోస్ పిజ్జా పైన, మూసరమ్‌బాగ్ మెట్రో స్టేషన్ దగ్గర, సలీం నగర్, మలక్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500036. హామీదారులు: 1) శ్రీ అబ్బిరెడ్డి నాగ సుబ్రమణ్య వెంకట నరసింహ రావు, తండ్రి: రామదాసు (మేనేజింగ్ డైరెక్టర్ మరియు పర్సనల్ హామీదారు/తనఖాదారు), ఫ్లాట్ నెం. 201, శ్రీనివాస టవర్స్, రామ్‌నగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530003. 2) శ్రీ లగుడు శ్రీను (డైరెక్టర్ మరియు పర్సనల్ హామీదారు), ఫిజిక్స్ టీచర్, కేరాఫ్: సెంట్ జోసఫ్ హైస్కూల్, అరకు ఆర్‌యస్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-531151. 3) శ్రీ అబ్బిరెడ్డి శ్రీ విజయ గణపతి మల్లిఖార్జున స్వామి, తండ్రి: రామదాసు (పర్సనల్ హామీదారు / తనఖాదారు), డి.నెం. 9-2-12/2, వెస్త వారి అగ్రహారం, వెంకటేశ్వర గుడి దగ్గర, అమలాపురం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533201. 4) శ్రీ కిస్టపతి విక్రమ్ రెడ్డి (పర్సనల్ హామీదారు), డి.నెం. 2-41/ఎ, రెడ్డి కాలనీ, అప్పిరెడ్డిపల్లి, దేవరుప్పల మండలం, వరంగల్ జిల్లా, తెలంగాణ-506303. డిమాండ్ నోటీసు తేది: 18-04-2022

బకాయి మొత్తం: తేది. 28-02-2022 నాటికి రూ. 2,05,71,753.36 పై. + తేది. 01-03-2022 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (తదుపరి జమలు ఉన్నచో మినహాయించబడును).

**షెడ్యూల్ ఆస్తుల వివరములు :**

1) రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం. 2061/2009, తేది. 13.05.2009 ప్రకారం, అమలాపురం యస్‌ఆర్‌ఓ (ఒరిజినల్), 2) రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం. 2062/2009, తేది. 13.05.2009 ప్రకారం, అమలాపురం యస్‌ఆర్‌ఓ (ఒరిజినల్), 3) రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం. 6233/2012, తేది. 16.10.2012 ప్రకారం, అమలాపురం యస్‌ఆర్‌ఓ (ఒరిజినల్). 4) రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం. 8066/2019, తేది. 21.12.2019 ప్రకారం, అమలాపురం యస్‌ఆర్‌ఓ (ఒరిజినల్), 5) రిజిష్టర్డ్ మెమరాండమ్ ఆఫ్ డిపాజిట్ టైటిల్ డీడ్స్ నెం. 3600/2020, తేది:27-07-2020 అమలాపురం యస్‌ఆర్‌ఓ (ఒరిజినల్), 6) రిజిష్టర్డ్ పార్టీషన్ డీడ్ నెం. 3300/2007 (తేది:23-07-2007) యస్‌ఆర్‌ఓ అమలాపురం ప్రకారం (ఒరిజినల్).

ఐటమ్ నెం-ఎ: తూర్పు గోదావరి జిల్లా, అమలాపురం, కామనగరువు గ్రామం, సమీప డోర్.నెం. 5-194, సర్వే నెం. 809/2లోని పడమరవైపు 169.40 చ॥గ॥ల భూమి అబ్బిరెడ్డి శ్రీ విజయ గణపతి మల్లిఖార్జున వెంకట స్వామి, తండ్రి: లేటు ఎ.రామదాసు గారి పేరున కలదు. హద్దులు: తూర్పు: చప్పిడి సత్యనారాయణ మూర్తి గారి భూమి-72', దక్షిణం: 20 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి-19'6", పడమర: అబ్బిరెడ్డి శ్రీ విజయ గణపతి మల్లికార్జున వెంకట స్వామి గారి స్థలం పైన తెలిపిన సేల్ డీడ్ నెం. 8066/2019 లోనిది-77', ఉత్తరం: శ్రీ చెన్న మల్లేశ్వరస్వామి వారి భూమి-21'.6".

ఐటమ్ నెం-బి: తూర్పు గోదావరి జిల్లా, అమలాపురం, కామనగరువు గ్రామం, సమీప డోర్.నెం. 5-194, సర్వే నెం. 809/2లోని తూర్పు వైపు 169.40 చ॥గ॥ల భూమి అబ్బిరెడ్డి శ్రీ విజయ గణపతి మల్లిఖార్జున వెంకట స్వామి, తండ్రి: లేటు ఎ.రామదాసు గారి పేరున కలదు. హద్దులు: తూర్పు: అబ్బిరెడ్డి శ్రీ విజయ గణపతి మల్లికార్జున వెంకట స్వామి గారి స్థలం పైన తెలిపినది-77', దక్షిణం: 20 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి-19', పడమర: అబ్బిరెడ్డి నాగ సుబ్రమణ్య వెంకట నరసింహ రావు గారి స్థలం-83', ఉత్తరం: శ్రీ చెన్న మల్లేశ్వరస్వామి వారి భూమి-19'.6".

| రిజర్వు ధర : రూ. 35,00,000/- | ధరావత్తు : రూ. 3,50,000/- | బిడ్ పెంపుదల : రూ. 10,000/- |
|---|---|---|

ఆస్తి నెం-2: 1) రిజిష్టర్డ్ పార్టీషియన్ డీడ్ నెం. 3300/2007, తేది. 23.07.2007 ప్రకారం, అమలాపురం యస్‌ఆర్‌ఓ (ఒరిజినల్):

ఐటమ్ నెం-ఎ: తూర్పు గోదావరి జిల్లా, అమలాపురం, కామనగరువు గ్రామం, సమీప డోర్.నెం. 5-194, సర్వే నెం. 809/2లోని తూర్పు వైపు 169.40 చ॥గ॥ల భూమి అబ్బిరెడ్డి నాగ సుబ్రమణ్య వెంకట నరసింహ రావు, తండ్రి: లేటు ఎ.రామదాసు గారి పేరున కలదు. హద్దులు: తూర్పు: అబ్బిరెడ్డి రవి గారి స్థలం, దక్షిణం: పితాని అప్పన్న గారి స్థలం, పడమర: అబ్బిరెడ్డి రామదాసు గారి స్థలం, ఉత్తరం: 20 అ॥ల వెడల్పు ఉమ్మడిదారి.

ఐటమ్ నెం-బి: తూర్పు గోదావరి జిల్లా, అమలాపురం, కామనగరువు గ్రామం, సమీప డోర్.నెం. 5-194, సర్వే నెం. 809/2లోని పడమర వైపు 169.40 చ॥గ॥ల భూమి అబ్బిరెడ్డి నాగ సుబ్రమణ్య వెంకట నరసింహ రావు, తండ్రి: లేటు ఎ.రామదాసు గారి పేరున కలదు. హద్దులు: తూర్పు: అబ్బిరెడ్డి శ్రీ విజయ గణపతి మల్లికార్జున వెంకట స్వామి గారి స్థలం, దక్షిణం: 20 అ॥ల వెడల్పు ఉమ్మడిదారి, పడమర: అబ్బిరెడ్డి యేసుబాబు గారి స్థలం, ఉత్తరం: శ్రీ చెన్న మల్లేశ్వరస్వామి వారి భూమి.

| రిజర్వు ధర : రూ. 35,00,000/- | ధరావత్తు : రూ. 3,50,000/- | బిడ్ పెంపుదల : రూ. 10,000/- |
|---|---|---|

ఇ-వేలం తేదీ : 11-09-2024 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:08-08-2024 నుండి 10-09-2024 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

**ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు**

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s PSB Alliance ఇ-వేలం పోర్టల్ : https://ebkray.in/eauction-psb/bidder-registration & https://www.ebkray.in & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.ebkray@psballaince.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance's నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance's బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.

తేది: 07-08-2024, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
గురువారం, 8 ఆగస్టు, 2024




విశాఖ అభివృద్ధికి ...

# సీఎం చంద్రబాబు కృషి

- దానికి ఎప్పుడో రూట్ మ్యాప్ తయారు చేశారు
- జివిఎంసి స్థాయి సంఘ ఎన్నికల్లో కూటమి విజయంపై భీమిలి ఎమ్మెల్యే, మాజీమంత్రి గంటా శ్రీనివాస్ హర్షం

6లో

- జివిఎంసి స్థాయి సంఘ ఎన్నికల్లో...
- 10 మంది కూటమి నుంచి గెలుపు
- ఫలించిన క్యాంపు రాజకీయాలు
- వాగ్వాదం నడుమ ముగిసిన స్టాండింగ్ కమిటీ ఎన్నికలు
- బలం ఉండి చేజారిపోయిన వైసిపి స్థాయి




# కూటమి జయకేతనం

విశాఖపట్నం - ప్రభాతవార్త

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొ రేషన్ స్థాయి సంఘం ఎన్నికల్లో టీడీపీజనసేన బీజేపీ కూటమి జయకేతనాన్ని ఎగుర వేసింది. 10 స్థానాలకు 10 స్థానాలను కూటమి గెలుచుకోవడంతో సభ్యుల పరంగా ఎక్కువ సంఖ్య ఉండి వైకాపా తలొగ్గింది. కూటమి గెలుపు అందలం ఎక్కింది. బుధవారం జీవీఎంసీలో జరిగిన స్థాయి సంఘం ఎన్నికల్లో కూటమికి సభ్యులు మొగ్గు చూపి ఓట్లన్ని కూమి సభ్యుకే వేయడం విశేషం. పలు మాటల యుద్ధాలు ఆరోపణలు, - మిగతా 9 లో





- భారీ బందోబస్తు నడుమ సభ్యుల కోలాహలం మధ్య విజేతలను ప్రకటించిన జివిఎంసి కమిషనర్ సంపత్ కుమార్

తెలుగు ఎంపిలకు ..

# ఢిల్లీలో సన్మానం



విశాఖపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త

దేశ రాజధాని న్యూఢిల్లీలో 1935లో స్థాపితమైన ఆంధ్ర అసోసియేషన్ బుధవారం తెలుగు రాష్ట్రాల ఎంపీలను ఘనంగా సన్మానించింది. ప్రఖ్యాత స్వాతంత్ర్య సమరయోధులు ఎన్ జి రంగా , కాశీనాధుని నాగేశ్వరరావు, వివిగిరి వంటి తెలుగు ప్రముఖులు స్థాపించిన ఆంధ్రా అసోసియేషన్ కు తదనంతర కాలంలో ఎర్రంనాయుడు, డాక్టర్ ఎమ్‌వివి ఎస్ మూర్తి వంటి వారు ప్రోత్సహించారని నిర్వాహకులు తెలిపారు. న్యూఢిల్లీలోని వివిధ కేంద్ర ప్రభుత్వ సర్వీసులలో పనిచేస్తున్న వారు విభిన్న రంగాలోని తెలుగువారు ఒకే వేదికపైకి వచ్చి సహకరించుకోవడం అభినందనీయమని ఈసందర్భంగా విశాఖ ఎంపీ ఎం. శ్రీభరత్ పేర్కొన్నారు. అసోసియేషన్ సభ్యులు కోరిన విధంగా సహకరిస్తామన్నారు.



గంభీరంలోని వెలసిన శ్రీ శరణ్య వెంకటేశ్వర స్వామి ఆలయంలో అండాళ్ (శ్రీ గోదా అమ్మవారికి) తిరు నక్షత్రం సందర్భంగా లోక కల్యాణార్థం బుధవారం పంచామృతాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం అష్టోత్తర స్వర్ణ పుష్పార్చన గావించారు. భక్తులు, తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు. - విశాఖపట్నం, ప్రభాతవార్త

# ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు



6లో

- ఉమ్మడి జిల్లాల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్
- ఉమ్మడి జిల్లాల అధికారులతో జెసి ఛాంబర్లో ప్రత్యేక సమావేశం

చేనేత కార్మికులను అన్నివిధాలా..

# ఆదుకుంటాం

- అనకాపల్లి కలెక్టర్ విజయకృష్ణన్
- పాయకరావుపేటలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్రప్రదర్శన సందర్శన
- పలువురి చేనేత కార్మికులకు సత్కారాలు



6లో



6లో

బొత్స గెలుపు..

# మనందరి బాధ్యత

- భీమిలి మాజీ ఎమ్మెల్యే ముత్తంశెట్టి
- బోయిపాలెంలో వైసిపి నాయకులతో ఎమ్మెల్సీ ఎన్నికపై సమావేశం

సమస్యల

# స్టేషన్

- అపరిశుభ్రతకు నిలయంగా మారుతున్న విశాఖ రైల్వేస్టేషన్
- ఎక్కడికక్కడ దర్శనమిస్తున్న చెత్తాచెదారం ... స్టేషన్ బయట కూడా కంపే
- ప్రధానంగా వేధిస్తున్న పర్యవేక్షణ లోపం

6లో



## సీట్ బెల్ట్ ధరించని వాహన దారులపై కేసులు

ఆనందపురం, ఆగస్టు, 7, ప్రభాతవార్త



సీట్ బెల్ట్ ధరించకుండా ప్రయాణిస్తున్న వాహన దారులపై రవాణా శాఖ అధికారులు కేసులు నమోదు చేశారు. ఉప రవాణా కమిషనర్ రాజారత్నం ఆదేశాల మేరకు ఆనందపురం పరిసర ప్రాంతాల రహదారులలో తనిఖీలు నిర్వహించిన అధికారులు సీటు బెల్టు ధరించకుండా ప్రయాణిస్తున్న 25 మంది నాలుగు చక్రాల వాహనదారుల పై కేసులు నమోదు చేశారు. తనిఖీలలో మోటార్ వెహికల్ ఇన్ స్పె క్టర్లు రాజారావు, సుధీర్ మాధవి పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై కారు బోల్తా... తృటిలో తప్పిన ప్రమాదం

ఆనందపురం, ఆగస్టు, 7, ప్రభాతవార్త



ఆనందపురం మండలం సొంట్యాం గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై బుధవారం కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న వారు స్వల్ప గాయాలతో బయటపడగా ఆసుపత్రికి తరలించారు. అనకాపల్లి నుంచి ఆనందపురం వైపు వస్తున్న కారు సొంట్యాం సమీపంలోని పెట్రోల్ బంకు వద్దకు వచ్చేసరికి రోడ్డుపై బురదతో కూడిన నీరు ఉండడంతో టైర్లు స్కిడ్ అయి కొంత దూరం జారుకుంటూ వెళ్లిన కారు రోడ్డుపైనే బోల్తా పడింది. ఈ సంఘటన తెలుసుకున్న ట్రాఫిక్ పోలీసులు స్వల్ప గాయాలతో ఉన్నవారిని చికిత్స కోసం తరలించి ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు.

## భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి.

ఎటపాక ఆగస్టు, 7, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజల అప్రమత్తంగా ఉండాలని గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి తెలిపారు. రాష్ట్రంలో విపరీతంగా కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు, వంకలు, కాలువలు, చెరువులు, అలుగులు, బాగా పొంగి పొర్లే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి కావున ప్రజలు అటువైపునకు వెళ్ల కూడదని సూచించారు. అంతేకాకుండా వాగులు చెరువుల వద్ద సెల్ఫీలు దిగడం కూడా ప్రమాదకరమని సూచించారు. ఈ భారీ వర్షాల కారణంగా ఆస్తమానం తడవడం వలన విష జ్వరాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి కావున, ప్రజల గోరువెచ్చని నీళ్ల త్రాగడం, వేడి ఆహార పదార్థాలు తినడం వంటి జాగ్రత్తలు పాటించాలి. అంతేకాకుండా ఎలక్ట్రిక్ వస్తువులు, తడి కరెంటు స్తంభాల తో జాగ్రత్త, ఈ భారీ వర్షాల నేపథ్యంలో వాగులు వంకలు దాటడానికి ఎట్టి పరిస్థితుల్లో ప్రయత్నం చేయవద్దని మరియు అత్యవసరమైతే తప్ప ప్రజలను బయటకి రామాకండి అని సూచించారు.

## జి.భీమవరం పాఠశాలను సందర్శించిన డైట్ అధ్యాపకుడు రవి

కసింకోట, ఆగస్టు, 7, ప్రభాతవార్త



కసిం కోట మండలం నందలి జి.భీమవరం ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) సీనియర్ అధ్యాపకుడు గొట్టేటి రవి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక తరగతిలోని పిల్లల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. డైరీలు రాసేటప్పుడు బోధన సమయంలో పిల్లల అభ్యసిస్తున్న విధానం ను పరిశీలించి వారికి అభ్యసనలో ఉన్న ఆటంకాలను గుర్తించి తదనుగుణంగా బోధన మెరుగుపరచుకోవాలన్నారు. కనీసం నెల రోజులలోపు సామర్థ్యాలు తక్కువిన్న విద్యార్థులు ఆయా స్థాయికి తగ్గట్టు చదవడం రాయడం పై దృష్టి పెట్టాలని రవి కోరారు.



## ప్రతి రైతూ ఆధార్‌కార్డుకు ఫోన్ నెంబర్ అనుసంధానం చేయాలి

కసింకోట, ఆగస్టు, 7, ప్రభాతవార్త

కసింకోట ప్రాథమిక వ్యవసాయ కేంద్రంలో సభ్యత్వం ఉన్న ప్రతి రైతు తమ ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ తో కార్యాలనుకొచ్చి ఆధార్ కార్డు అనుసంధానం చేసుకోవాలని సంఘ కార్యదర్శ ద్వారపు రెడ్డి నూకేశ్వరం ఒక ప్రకటనలో తెలిపారు. పిఎసిఎస్ కంప్యూటర్వీకరణ జరుగుతున్నందున సభ్యత్వం ఉన్న ప్రతి ఒక్క రైతు ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ తో కార్యాలనుకొచ్చి నమోదు చేసుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని రైతులందరూ ఉపయోగించుకోవాలని కోరారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ చేనేత దినోత్సవం

అరకులోయ ఆగస్టు, 7, ప్రభాతవార్త



అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో బుధవారం కళాశాల కు చెందిన జాతీయ సేవ పథకం మరియు కామర్స్ విభాగం ఆధ్వర్యంలో కమిషనరేట్ ఆఫ్ కాలేజేట్ ఎడ్యుకేషన్ వారి సూచనల మేరకు జాతీయ చేనేత దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ చేనేత పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా మన దేశ ఆర్థిక వ్యవస్థను మరింత అభివృద్ధి చేసుకోవచ్చున్నారు. ఎన్ఎస్ఎస్ పిఓపి నాగబాబు మాట్లాడుతూ మన దేశం లో, మన రాష్ట్రంలో తయారయ్యే చేనేత వస్త్రాలు గురించి తెలియజేసి వాటి యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓలు వై విజయలక్ష్మి, ఎం అనిత కుమారి . ఐక్యూఎసీ కోఆర్డినేటర్ డాక్టర్ పి కొండబాబు, అధ్యాపకులు, ఎల్ ఎం ఎస్ గణేష్ , ఎస్. రాజు, బి లచన్న, ఎస్. అప్పారావుపాల్గొన్నారు. కాగా ఇటీవల నిర్వహించిన వ్యాసరచన వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు.



## ఎంపీ సీఎం రమేష్‌కు కృతజ్ఞతలు

అనకాపల్లి ఆగస్టు, 7, ప్రభాతవార్త

వుడ్ క్లస్టర్ ఏర్పాటు చేసి కార్పెంటర్లకు మేలు చేస్తానని ఎంపీ సీఎం రమేష్ ప్రకటన హర్షనీయమని బిజెపి ఆర్టిజన్ సెల్ స్టేట్ కన్వీనర్ బంగారు బాబు పేర్కొన్నారు. వృత్తిదారుల తరపున ఎంపీలు కృతజ్ఞతలు ప్రకటించారు. బిజేపీ జిల్లా అధ్యక్షులు పరమేశ్వర రావు ఆధ్వర్యములో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఏ ప్రభుత్వం వచ్చిన చేతి వృత్తుదారులను పట్టించుకోకుండా పాపానా పోలేదన్నారు. ప్రస్తుతం ఎంపీ సీఎం రమేష్ కార్పెంటర్ లకు అనకాపల్లిలో వుడ్ క్లస్టర్ ఏర్పాటు చేస్తానని ప్రకటించడం గొప్ప విషయం గా చెప్పారు. జిల్లా కన్వీనర్ పవన్, కో కన్వీనర్ బాబ్జి, కుమార్ పాల్గొన్నారు.

## పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం : సిఐటియు

అరకులోయ ఆగస్టు, 7, ప్రభాతవార్త



పోరాటాలు ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని, అందుకు కార్మికులు ఐక్యంగా ఉండాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక గిరిజన సంఘం కార్యాలయంలో గిరిజన ప్రాంత ఉద్యమ నాయకుడు,, సిఐటియు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పనిచేసిన కామ్రేడ్ ఎం సూర్యనారాయణ వర్ధంతి జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సూర్యనారాయణ గిరిజన ప్రాంత సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహించారని తెలిపారు. విద్యుత్ ఉద్యమం, బాక్సైట్ ఉద్యమం, 1 వై 70 పరిరక్షణ కై అనేక పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఆయన మరణం గిరిజన ప్రాంత ఉద్యమానికి తీరని లోటని, ఆ లోటు పూడ్చే విధంగా సూర్యనారాయణ స్ఫూర్తిగా నేటి నాయకత్వం గిరిజన సమస్యలపై పని చేస్తుందని తెలిపారు. అంతకుముందు సూర్యనారాయణ చిత్రపటానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ బి పోతురాజు, గిరిజన సంఘం మండల అధ్యక్షులు బుజ్జి బాబు, జిల్లా సహాయ కార్యదర్శి నారాయణ తో కలిసి పూలమాల వేశారు నివాళులర్పించారు.

## టాటా పవర్ సోలార్‌కు ఆదరణ

అరకులోయ ఆగస్టు, 7, ప్రభాతవార్త



టాటా పవర్ సోలార్ కు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుందని టాటా పవర్ సోలార్ స్టేట్ హెడ్ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం అరకు లోయ లోని ఓ ప్రైవేట్ అతిథి గృహం లో హెూటల్స్, రిసార్ట్, లాడ్జిల యజమానుల తో, ప్రజల తో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో గత 32 సంవత్సరాల నుండి ఇప్పటివరకు ఒక లక్ష 30 వేల పైగా ఒక్కొక్క గృహ వినియోగదారులకి 78 వేల రూపాయల సబ్సిడీతో అందించామన్నారు. భారతదేశంలోనే సోలార్ ప్లాంట్ కి పుట్టినిల్లు వారంటీ ఇచ్చిన ఘనత టాటా పవర్ సోలార్ దే అన్నారు. కేంద్ర ప్రభుత్వం, బ్యాంకర్లు, టాటా పవర్ సోలార్ సంయుక్తంగా పనిచేస్తుందన్నారు. ఏపీ ఈ పి డి సి ఎల్ ఏడి సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం కింద గృహ ఉపయోగానికి రాయితీతో సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకుని విద్యుత్ బిల్లుల ఆదా చేసుకోవాలని పిలుపునిచ్చారు. మూడు కిలో వాట్స్ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకుంటే 78 వేల రూపాయలు రాయితీస్తుందన్నారు. ఎస్ బి ఐ అధికారి ఎం అంకేష్ మాట్లాడుతూ టాటా పవర్ సోలార్ ,ఎస్బిఐ సంయుక్తంగా సోలార్ సూర్యశక్తి పథకం కింద కమర్షియల్ వారికి 80 శాతం బ్యాంకు లోను అవకాశం ఉందన్నారు. ఈ కార్య క్రమంలో టాటా పవర్ సోలార్ ప్రతినిధి సాయికుమార్, ఏపీఈ పి డి సీఎల్ ఏఈ సత్యనారాయణ, మహావీర్ ఇంజనీరింగ్ సాయి కుమార్, టాటా పవర్ సోలార్ ఛానల్ భాగస్వామి గోపాల్ రెడ్డి, టాటా పవర్ సోలార్ డీలర్ లక్ష్మి, అరకు లోయ రిసార్ట్ హెూటల్స్ యూనియన్ అధ్యక్షుడు ఎంవీఆర్ సాంబయ్య, రిసార్ట్ ఓనర్లు ప్రజలు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యం..

నక్కపల్లి ఆగస్టు, 7, ప్రభాతవార్త



మిషన్ వందరోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం చందనాడ గ్రామంలో అంగన్వాడీ టీచర్ బొద్దు వరలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లిపాలతోనే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారంటూ మండలంలోని చందనాడ గ్రామంలో వివిధ కార్యక్రమాలను అంగన్వాడీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది సంయుక్తం కలిసి చేపట్టారు. అంగన్వాడీ కార్యకర్త బొద్దు వరలక్ష్మి బోధన విరామం సమయంలో హాజరైన ఏఎన్ఎం సింహచలం మాట్లాడుతూ పోషకవిలువలు తీసుకోవడంవలన కలిగే ప్రయోజనాలను వివరించారు. స్థానిక అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీస్త్రీలు, తల్లుల సమక్షంలో అంగన్వాడీ సిబ్బంది చేపట్టిన ఆకుకూరల పలువురునాకట్టుకుంది. ఈ కార్యక్రమంలో హెల్త్ సెక్రటరీ వై. సూర్యకాంతం, ఎంఎల్ హెచ్ పి. సాయి వద్ది, ఆశ కార్యకర్త, తల్లి రామ లక్ష్మీ తల్లులు పాల్గొన్నారు. గర్భిణీ స్త్రీల వివరాలను నమోదు చేశారు. గర్భిణి స్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణతో మాదిగ యువతకు మంచి భవిష్యత్తు

అనకాపల్లి, ఆగస్టు, 7, ప్రభాతవాం



వర్గీకరణ తో మాదిగ యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని దళిత బహుజన సేవా సమితి జిల్లా అధ్యక్షుడు డొక్కా శివకుమార్ అన్నారు. బాబూ జగజ్జీవన్ రామ్ కాలనీలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏబీసీడీ వర్గీకరణ చేయడానికి సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని తెలిపారు. ఈ వర్గీకరణ లో 58 కులాలు ఉన్నాయని, ఈ కులాల వారికి అభివృద్ధి కానీ సమాన హక్కులు గాని ఇంతవరకూ లేవని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ లో రుణాలు కాని, సోషల్ వెల్ఫేర్ లో గాని, ఉన్నత ఉద్యోగాలలో కాని మాదిగ, రెల్లి కులాలకు అన్యాయం జరిగిందని అన్నారు. అలాగే రాజకీయాలలో సైతం మాదిగలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. వర్గీకరణ సాధించిన మందకృష్ణ మాదిగ కు, ఆదినుండి అండగా నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో డొక్కా రాజు, ప్రేమ్ కుమార్, బుంగరాజు, వెంకట్, నాగేంద్ర కుమార్, మురళీ, రమణ, కామరాజు, సన్న అప్పారావు, శ్రీను పాల్గొన్నారు.

## చేనేత వస్త్రాలు పంపిణీ

అనకాపల్లి, ఆగస్టు, 7, ప్రభాతవాం



ప్రధానమంత్రి మోడీ పిలుపుమేరకు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయంలో కార్యకర్తలకు చేనేత వస్త్రం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పరమేశ్వరరావు మాట్లాడుతూ చేనేత కార్మికులను ప్రోత్సహించడంలో భాగంగా ప్రతి ఒక్కరు ఈ వారం రోజులు పాటు చేనేత వస్త్రాలకు కొనుగోలు చేసి ఆపన్నులకు పంపిణీ చేయాలన్నారు. జిల్లా సెక్రెటరీ కొండబాబు మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు తరగతి గదులను అప్పగించండి

-జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్:

పాడేరు, ఆగస్టు, 7, ప్రభాతవార్త



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇ.వి.ఎం.ల స్ట్రాంగ్ రూములను త్వరితగతిన ఖాళీ చేసి విద్యార్థులకు అప్పగించాలని, వారి విద్యకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం డిగ్రీ కళాశాలలోని స్ట్రాంగ్ రూముల శీళ్ళు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరచి పరిశీలించిన కలెక్టర్ ఎ,బి,సి,డి కేటగిరీలుగా ఇ.వి.ఎం.లను విభజించి అసంబ్లీ నియోజక వర్గ, అరకు పార్లమెంట్ లోని అసంబ్లీ సిగ్మెంట్ల వారీగా విభజించి వాటిని, వాటితో పాటు స్టేట్యుటరీ మెటీరియల్ ను వేర్ హౌస్ కు తరలించాలని, అదేవిధంగా బి,సి కేటగిరీల ఇ.వి.ఎం.లు (రిజర్వ్ మరియు డిఫెక్టివ్) బెంగళూరు లోని బెల్ కేంద్రానికి పంపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జేసి డా. ఎం జే అభిషేక్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గణేష్ కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి. చిట్టబ్బాయి, ఎస్డిసి వివిఎస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## కేఎన్ఆర్‌కు ఘన సత్కారం

గాజువాక, ఆగస్టు, 7, ప్రభాతవార్త



గాజువాక పాతకర్నవానిపాలెం బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు క్యాంపు కార్యాలయంలో ఉక్కునగరం విశాఖ విమల విధ్యాలయం ఉపాధ్యాయులు బుధవారం మర్యాదపూర్వకంగా కలసి సాలువాతో సత్కరించారు. స్కూల్ మాస్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఇటీవల వివివి స్కూలు టీచర్లను యాజమాన్యం అన్యాయంగా పాఠాలు చెప్పకుండా ఆపినప్పుడు సమస్యను బిజెపి తరపున నరసింగరావుని కలసి చెప్పగా , వెంటనే స్పందించిన నరసింగరావు స్థానిక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావుతో, బిజెపి మాజీ ఎంపి జీవీఎల్ నరసింహరావు దృష్టికి తీసుకొని వెల్లారని అన్నారు. వారు ఉక్కు సియండి అతుల్ భట్ తో మాట్లాడి మరోక సంవత్సరం ఆర్.ఐ.ఎన్.ఎల్ స్కూలు ఉపాధ్యాయులకు జీతభత్యాలు ఇచ్చే విధంగా కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. రెండు వేల మంది విద్యార్థులు చదివే వివివి స్కూలుని రాష్ట్ర ప్రభుత్వం విధ్యా శాఖ ఆద్వర్యంలో కొనసాగే విధంగా కృషి చేయాలని స్థానిక శాసనసభ్యులు పల్లా శ్రీనుకు ఎంపి శ్రీ భరత్ కు కేంధ్ర రాష్ట్ర కూటమి నాయకులను కోరారు. నరసింగరావు సానుకూలంగా స్పందించారని తన వంతు కృషి చేస్తానని చెప్పారని అన్నారు. కార్యక్రమంలో ఉక్కునగరం మండల అధ్యక్షులు పి నాగేశ్వరావు , ఉపాధ్యాయులు డివిఎస్ మధు,రాజారావు,రవీంద్రమణి,శోభ,సుధ,నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## కారు -ఢీకొని భార్యాభర్తలకు తీవ్రగాయాలు..



నక్కపల్లి, ఆగస్టు, 7, ప్రభాతవార్త

మండలంలోని దేవవరం శివారు ఒడ్డిమెట్ట జాతీయ రహదారిపై కారు ఢీ కొట్టిన సంఘటనలో భార్యాభర్తలు తీవ్రంగా గాయపడ్డారు. మండలంలోని ముకుంద రాజుపేట గ్రామానికి చెందిన మామిడి రాంబాబు, భార్య సత్యవతి, కాకినాడ జిల్లా తునిలో ఉన్న వెంకటాపురం లో ఉన్న అత్తవారింటికి బండిమీద వెళ్లి వస్తుండగా అచ్యుతాపురం మండలం గొర్ల ధర్మవరానికి చెందిన నూకరాజు అదే గ్రామానికి చెందిన అప్పలనాయుడుతో కలిసి కారులో విశాఖ వైపు వస్తుండగా అదుపుతప్పి బైక్ పై వెళుతున్న భార్యాభర్తలను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భార్యాభర్తలు తీవ్రంగా గాయపడగా కారులో ప్రయాణిస్తున్న వారు ఇరువురికి గాయాలయ్యాయి. విషయం తెలిసిన వెంటనే 108 వాహనం చేరుకొని తుని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అడ్డతీగలలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

అడ్డతీగల, ఆగస్టు, 7, ప్రభాతవార్త



మండల కేంద్రంలో గల అంగన్వాడి సెంటర్-3 నందు తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అడ్డతీగల సిడిపిఓ సుధా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లి ముర్రి పాలను బిడ్డకు అందించాలని తెలిపారు. తల్లిపాలు అందించడం వలన బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఆరోగ్యవంతంగా ఎదుగుతాడని అని అన్నారు. ఈ కార్యక్రమం పాల్గొన్న సెక్టార్ సూపర్వైజర్ జి. వీరాయమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని బాలింతలు గర్భవతులు తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. అనంతరం గర్భవతులకు సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి వడ్లమూరి రత్నం, మహిళా పోలీసులు, అంగన్వాడీ సూపర్వైజర్లు టీచర్లు ,ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల దుర్వినియోగం - నివారణపై విద్యార్థులకు ఓరియంటేషన్

పాడేరు, ఆగస్టు, 7, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం కళాశాలలో మాదక ద్రవ్యాల దుర్వినియోగము నివారణపై ఒకరోజు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని పాడేరుప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టి అబ్బాయ్ ప్రారంభించారు. దీనిలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని వాటికి అలవాటు పడితే విద్యార్థులు బంగారు భవిష్యత్తును కోల్పోతారని తెలియజేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన అల్లూరి జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి.వెంకట శర్మ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వాడే విద్యార్థులు సంఖ్య క్రమేపి పెరుగుతుందని దీనికి బానిసలుగా మారి విద్యార్థులు వారి అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని విద్యార్థులంతా గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని వారి భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ డి. గణేష్,జి.గౌరీ శంకర్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారితే ఏకాగ్రత మరియు జ్ఞాపకశక్తి తగ్గిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలవడానికి పేట ప్రజా ప్రతినిధులు...



నక్కపల్లి, ఆగస్టు, 7, ప్రభాతవార్త

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలో కలిసేందుకు బుధవారం ప్రైవేట్ బస్సులో మాజీ ఎమ్మెల్యే ప్రస్తుతం ఇంచార్జ్ కంబాల జోగులు నాయకత్వంలో బయలుదేరారు. ఈ మేరకు రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో నక్కపల్లి కి చెందిన ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు బయలుదేరి వెళ్లారు. వీరితోపాటు ఎస్ .రాయవరం ,కోటవురట్ల, పాయకరావుపేటకు చెందిన ఎంపీటీసీలు ,జడ్పీటీసీలు బయలుదేరి వెళ్లారు. బయలుదేరి వెళ్లిన వారిలో జడ్పిటిసి గోసల కాసులమ్మ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం ,మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ,వెలగ ఈశ్వరరావు, తోపాటు పలువురు ఉన్నారు.

## దళితుల భూ సమస్యలను పరిష్కరించాలని వినతి

ఆనందపురం, ఆగస్టు, 7, ప్రభాతవార్త



మండలంలోని దళితులభు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసిల్దార్ పి.శ్యామ్ ప్రసాద్ కు భీమిలి డివిజన్ ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు బుధవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సనర్భంగా వారు మాట్లాడుతూ చాల గ్రామాలలో దళితుల భూములు వివాదాల్లో చిక్కుకున్నాయని పరిశీలన చేసి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సభ్యులు బోనెల యాసేబు , సియ్యాద్రి రాంబాబు,దుమ్మెద అప్పలసూరి , జలగడుగుల శ్రీనివాస్, ప్రొఫెసర్ సుబ్బారాయుడు తహసీల్దార్ ను సత్కరించారు.

## ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లిపాలు దోహదం

## జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ్:



పాడేరు, ఆగస్టు, 7, ప్రభాతవార్త

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లిపాలు దోహద పడతాయని జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ్ అన్నారు. ఐసిడి ఎస్ పథక సంచాలకులు పి. సూర్యలక్ష్మి అధ్యక్షతన ఐటిడి ఏ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన ప్రపంచ తల్లిపాల వారోత్సవ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిశువు పుట్టిన దగ్గర నుండి రెండేళ్ల వయస్సు వచ్చే వరకు తల్లిపాలు పట్టించాలని చెప్పారు. ఐటిడి ఏ పి. ఓ వి. అభిషేక్ మాట్లాడుతూ ప్రతీ పల్లెలోను తల్లిపాల ఆవస్యకతపై చర్చ జరగాలని అన్నారు. ఐసిడి ఎస్ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న టేక్ హెూం రేషనను గర్భవతులు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఐసిడి ఎస్ పి.డి. పి.సూర్య లక్ష్మి మాట్లాడుతూ ప్రపంచ తల్లిపాల దినోత్సవం సందర్భంగా ఈనెల 1 వ తేదీ నుండి 7 వ తేదీ వరకు గ్రామస్థాయిలోను మండల స్థాయిలోను తల్లి పాల వారోత్సవాలను నిర్వహించి తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహ కల్పించడం జరిగిందన్నారు. గర్భవతులు 9వ నెలకు 10నుండి 12 కేజీల బరువు పెరగాలన్నారు. తొలుత 16 మంది గర్భవతులకు సీమంతం నిర్వహించి చీరలు, పళ్లు, పసుపు కుంకుమ, బాలామృతం, టేక్ హెూం రేషన్ అతిథుల చేతుల మీదగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో హుకుంపేట పి. హెచ్.సి వైద్యాధికారి డా. మోహన్ సాయి, డా. రాణా ప్రతాప్, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ ఎస్.ఐ. డి. శకుంతల పాడేరు సిడిపి ఓ ఝాన్సీ, 11 మండలాల సిడిపి ఓలు, సూపర్ వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి: వైద్య సిబ్బందికి కలెక్టర్ సూచనలు...

నక్కపల్లి, ఆగస్టు, 7, ప్రభాతవార్త



పాయకరావుపేట పట్నంలో ఉన్న పి. హెచ్ .సి ని బుధవారం ఉదయం ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ సిబ్బంది తో కొంతసేపు మాట్లాడి సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని, క్లినిక్ కి వచ్చిన రోగులకు సేవలు అందించటం లో లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని, అవసరమైన ఔషధాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. పి.హెచ్.సి పనితీరును అడిగి తెలుసుకున్నారు.

## చేనేత రంగానికి అన్నివిధాలుగా ఆదుకుంటాం -ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్



గాజువాక, ఆగస్టు, 7, ప్రభాతవార్త

చేనేత రంగానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని, అందుకు కూటమి ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు పోతుందని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా బుధవారం పాత గాజువాక టీడీపీ కార్యాలయం ఆవరణలో దొడ్డి సత్యారావు, నామాల శ్రీకాంత్ అధ్యకతన పిల్లి చంద్రరావు శేఖర్, దేముడు పంపాన శ్రీనివాస్ ఉత్సవ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పల్లా శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో చేనేత రంగం అన్నింటా వెనకబడిందని తెలిపారు.ఈ రంగం పూర్తిగా అభివృద్ధి చెందడానికి ప్రస్తుత ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. చేనేత కార్మికులను ఆదుకునేందుకు గాను రుణాల మంజూరుకు కావాల్సిన చర్యలపై అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు. ముందుగా చేనేత నాయకులు మాట్లాడుతూ బజారులను ఏర్పాటు చేయాలనీ,జి ఎస్ టి ని రద్దు చేయాలనీ,చేనేతల కార్మికులకు రుణాలు మంజూరు చేయాలని,నేతన్న నేస్తం అందచేయాలనీ పవర్ ఛార్జిలను రద్దు చేసి ఉచితంగా అందిచాలని,చేనేతలకు కల్యాణ మండపం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత నేతలు పప్పు రాజారావు, నామాల సింహాచలం, పప్పు శంకరరావు,మాడెం అప్పారావు, బాబ్జి, దొడ్డి మల్లేష్, గిడుతూరి సన్యాసిరావు కోప్పల రమేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## డుంబ్రిగుడలో భారీ వర్షం

దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 7, ప్రభాతవార్త



మండలంలోని బుధవారం తెల్లవారుజాము నుంచి భారీ వర్షం కురిసింది కురిసిన వర్షానికి గడ్డలు పొంగి ప్రవహిస్తున్నాయి. బుధవారం వారపు సంతకు నిత్యవసర సరుకులు విక్రయిందే కు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఆ ప్రాంతానికి వెళుతున్న ప్రజలు గెడ్డలు దాటుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతూ మండల కేంద్రంలో వారి వారి బంధువులు వద్ద తలదాచుకున్నారు.ఆ ప్రాంతంలో బ్రిడ్జిలు నిర్మాణం చేపట్టాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.

## ఎన్నికల ప్రవర్తనా నియామావళి పక్కాగా అమలు చేయండి



-జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్:

పాడేరు, ఆగస్టు, 7, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లలో స్థానిక సంస్థల నియోజకవర్గానికి ఈ నెల 30వ తేదీన ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ఉమ్మడి విశాఖ జిల్లా ఫరిధిలో ఉన్న పాడేరు డివిజన్ 11 మండలాలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలు చేయాలనీ జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం జేసి డా. ఎంజే అభిషేక్ గౌడ్, ఎస్పి అమిత్ బర్దార్ తో కలసి మండల స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా మండలాల ఎంపిడిఓ లు ప్రవర్తనా నియమావళి నోడల్ అధికారులుగా, తహసిల్దార్లు మండల మేజిస్ట్రేట్లుగా వ్యవహరి0చాలని ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. స్థానిక సంస్థల నియోజకవర్గానికి ఈ నెల ఆరవ తేదీన నోటిఫికేషన్ జారీ అయిందని, 30వ తేదీన పోలింగ్ ఉంటుందని, సెప్టెంబర్ మూడవ తేదీన కౌంటింగ్ ఉంటుందని, ఆరవ తేదీ లోగా ఎన్నికల ప్రక్రియ పూర్తి అవుతుందని, అంతవరకూ ఈ 11 మండలాలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేసారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు, పోస్టర్లు తొలగించాలని, విగ్రహాలకు ముసుగులు వేయాలని, దినపత్రికలలో వచ్చిన వార్తలపై వెంటనే స్పందించాలని ఆదేశించారు. ఈ 11 మండలాలలో ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, శాసనసభ్యులు, కో ఆప్షన్ సభ్యులు మొదలగు 177 మంది ఓటు హక్కు కలిగి ఉన్నారని, వారికోసం పాడేరులోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు.

## తాగునీటి సమస్య తీర్చిన సర్పంచ్

దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 7, ప్రభాతవార్త



మండలంలోని గసభ పంచాయితీ కోసం కంద గ్రామంలో ఆ పంచాయతీ సర్పంచ్ సాంగి సునీత ఆధ్వర్యంలో వీధి సరఫరా లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని ఆమె అన్నారు.ఫిర్యాదు మేరకు స్పందించిన సర్పంచ్ హుటా హుటిన గ్రామంలో చేరుకుని వాటర్ ట్యాంక్ మరమ్మతులు చేసి నూతన టేపుల ద్వారా తాగునీరు కల్పించామని ఆమె అన్నారు వర్షాలు కారణంగా టేపులు మరమ్మతులు గురి అయ్యిందని ఆమె అన్నారు. బుధవారం నీటి సమస్య పరిష్కరించడంతో ఆ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రం ఉంచుకోవాలని లేని ఫంక్షన్ లో మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ జ్వరాలు తోక ప్రమాదం ఉందని ఆమె చెప్పారు. ఎటువంటి సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాంగి సురేష్ కుమార్, వార్డు సభ్యులు సత్యనారాయణ గ్రామస్తులు ప్రజలు పాల్గొన్నారు.

## పాడేరు 21వ అఖిల భారత పశుగణన-2024 ప్రారంభం



జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.సి.హెచ్. నరసింహులు:

పాడేరు, ఆగస్టు, 7, ప్రభాతవార్త

భారత దేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ లో కోట్ల కుటుంబాలకు ఆర్థిక స్థిరత్వము మరియు పోషక భద్రత రెండింటిని అందించడం లో పశువుల పెంపకము కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి %ణతీ.జ౧%.నరసింహులు పేర్కొన్నారు. జిల్లా పశు సంవర్ధక శాఖ కార్యలయం నందు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి నరసింహులు 21వ అఖిల భారత పశుగణనను-2024 ప్రారంబించారు. ఈ సందర్భంగాజిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి Dr.CH.నరసింహులు మాట్లాడుతూ పశు సంవర్ధక రంగాన్ని పరిశ్రమగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వము చురుగ్గా కృషి చేస్తుందని, పశువులు మరియు కోళ్ళ పరిశ్రమలో నాణ్యతను మెరుగు పరచడడానికి, వ్యాదులను నియత్రించడానికి తద్వారా రైతులను ప్రోత్సహించడానికి వివిధ పథకాలను ప్రారంబించా రన్నారు. ఈ కార్యక్రమంలో పెదబయలు పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు %ణతీ%. రాజ రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.


## మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి జరిమానా

ఆనందపురం, ఆగస్టు, 7, ప్రభాతవార్త

మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి భీమిలి కోర్టు బుధవారం జరిమాన విధించిందని ఆనందపురం ట్రాఫిక్ ఎస్ఐ పాపారావు తెలిపారు. ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల చేసిన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 14 మంది పట్టుబడగా కేసులు నమోదు చేశారు. ఈ మేరకు వారిని కోర్టులు హాజరు పరచగా భీమిలి 15 వ అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి డి. సౌజన్య ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారని ఎస్ఐ పాపారావు తెలిపారు.

## రవీంద్రనాథ్ ఠాగూర్ కు ఘన నివాళులు

ఆనందపురం, ఆగస్టు, 7, ప్రభాతవార్త



మండలంలోని వేములవలస పాఠశాలలో బుధవారం రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవలస ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్, రవీంద్రనాథ్ ఠాగూర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. నోబెల్ బహుమతి అందుకున్న ఏకైక ఆసియా వ్యక్తిగా అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కె. సుభాషిణి, ఉపాధ్యాయులుకె. లక్ష్మణరావు, టి. పద్మజ, రామయ్యమ్మ,పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయండి



**అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం విజ్ఞప్తి:**

**పాడేరు, ఆగస్టు, 7, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి లో అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి,జిల్లా ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం , జిల్లా కోశాధికారి పేర్కొన్నారు.ప్రపంచ ఆదివాసీ దినోత్సవానికి జిల్లా నలుమూలల నుంచి ఆదివాసీ మేధావులు, ప్రజాసంఘాల,ఉద్యోగ,ఉపాధ్యాయ, మహిళా, విద్యార్థి సంఘాల నాయకులు, ఆదివాసీ యువత , మహిళలు, ఆదివాసీ ప్రజానీకం వేలాదిమంది తరలివచ్చి విజయవంతం చేయాలని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి,జిల్లా ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం , జిల్లా కోశాధికారి వంతాల రామారావు పిలుపు ఇచ్చారు. తొఉలత ఆదివాసీ జెండా పతాకావిష్కరణ అనంతరం వక్తలు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అడ్వకేట్ ,డి.ఉమామహేశ్వరరావు, ఆదివాసీ జేఏసీ జాతీయ సభ్యులు మడివి నెహ్రూ పాల్గొంటారన్నారు.అలాగే ఆదివాసీ మేధావులు ఉపన్యాసాలు,విద్యార్థులు , యువత , మహిళలుచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం తో పాటు పలు కార్యక్రమాలు చేపట్టారు నున్నామన్నారు.అలాగే ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్, ఐటీడీఏ-పాడేరుప్రాజెక్టు అధికారి వి.అబిషేక్,రిటైర్డ్ ఐఎఎస్ ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసీచైర్మన్ టి.బాబురావునాయుడు,అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షులు .పీ.వి.రమణ,అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోరాబు సత్యనారాయణ హాజరు కానున్నారని కావునా వేలాదిమంది ఆదివాసీ మేధావులు,ఆదివాసీ ఉద్యోగ ఉపాధ్యాయులు,విద్యార్థులు, మహిళలు, ఆదివాసీ ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి,జిల్లా ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం , జిల్లా కోశాధికారి జిల్లా కోశాధికారి వంతాల రామారావుకోరారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో వైఎస్సార్ సీపీని గెలిపించండి

**ఆనందపురం, ఆగస్టు, 7, ప్రభాతవార్త**



ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా తాను పోటీలో ఉన్నానని ప్రలోభాలకు లొంగకుండా తన గెలుపుకు అందరూ కృషి చేయాలని బొత్స సత్యనారాయణ కోరారు. మండలంలోని బోయిపాలెంలోని ఓ ఫంక్షన్ హాలులో మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో యుపిటిసి , కార్పోరేటర్లు, నాయకులతో బుధవారం ఎన్నికల పై సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, మాజీ మంత్రి కురసాల కన్నబాబు, మాజీ ప్రభుత్వ విప్ ధర్మశ్రీ, విజయనగరం జిల్లా మాజీ యంపి బెల్లాన చంద్రశేఖర్ కార్పోరేటర్ లు, ఎంపీపీలు జెడ్పీటీసీలు పాల్గొన్నారు.

## పోలవరం సమస్యలపై మంత్రి సంధ్యారాణిని కలిసిన టీడీపీ నాయకులు

**దేవీపట్నం, ఆగస్టు, 7, ప్రభాతవార్త**



దేవీపట్నం ఆగస్టు 7:దేవీపట్నం మండలం లో ముంపుకు గురవుతున్న పోలవరం 44 గ్రామాల నిర్వాసితులు పడుతున్న ఇబ్బందులపై రంపచోడవరం నియోజవర్గ మీడియా కోఆర్డినేటర్ కేశవరపు చంద్రకుమార్(పండుగారి) ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణకి వివరించారు. గోకవరం గంగాలమ్మ గుడి వెనక నిర్మిస్తున్న దేవీపట్నం పునరావాస కాలనీ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ,దేవీపట్నం పునరవాస కాలనీలో వివాదంలో వున్న 9 ఎకరాల ఇళ్ల స్థలాన్ని కాంట్రాక్టర్ కు అప్పగించి ఇళ్ల నిర్మాణం చేపట్టాలని, గ్రామాలను ఖాళీ చేసే సమయానికి 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులకు, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అర్హులుగా గుర్తించాలనీ అన్నారు. పెండింగ్ లో వున్న ముంపు గ్రామాల ఇళ్లకు నష్టపరిహారం కల్పించాలనీ, ,పెండింగ్ లో ఉన్న వారి పునరావాస ప్యాకేజీ సొమ్ములు వెంటనే వారి ఖాతాలో జమ చేయాలనీ కోరారు. ,2019 నుండి అద్దె ఇళ్లలో ఉంటున్న నిర్వాసితులకు అద్దెలు చెల్లించాలనీ. ,గిరిజన, గిరిజనేతర, నిర్వాసిత రైతులకు ఇవ్వవలసిన భూమి నష్టపరిహారం ఇవ్వాలనీ కోరారు. దేవిపట్నం మండలంలో పెండింగ్ లో పెట్టిన దరఖాస్తులను ఆమోదించి పునరావాస ప్యాకేజీ అమలు చేయాలన్నారు. కృష్ణునిపాలెం, ఆర్ అండ్ ఆర్ కాలనీతో పాటు దేవీపట్నం, పూడిపల్లి,మంటూరు గ్రామాలకు స్మశాన వాటికలకు స్థలాలు కేటాయించాలనీ కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఆమె సీఎం గారి దృష్టిలో పెడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి వాళ్ల చంటిబాబు,రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చవలం శివరామకృష్ణ పాల్గొన్నారు....

## కాఫీ రైతులకు గిట్టుబాటు ధర అందించడమే లక్ష్యం : జిసిసి ఎం.డి. కల్పనా కుమారి:

**పాడేరు, ఆగస్టు, 7, ప్రభాతవార్త**



గిరిజన కాఫీ రైతులకు గిట్టుబాటు ధర అందించమే లక్ష్యమని జిసిసి ఎం.డి. కల్పనా కుమారి స్పష్టం చేసారు. బుధవారం ఐటిడి ఏ వీడియో కాన్ఫరెన్స్ హాలులో కాఫీ అధికారులు కాఫీ రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాఫీ రైతులకు జిసిసి నుండి రుణాలు అందిస్తామన్నారు. క్షేత్ర స్థాయిలో కాఫీ సిబ్బంది తో జిసిసి సిబ్బంది కలిసి పనిచేయాలని చెప్పారు. ఏజెన్సీలో కాఫీ కొనుగోలు చేస్తున్న సంస్థలు, వ్యాపారుల గురించి అడిగి తెలుసుకున్నారు. మాక్స్ సంస్థ ద్వారా మూడు వేల మెట్రిక్ టన్నుల మాక్స్ సేకరకు మాక్స్ సంస్థకు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. ప్రతీ సంవత్సరం జిసిసి ఐదు వేల మెట్రిక్ టన్నుల కాఫీ కొనుగోలు చేస్తున్నామన్నారు వచ్చే ఏడాది నుండి జిసిసి, ఐటిడి ఏ సంయుక్తంగా కాఫీ కొనుగోలు చేయడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. కాఫీ రైతులతో మాట్లాడి కాఫీ ఉత్పత్తులు, రైతులు పొందుతున్న కాఫీ ధరలను అడిగి తెలుసుకున్నారు. ఐటిడి ఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ మాట్లాడుతూ ఏజెన్సీలో కాఫీ సాగుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ ఏడాది వెయ్యి మెట్రిక్ టన్నుల కాఫీ పండ్ల సేకరణలో లక్ష్యంగా నిర్దేశించామని 700 మెట్రిక్ టన్నుల కాఫీని మాక్స్ ద్వారా సేకరించామన్నారు. జి.మాడుగుల, జి.కె. వీధి మండల కేంద్రంలో రెండు ఏకోపల్పింగ్ యూనిట్లు నిర్మాణం ప్రారంభించామని చెప్పారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 16 వేల ఎకరాల్లో కాఫీ తోటలను పెంపకం చేపడం జరుగుతోందన్నారు. అనంతరం అరకువ్యాలీ మండల కేంద్రంలో ఉన్న సబ్బుల తయారీ యూనిట్లును పరిశీలించారు ఆ తరువాత నాంది ఫౌండేషన్ కాఫీ సేకరణ యూనిట ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐటిడి ఏ ప్రాజెక్టు అధికారి వి. ఎస్. ప్రభాకర్, ఏం. వెంకటేశ్వరరావు, జిసిసి సీనియర్ మేనేజర్ శ్రీనివాస్, పాడేరు డి. ఎం. సింహచలం, కాఫీ విస్తరణాధికారులు, కాఫీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో సామూహిక శ్రీమంతాలు



**గొలుగొండ ఆగస్టు, 7, ప్రభాతవార్త**

తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా చీడిగుమ్మల అంగన్వాడీ కేంద్రాల్లో సామూహిక శ్రీమంతాలు ఐసిడిఎస్ పిఒ శ్రీ గౌరీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా తల్లిపాల ప్రాముఖ్యతను గురించి వివరిస్తూ బాలింతలు తమ బిడ్డలకు తప్పనిసరిగా తలపాలి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక పీహెచ్సీ వైద్యాధికారులు ధనుంజయ్, మధుసూదన్ గర్భిణీలకు బాలింతలకు తల్లిపాల ఆవశ్యకతను వివరించారు. తల్లిపాలు బిడ్డకు ఆయుష్ రేఖ వంటిదని చిన్నతనంలో అందించిన తల్లిపాలు వల్ల పెంపొందిన రోగ నిరోధక శక్తి బిడ్డ ఎదుగుదలతో పాటు వివిధ దశల్లో ఎంతో ఆరోగ్యాన్ని అందిస్తుందని సూచించారు. అనంతరం రెండు అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న గర్భిణీలను కేంద్రాలకు తీసుకువచ్చి సామూహికంగా శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సూర్యనారాయణ సత్యవతి, సత్యశ్రీ,రాఘవ, జి వి ఎం ఎస్ ఏఎమ్ రమణమ్మ,సి.హెచ్.ఓ. సుక్, కోఆర్డినేటర్ కిరణ్, తో పాటు అంగన్వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సిఎం జగన్ తో అల్లూరి జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు సురేష్ కుమార్

**పాడేరు, ఆగస్టు, 7, ప్రభాతవార్త**



ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పాడేరు,అరకు నియోజక వర్గాల వైసిపి ప్రజా ప్రతినిధులతో తాడేపల్లి మాజీ సి ఎం క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో అల్లూరి జిల్లా వైసిపి సోషల్ మీడియా ఇంచార్జి తెడబారిక సురేష్ కుమార్ జగన్ మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు అంశాలపై మాజీ సిఎం జగన్ తో సురేష్ కుమార్ ప్రస్తావించారు.

## పాతకృష్ణదేవిపేటలో పారిశుద్ధ్యం పనులు



**గొలుగొండ ఆగస్టు, 7, ప్రభాతవార్త**

పాతకృష్ణాదేవిపేట గ్రామపంచాయతీలో సర్పంచ్ పందిరి సత్యం నాయుడు ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టారు. గ్రామం లో వీధి కాల్వల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించే కార్యక్రమం చేపట్టారు. పంచాయితీ సిబ్బంది ఆధ్వర్యంలో ఉదయం నుండి పారిశుధ్య పనులు అన్ని వీధుల్లో నిర్వహిస్తున్నారు. దోమల వ్యాప్తిని అరికట్టేందుకు నీటి నిల్వలు లేకుండా చర్యలు చేపట్టారు. ఇళ్ళ వద్ద చెత్తను ట్రాక్టర్ ద్వారా తరలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ముప్పల వరహాలబాబు, రమణ పాల్గొన్నారు.

## అదృశ్యమైన విద్యార్థుల ఆచూకీ లభ్యం

**భీమునిపట్నం ఆగస్టు, 7, ప్రభాతవార్త**



భీమిలి మండలం తాటితూరు కు తాటితూరు కొసన వీధికి చెందిన సింగిడి. సాత్విక్(13),రాంబోతు షణ్ముఖ(13) హైదరాబాద్ లో లభ్యమయినట్టు పోలీసులు తెలిపారు. భీమిలి సి.ఐ ఇచ్చిన వివరాల ప్రకారం కేథరిన్ విద్యా సంస్థలో 8వ తరగతి చదువుతున్న సాత్విక్ ,షణ్ముఖ సోమవారం స్కూల్ కి వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి రాక పోవడంతో వెతికినా ప్రయోజనం లేకపోయింది. బయటకు వెళ్ళిపోయి రాత్రి అయినా ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. అప్పటినుండి వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలలో దర్యాప్తు చేసామని సి.ఐ అన్నారు. అయితే హైదరాబాద్ వెళ్లి సాత్విక్,షణ్ముఖ వాళ్ళ తండ్రికి ఫోన్ చేయడంతో ఆచూకీ లభించిందన్నారు. హైదరాబాద్ లో ఉద్యోగం చేస్తున్న తన బాబాయ్ దగ్గరకు వెళ్లాలని , ఇంట్లో అడిగితే పంపరనే ఉద్దేశ్యంతో ఇద్దరు తల్లిదండ్రులకు చెప్పకుండా వెళ్ళారని బంధువులు చెప్పారు.

## కాలనీ ఇళ్ల పునాదుల పనులకు పని దినాలు పెంపు

**ఆనందపురం, ఆగస్టు, 7, ప్రభాతవార్త**



కాలనీ ఇళ్ల లబ్ధిదారులకు మరింత ప్రయోజనం చేకూర్చడానికి పునాదుల పనులకు ప్రభుత్వం పని దినాలను పెంచిందని ఏపిడి ఆంజనేయులు వెల్లడించారు. ఆనందపురం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉపాధి హామీ పథకం అధికారులు, సచివాలయాల ఇంజినీరింగ్ అధికారులతో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ పునాదులు కోసం గతంలో 90 రోజుల పని దినాలలో 28 పనిదినాలను కేటాయించేవారని ప్రస్తుతం వాటిని 50 రోజులకు పెంచారని చెప్పారు. మిగతా 40 పని దినాలను స్లాబ్ పనులకు కేటాయించారని వివరించారు. కాలనీ పనులు వేగవంతం కావడానికి లబ్ధిదారులకు ఉపాధి హామీ పథకం నిధులను వెంటనే అందించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నీలం అప్పలనాయుడు, ఈసీ తిరుమల రావు, సచివాలయం ఇంజినీర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాలు వారోత్సవాలు...

**నక్కపల్లి, ఆగస్టు, 7, ప్రభాతవార్త**





నక్కపల్లి మండలం లోనిబంగారమ్మ పేట దేవవరం శివారు వడ్డీ మెట్ట గ్రామాలలో ఆయా అంగన్వాడి కేంద్రంలో ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు కార్యక్రమాలను బుధవారం ఘనంగా నిర్వహించారు అంగన్వాడి టీచర్ ఎం. వెంకటలక్ష్మి పంచాయతీ కార్యదర్శి సత్యం , మరో కార్యదర్శి వెంకటేష్ సచివాలయం ఉద్యోగులు తల్లిపాల ప్రాధాన్యత కోసం తల్లులందరికీ అవగాహన కల్పించారు. ఇదిలా ఉండగా ఒడ్డిమెట్ట గ్రామంలో తల్లిపాలవారోత్సవాల అవగాహన కార్యక్రమం ర్యాలీ అంగన్వాడి టీచర్ పద్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.సూపర్వైజర్ లలిత .హెల్త్ .అంగన్వాడి సిబ్బంది.పాల్గొన్నారు.

## సురక్షితమైన తాగునీటిని అందించాలి





**టౌన్ సర్వీస్ రిజర్వాయరు ను పరిశీలించిన జివిఎంసి కమీషనర్ .**

**విశాఖపట్నం, ఆగస్టు, 7, ప్రభాతవార్త**

ప్రజలకు అందించే త్రాగు నీటిని కలుషితం కాకుండా, నిత్యం నీటి తనిఖీలు నిర్వహించాలని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ జీవీఎంసీ మంచినీటి విభాగపు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన టౌన్ సర్వీస్ రిజర్వాయర్ (టి ఎస్ ఆర్) ను సందర్శించి జలాశయాల నుండి నగర ప్రజలకు సరఫరా చేస్తున్న తాగునీటి సరఫరా ప్రక్రియను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజలకు అందించే నీరు కలుషితం కాకుండా, సురక్షితమైన త్రాగునీటిని అందించాలని ఆ దిశగా అధికారులు, ఉద్యోగులు విధులు నిర్వహించేటట్లు చర్యలు చేపట్టాలని జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీర్ కె.వి.ఎన్ రవిని ఆదేశించారు. నగరానికి ఎన్ని జలాశయాల నుండి నీటి సరఫరా జరుగుతుంది? ఎన్ని రిజర్వాయర్లు ఈఎల్ ఎస్ ఆర్ , జిఎల్ ఎస్ ఆర్ ట్యాంకులు ఉన్నాయని ఆరా తీశారు. నగరంలో ఏడు జలాశయాల నుండి నగరానికి నిత్యం 388 ఎమ్ఎల్డి నీటిని నీటి శుద్ధి ప్లాంట్ల ద్వారా నీటి సరఫరా అవుతుందని, 48 మినీ రిజర్వాయర్లు, 100 ఈఎల్ ఎస్ ఆర్, 146 జిఎల్ ఎస్ ఆర్ ట్యాంకులు ఉన్నాయని, వీటి ద్వారా నాణ్యమైన నీటిని నిత్యం ప్రజలకు అందించడం జరుగుతుందని, అంతేకాకుండా సచివాలయాల పరిధిలో 2500 నీటి నాణ్యత పరీక్షలు నిత్యం జరుపుతూ ప్రజలకు ఉదయం 4.30 ని.ల నుండి రాత్రి 9.30 ని.ల వరకు ప్రాంతాల వారీగా రోజూ 45 ని.ల నుండి ఒక గంట సమయం పాటు మరియు 24/7 అభివృద్ధి చేసిన ప్రాంతాలలో రోజుకు 4 నుండి 5 గంటల పాటు స్వచ్ఛమైన నీటిని అందించడం జరుగుతుందని పర్యవేక్షక ఇంజనీరు కమిషనర్ కి వివరించారు. వంద రోజులు ప్రణాళిక, స్టాప్ డయేరియా కార్యక్రమాలలో భాగంగా ప్రజలకు మంచినీటిని అందించాలని కాలువల కల్వర్టులలో, వీధి కాలువలలో ఉన్న తాగు నీటి పైపులైను లీకులను అరికట్టి వాటి వద్ద నీరు కలుషితం కాకుండా మార్పు చేసి త్వరితగతిన అమర్చాలని అధికారులను ఆదేశించారు. మంచినీటి ట్యాంకులు నాచు పట్టకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రపరచాలని నీటి సరఫరా విభాగం అధికారులు, ఉద్యోగులు ప్రజలకు అందించే త్రాగునీరు సరఫరాలో ఎటువంటి అలసత్వం లేకుండా చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం టి.ఎస్.అర్. నందు గల పంప్ హౌస్ ను పరిశీలించి స్కాడార్ రూమ్ నందు స్క్రీన్ లో నీటి సరఫరా ప్రక్రియను, పంప్ హౌస్ నందు నీటిని పంప్ చేయు విధానం వీక్షించి మిగిలిన ప్రాంతాలలో కూడా ఇటువంటి స్కాడార్ వ్యవస్థలను ఏర్పాటు చేసి విద్యుత్ వినియోగాన్ని తగ్గించేలా చర్యలు చేపట్టాలని పర్యవేక్షక ఇంజనీరు కె.వి.ఎన్.రవికు కమీషనర్ ఆదేశించారు.ఈ పర్యటనలో కార్యనిర్వాహక ఇంజనీరు శేఖర్ ఉపకార్య నిర్వహణ ఇంజనీరు సతీష, సహాయక ఇంజనీరు స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా గల్లా చిన్న

**గాజువాక, ఆగస్టు, 7, ప్రభాతవార్త**



జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు గా జీవీఎంసీ 63వ వార్డ్ కార్పొరేటర్ గల్లా పోలిపిల్లి (చిన్న )ఎన్నికయ్యారు. బుధవారం జీవీఎంసీ కార్యాలయంలో జరిగిన ఎన్నికల్లో ఆయన 64ఓట్ల తో గెలిపొందారు. జీవీఎంసీ కార్పొరేటర్లు ఆయనను ఎన్నుకున్నట్లు జీవీఎంసీ కమీషనర్ పి.సంపత్ కుమార్ ఆయనకు ధ్రువ పత్రాన్ని అందజేశారు. జీవీఎంసీ కి చెందిన 97మంది కార్పొరేటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయన ఎన్నిక పట్ల తోటి కార్పొరేటర్లు,పశ్చిమ నియోజకవర్గం తెదేపా శ్రేణులు,అభిమానులు,స్నేహితులు,కుటుంబసభ్యులు ఆయనకు అభినందనలు,శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా గల్లా చిన్నా మాట్లాడుతూ తనకు ఓటు వేసి గెలిపించినందుకు కార్పొరేటర్లుకు,తనకు అవకాశం కల్పించిన పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పి.గణబాబుకు కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలియజేసారు.

## మాజీ సిఎం జగన్‌ను కలిసిన పద్మారావు

**ముంచంగిపుట్టు, ఆగస్టు, 7, ప్రభాతవార్త**



మాజీ ముఖ్యమంత్రి , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డిని ముంచంగిపుట్టు మండల వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షుడు పాంగి. పద్మారావు బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా అరకు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపిటీసీలు జడ్పీటీసీలు తో తాడేపల్లిలో బుధవారం జరిగిన ప్రత్యేక సమావేశంలో జగన్మోహన్ రెడ్డిని పద్మారావు కలిశారు. అనంతరం ముంచంగిపుట్టు మండలంలో పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న చర్యలు అనుసరిస్తున్న విధానాలతో పాటు, మండలంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను అదేవిధంగా మండలంలో ఉన్న పలు సమస్యలను ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డికి ఆయన వివరించారు. అనంతరం సజ్జల రామకృష్ణారెడ్డి, అంబటి రాంబాబు లను కలిసి పార్టీ విషయాలు మండల స్థితిగతులను చర్చించారు.

## రాష్ట్ర రహదారులపై టోల్‌ఛార్జీల విషయమై ప్రభుత్వం పునరాలోచించాలి

**మాధవధార, ఆగస్టు, 7, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం నాడు జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో రోడ్ల నిర్మాణం పై ప్రైవేట్ భాగస్వామ్య పద్ధతిలో చెప్పడం రాష్ట్ర ప్రజలకు మరో భారమే అవుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు అన్నారు. రాష్ట్ర,జిల్లా రహదారులపై టోల్ చార్జీలు వర్తిస్తాయని రాష్ట్ర ప్రజల్లో ఆందోళనగా ఉందన్నారు. ఇప్పటికే త్రైమాసిక రోడ్డు టాక్స్ లు పెరిగి కట్టలేక ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో రాష్ట్ర రహదారులను కూడా టోల్ ఫీజులు వసూలు చేసేలా పిపిపి పద్ధతిలోకి పోవడం సరైనది కాదు.మరో మారు ఆలోచించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు కోరుతున్నట్లు తెలిపారు.

## రేపు మర్రిపాలెం చుట్టూ ప్రక్కల ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మాధవధార, ఆగస్టు, 7, ప్రభాతవార్త**

ఏపీఈపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2 పరిధిలో ఎన్ ఎస్ టి ఎల్ సెక్షన్ లో గల 11 కేవి ఎయిర్ పోర్ట్ ఫీడర్ పరిదిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల దృష్ట్యా, నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం నాడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని స్థానిక జోన్ -2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి కె నాయుడు బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.దీంతో మర్రిపాలెంలో ఎన్ ఎస్ టి ఎల్ సెక్షన్ పరిధిలో గల అంబేద్కర్ కాలనీ,సాయి నగర్,జాకిర్ హుస్సేన్ నగర్,పార్వతి నగర్ ప్రాంతాల్లో శుక్రవారం నాడు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాలు

**రక్తదానానికి ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ పిలుపు**

**పాడేరు, ఆగస్టు, 7, ప్రభాతవార్త**

జిల్లాలో రక్త నిల్వలు కొరత ఉన్నందున, ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్న వారికి అందించటానికి సమస్యగా ఉన్నందున రక్తదానానికి ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. ఈనెల తొమ్మిదవ తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాడేరు ఐ టి డి ఏ సమావేశ మందిరంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అదేవిధంగా చింతపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర గల మైదానంలో వివిధ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆదివాసి దినోత్సవ కార్యక్రమంలో భాగంగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మరొక రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదాలు,సైబర్ నేరాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి




**నక్కపల్లి, ఆగస్టు, 7, ప్రభాతవార్త**

ప్రమాదాలు జరగకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి ? సైబర్ నేరాలకు గురికాకుండా ఉండాలంటే ఏం చేయాలి? అనే అంశాలపై బుధవారం రాత్రి నక్కపల్లి సిఐ విజయ్ కుమార్ అవగాహన కల్పించారు. మండలంలోని మన బాలవాని పాలెం గ్రామంలో గ్రామస్తులకు పలు అంశాలపై ఆయన అవగాహన కల్పించారు. రోడ్డుపై నిర్లక్ష్యంగా బైకులు నడిపేటప్పుడు రహదారి నిబంధనలు పాటించకపోయినప్పుడు ప్రమాదాలు జరుగుతాయని చెప్పారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపే వాట్సాప్ లింకులను ఓపెన్ చేయకూడదని సూచించారు.

## వాహనాలు తనిఖీ

**నక్కపల్లి, ఆగస్టు, 7, ప్రభాతవార్త**



నక్కపల్లి జాతీయ రహదారిపై ఎస్సై సన్నీ బాబు ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం పలు వాహనాలను తనిఖీ చేశారు. సరైన ఆధారాలు లేని వారిపై కేసు నమోదు చేశారు.

## జీవీఎంసీ స్థాయి ఎన్నికల్లో కూటమి జయకేతనం





(తరువాయి)

ఘర్షణ సంఘర్షణ వాక్ వివాదాలు చోటు చేసుకున్న స్టాండింగ్ కమిటీ ఎన్నిక లో మూడు రోజులుగా సాగిన కాంపు రాజకీయాలు అధికార కూటమి ప్రతిపక్ష నేతలు నెరపిన ఒత్తిళ్ల రాజకీయాల ఫలితమే అటుదిటై ఫలితాన్ని అనూహ్యంగా మలుపుతిప్పి కూటమి కేతనాన్ని ఎగరేసేలా చేసిందనేది జీవీఎంసీ లో వినిపిస్తున్న మాట.ఉదయం 10.30 గంటలకు మొదలైన స్థాయి సంఘం ఎన్నిక ముగిసి కమిషనర్ విజేతలను ప్రకటించే వరకూ తీవ్ర ఉత్కంఠత నెలకొంది. ముగ్గురు ఎసిపి లు, రోప్ పార్టీ తదితర సుమారు 120 మందికి పైగా బందోబస్తు కాయగా బుధవారం జరిగిన స్టాండింగ్ కమిటీ ఎన్నికలు రివార్డ్ నెలకొల్పి నట్లుగా జీవీఎంసీ వర్గాలు చెప్పాయి. సుమారు 11.30 ప్రాంతం లో బస్సులో దిగిన కార్పొరేటర్లు ఎన్నికలో పాల్గొన్నారు. మొత్తం 98 వార్డుల్లో వైసీపీ (58), టీడీపి( 29), జన సేన (3), స్వతంత్రులు (4), సీపీఎం, సిపిఐ, బిజెపి కలిపి (3) ఉన్నారు. వీరిలో వైసీపీ నుండి 8 మంది టీడీపి లోకి, అయిదుగురు జన సేన పార్టీలోకి మారిపోవడంతో అంచనాల్లో మార్పుల సంకేతం వచ్చింది. టిడిపికి మద్దతు పలికిన ఎక్స్ అఫిషియో సభ్యులు తో పాటు వైసీపీ కార్పొరేటర్లు ఎమ్మెల్యే కూడా కూటమికి మద్దతుగా నిలవడంతో ఫలితం అటుదిటుగా మారిపోయి అనూహ్య ఫలితంగా నిలిచింది. మేమే గెలుస్తామని మెజార్టీ ఉన్న వైసీపీ చెప్పుకున్నట్లే మేమే గెలుస్తామని బాహాటంగా కూటమి తరపున టీడీపి ప్రకటించినా జీవీఎంసీ ప్రజలు ఉత్కంఠత తో ఎదురు చూసారు. చివరికి అత్యంత కోలాహలం, వాగ్వివాదం హడావిడి ఉద్రిక్తతల నడుమ ముగిసిన స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో కూటమి విజయ కేతనాన్ని ఎగురవేసింది. జీవీఎంసీ బయట వైకాపా నేతలు, కూటమి నేతలు ఎవరికి వారు వేర్వేరుగా మీడియాతో మాట్లాడారు. ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకున్నారు. తామే గెలవబోతున్నట్లుగా ఏ పార్టీకి ఆపార్టీ ప్రకటించుకుంది. చివరికి కూటమి యే విజేతగా నిలిచింది. 10 కి 10 స్థానాలు గెలిచి అనూహ్య విజేత అయ్యింది.

**జీవీఎంసీ స్థాయి సంఘం ఎన్నికలలో 10 మంది అభ్యర్థులు గెలుపు**

**జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్**

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయి సంఘం ఎన్నికలలో 10 మంది అభ్యర్థులు గెలుపొందారని స్థాయి సంఘం ఎన్నికల అధికారి, జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ ప్రకటించారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు స్థాయి సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో జీవీఎంసీ కార్పొరేటర్లు 97 మందికి గాను 96 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, డిప్యూటీ మేయర్లు జియ్యానీ శ్రీధర్, కట్టమూరి సతీష్, వైసిపి పార్టీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, టిడిపి పార్టీ ఫ్లోర్ లీడర్ పీల శ్రీనివాసరావు, బిజెపి పార్టీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత, జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్ భీసెట్టి వసంత లక్ష్మి, సి.పి.ఐ పార్టీ ఫ్లోర్ లీడర్ ఏ.జె.స్టాలిన్ అన్నారు. పోలింగు పూర్తి అయిన తరువాత 2.00 గంటల నుండి ఓట్ల లెక్కింపు జరిపారు. అందులో గెలిపొందిన అభ్యర్థులు విల్లూరి భాస్కరరావు 66, గొలగాని వీరరావు 65, పిసిని వరాహ లక్ష్మీనరసింహ 65, గల్లా పోలిపల్లి 64, బొమ్మిడి రమణ 64, బల్ల శ్రీనివాసరావు 60, శరగడం రాజశేఖర్ 60, నొల్లి నూక రత్నం 58, లక్ష్మీబాయి పులి 56, పిల్ల మంగమ్మ లకు 54 ఓట్లు లభించి విజేతలుగా నిలిచారు. మిగిలిన అభ్యర్థులకు సాడి పద్మావతికి 42, అక్రమాని రోహినికి 39, రెయ్యి వెంకటరమణకు 39, నక్కెళ్ళ లక్ష్మి కు 37, ఇమ్రాన్ మహమ్మద్ 36, తోట పద్మావతికి 36, ముర్రు వాణి కి 36, పల్లా అప్పలకొండ కు 32, కె.వెంకట నాగ శశికళ కు 25, బిపిన్ జైన్ కుమార్ కు 21 ఓట్లు వచ్చినట్లుగా కమిషనర్ ప్రకటించారు. అనంతరం గెలుపొందిన అభ్యర్థులకు కమిషనర్ స్థాయి సంఘం సభ్యులుగా ఎన్నికైనట్టు ధృవీకరణ పత్రాలను అందించారు.

## అభివృద్ధి పనులు వేగం అవ్వాలి

**విశాఖపట్నం, ఆగస్టు, 7, ప్రభాతవార్త**



అభివృద్ధి పనులు త్వరితగతిన అవ్వాలని వీఎంఆర్డీఏ కమీషనర్ కె.ఎస్.విశ్వనాధన్ ఆదేశించారు.. బుధవారం వీఎంఆర్డీఏ సమావేశ మందిరంలో పారాశ్రామిక ప్రాంతాలలో ప్రతిపాదించిన్ రహదారుల పరిస్థితిపై సమీక్ష నిర్వ హించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ...వీఎంఆర్డీఏ బృహత్తర ప్రణాళికలో ప్రతిపాదించిన విజయనగరం మరియు అనకాపల్లి జిల్లాలలోని ముఖ్యమైన రహదారులను అభివృద్ధి చేయడంలో సాధ్యమైనంత త్వరగా ప్రాధాన్యత క్రమంలో గుర్తించి వాటికి రోడ్ డెవలప్మెంట్ ప్లాన్ (ఆర్డీపీ) తయారు చేయించవలసిందిగా అధికారులను ఆదేశించారు. ముఖ్యమైన స్టేక్ హోల్డర్స్ అయిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ మరియు సిఐఐ, ఏపీరెడా, ఎన్.ఏ.ఆర్.ఈ.డీ.సీ.ఓ, క్రెడియా, బిల్డర్స్ అసోసియేషన్ ప్రతి నిధులు నుంచి సలహాలు, సూచనలు మార్పులు, చేర్పుల కొరకు అభ్యర్ధనలను స్వీకరించారు. ఈ సమావేశంలో జివిఎంసి సీసీపి సురేశ్, వీఎంఆర్డీఏ ముఖ్యప్రణాళికాధికారి సంజయ్ రత్న కుమార్, వీకేపీసీపీఐఆర్ జాయింట్ డైరెక్టర్ శిల్పా, వీఎంఆర్డీఏ ప్రధాన ఇంజనీర్ భవానీశంకర్, ప్లానింగ్ అధికారులు, ఏపిఐఐసీ కాకినాడ, అనకాపల్లి, విజయనగరం, విశాఖ జిల్లాల అధికారులు, విశాఖ, విజయనగరం అనకాపల్లి పర్యాటకశాఖ, ఏపీఐఐసీ, ఆర్ అండ్ బి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైలులో ప్రయాణిస్తున్న విద్యార్థినిని లైంగికంగా వేధించిన కామాంధుడు



**పోలీసులకు అప్పగించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు**

**విశాఖ క్రైమ్, ఆగస్టు, 7, ప్రభాతవార్త**

రైలులో ప్రయాణిస్తూ నిద్రలో ఉన్న విద్యార్థినిని లైంగికంగా వేధించిన వ్యక్తిని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు పట్టుకొని రైల్వే పోలీసులకు అప్పగించిన విశాఖ రైల్వే స్టేషన్ లో చోటుచేసుకుంది. విజయవాడ నుంచి విశాఖపట్నం వెళ్తున్న రైల్లో బుధవారం తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో గాఢ నిద్రలో ఉన్న విద్యార్థినిపై ఓ కామందుడు చేతులతో ఆమె ప్రవేట్ పార్ట్స్ ను టచ్ చేస్తుండగా వెంటనే ఆ విద్యార్థిని మేలుకొంది. దీంతో అతన్ని పట్టుకోవడానికి ఆమె ప్రయత్నిస్తుండగా ఆ కామందుడు పారిపోయాడు. అదే సమయంలో ఆ కంపార్ట్మెంట్లో ఉన్న ఏఐఎస్ఎఫ్ నాయకులు వెంటనే అలెర్ట్ అయ్యి అతనిని పట్టుకొని రైల్వే పోలీసులకు అప్పగించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ఎం సాయి కుమార్ మీడియాతో మాట్లాడుతూ రైల్వే శాఖ సిబ్బందికి రైల్వేలో ప్రయాణిస్తున్న ప్యాసింజర్ దగ్గర టికెట్లు చెక్ చేయడంలో ఉన్న శ్రద్ధ, ప్రయాణికులకు భద్రత కల్పించడంలో లేదని మండి పడ్డారు. బాలికలు అడుగడుగున సమస్యలు ఎదుర్కొంటూనే ఉన్నారని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, ఈ సంఘటన జరగడం సిగ్గుచేటన్నారు. ఇటువంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకొని, నిందితుడిని కఠినంగా శిక్షించాలని సాయికుమార్ ఈ సందర్భంగా కోరారు.

## ఆటో డ్రైవర్ అదృశ్యం

**విశాఖ క్రైమ్, ఆగస్టు, 7, ప్రభాతవార్త**



ఇంటి నుండి బయటకు వెళ్లిన ఆటో డ్రైవర్ అదృశ్యం అయినట్టు కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు అందింది. బుధవారం పోలీసులు అందించిన వివరాల మేరకు, గవర కంచరపాలెం, గ్రంథాలయం వీధిలో నివాసం ఉంటున్న చావన్ యేసు(28) ఆటో నడుపుతూ కుటుంబాన్ని నెట్టుకు వస్తున్నాడు. ఇదిలా ఉండగా ఈనెల 1వ తేదీన ఇంటి నుండి బయటికి వెళ్లిన యేసు తిరిగి ఇంటికి చేరలేదు. దీంతో అతని కోసం చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో భార్య రాజేశ్వరి స్థానిక పోలీసులను ఆశ్రయించింది. ఈ మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. సిఐ ఎస్ భాస్కరరావు నేతృత్వంలో కంచరపాలెం హెచ్ సీ బి నరసింహమూర్తి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఉత్తరాంధ్రలో పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలి

**మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ**

**అనకాపల్లి, ఆగస్టు, 7, ప్రభాతవార్త**



ఉత్తరాంధ్ర లో వైఎస్సార్ సీపీ కి తిరిగి పూర్వ వైభవం తీసుకురావడానికి అంతా కలిసికట్టుగా కృషి చేయాలని మాజీమంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో మనకు తిరుగులేని ఆధిక్యత ఉందని, అయితే కూటమి పార్టీల నాయకులు బలం లేకున్నా బరిలోకి దిగి అనైతిక విజయం కోసం కృషి చేస్తున్నారని అన్నారు. మన పార్టీ సభ్యులు ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా పార్టీ కి కట్టుబడి ఉండాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కురసాల కన్నబాబు, మాజీ పార్లమెంటు సభ్యురాలు భీశెట్టి వెంకట సత్యవతి, మాజీ మంత్రి బూడి ముత్యాల నాయుడు, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## మానసిక రోగుల వైద్యనిమిత్తం ఏపిఎస్ పి 5 వ బెటాలియన్ 10 వేలు వితరణ

**మోతూగూడెం, ఆగస్టు, 7, ప్రభాతవార్త**



చితికిన బ్రతుకులు మానవత్వాన్ని పంచిన ప్రజలు మోతుగూడెం లొ మతిస్థిమితం కోల్పోయిన రాజూ,,దాలమ్మ తల్లీ కొడుకు ల కధనం విన్నా వారి హృదయాలల్లో మానత్వాన్నీ మెల్కొలిపిన వేళా! ఆర్దికంగా సహయాం అందించటం అభినందించతగ్గ విషయం! మన ఊరు కాదు వారికి వీరెవరో తెలియదు అయిన సాటి మనుషులు మనలో ఒకరు అయ్యే పాపం వాల్లు ఇలా అయిపోయారా !! అని తలచుకుని వారి హృదయాలను స్పందింపచేసేలా ఆలోచింప చేసింది...తమ వంతుగా బారి సాయం చెయ్యాలని అనిపించి.అనుకున్నదే తడవుగా వారి వంతుగా (10,000) పదివేల రూపాయలు నగదును ఆర్థిక సహయాన్నీ యాదవ యవగళం యూత్ మరియు గ్రామస్తుల కు మోతుగూడెం పోలిస్ స్టేషన్ బ్యారక్ వద్ద బుధవారం నాడు అందించారు.ఇంతకి ఈ దాతలు ఎవరనే కధ!! భార్య బిడ్డలని కుటుంబాలను వదలి మన కోసం మన క్షేమం కోసం ప్రతి క్షణం పహరా కాసే పోలీస్ బ్రదర్స్,ఏపియస్ పి 5 వ బెటాలియన్ స్టాప్ కమాండెంట్స్ ఎస్సైలు మాణిక్యలరావు హనుమంతరావు మరియు సిబ్బంది విజయనగరం బ్యాచ్ నకు చెందిన వీరు ...మన మోతుగూడెం పోలీస్ స్టేషను లో విదినిర్వహణ చేస్తున్నారు గ్రామస్తులు మంచెంసెట్టి కృష్ణ కరణం శ్రీనుబాబు కొట్టు.శ్రీను డిల్లీశ్వరరావు యాదవ సంఘం సబ్యులు పాసిరమణ సారిపల్లి సాయి తాని నాగబాబు చిన్ని శ్రీనివాసరావు స్వామి,చిలకం సురేస్ వర్మ తదితరులు ఇప్పటికే సుమారు80 వేలరూపాయల నగదు వైద్యం ఖర్చుల క్రింద నగదు ను సేకరించిన ఈ సేవలొ మేమున్నం అనేలా భాగస్వామ్యులమైనందుకు గర్విస్తున్నమన్నారు. వీరికి గ్రామస్తులు అంత అభినందనలతో కృతజ్ఞతలు తెలిపారు.

## విశాఖలో చెలరేగిన దొంగలు .. పిఎంపాలెంలో రెండు ఫ్లాట్లలో చోరీ

**విశాఖ క్రైమ్, ఆగస్టు, 7, ప్రభాతవార్త**



విశాఖ నగర శివారులో మరోసారి దొంగలు రెచ్చిపోయి చేతివాటం ప్రదర్శించారు. పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి దొంగలు స్వైరవిహారం చేసి రెండు ఇళ్లల్లో దొంగతనికి పాల్పడ్డారు .. క్రైమ్ పోలీసుల సమాచారం మేరకు . పిఎం పాలెం లాస్ట్ బస్టాప్ వద్ద వైష్ణవి హిల్స్ 201,401 ప్లాట్స్ లో నివాసం ఉండే వాళ్ళు కొన్ని రోజుల క్రితం విదేశాలకు వెళ్లారు.. ఈ క్రమంలో మంగళవారం అర్ధరాత్రి దొంగలు ముందు తలుపు పగలు గొట్టి ఇంట్లో ఉన్న సమానులు చిందర వందర చేశారు. ఇంట్లో ఎటువంటి వస్తువులు చోరీకి గురికాలేదాన్నారు. ఇంటి యజమానులు ఇతర దేశంలో ఉంటారు. వీరు యొక్క విలువైన వస్తువులు బ్యాంక్ లాకర్ లో భద్రపరుచుకున్నట్లు తెలిపారు.స్థానికులు సమాచారం మేరకు పిఎంపాలెం పోలీసులు క్లూస్ టీం వచ్చి వెలుముద్రలు సేకరించిరారు. ఇంటి యజమాని కే. సుశీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# తల్లిపాలు పిల్లలకు సంజీవిని : ఎమ్మెల్యే బోనెల




**పార్వతీపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త :** తల్లిపాలు సంజీవిని వంటివని, పుట్టిన వెంటనే పిల్లలకు తల్లిపాలు అందించాలని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. బుధవారం గిరిమిత్ర సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రపంచ తల్లిపాలు వారోత్స వాలు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బిడ్డపుట్టిన గంటలోపుల తల్లిపాలు తాగించాలని ఆ పాలలో బిడ్డకు కావాల్సి న పోషకాలు ఉంటాయని, ఆ పాలు తిగన పిల్లలో వ్యాధినిరోధకశక్తి ఎక్కువగా ఉంటుందన్నారు. మనదేశంలో ఆసుపత్రి ప్రసవాలలో నలభై శాతం మందికి మాత్రమే పుట్టిన వెంటనే తల్లిపాలు పడుతున్నారని, ఈ విషయంలో తల్లులకు అవగాహన కల్పించాల్సి న అవసరం ఉందని తెలిపారు. బిడ్డ పుట్టిన ఆరు నెలల వరకు మెదడు పెరుగుదల ఉంటుందని, ఆ సమయంలో తల్లిపాలు చాలా అవసరమని, నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదుగుతారని, ఆరోగ్యవంతమైన పౌరులుగా ఎదుగుదలకు తల్లిపాలు చాలా అవసరమని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు ప్రతిబిడ్డకు తల్లేనని, వారు పిల్లలకు కావాల్సి న పౌష్టికాహారం సక్రమంగా అందించాలని, తల్లులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎం.శోభారాణి, మహిళా శిశు సాధికారిత అధికారిణి ఎం.ఎం.రాణి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి లోకేష్ నిర్ణయాలు అభినందనీయం



**చీపురుపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త :** ఇటీవల రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదేశానుసరం ఉపాధ్యాయులకే మరుగుదొడ్ల ఫొటోల తీయడం అనే బాధ్యతను తప్పించి నందుకు రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్‌కి రాష్ట్ర ఉపాధ్యాయులందరి తరపున ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులందరి తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని మహిళా ఉపాధ్యాయుని యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు గొర్లె పద్మ అన్నారు. బుధవారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. మరుగు దొడ్ల పరిశుభ్రంగా ఉండేటట్లు చూడటం ప్రధానోపాధ్యాయుల బాధ్యత అనే ఆమె తెలిపారు. అందులో సందేహం లేదన్నారు. పాఠశాలకు వస్తూనే ప్రార్థన కంటే ముందు ఉపాధ్యాయులు బాత్రూమ్ బాట పట్టి పొటోలు తీయడం అనేది ఉపాధ్యాయుల ఆత్మ గౌరవానికి ఇబ్బందిగా ఉండేదని ఆమె అన్నారు. అందులోనూ పురుషులు మరుగుదొడ్లలో వమిళ్ళా ఉపాధ్యాయినిలు వెళ్ళి ఫటోస్ తీయడం చాలా ఇబ్బందిగా ఉండేదని ఆమె అసంతృప్తి అసహనం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు ఇబ్బందిని గమనించిన విద్యాశాఖ మంత్రి లోకేష్ తీసుకున్న నిర్ణయం హర్షణీయమమన్నారు. ఇదే విధంగా వారు పాదయాత్రలో మాట ఇచ్చిన విధంగా జివో 117ని కూడా రద్దు చేయడం అభినందనీయమన్నారు.

# తల్లిపాలతో వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుంది : ఎమ్మెల్యే కోళ్ల



**కొత్తవలస, ఆగస్టు 7 ప్రభాతవార్త :** తల్లిపాలు తోనే పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ఎస్.కోట ఎమ్మెల్యే లలితకుమారి అన్నారు. బుధవారం కొత్త వలస గ్రామంలో వియ్యంపేట ఐసిడిఎస్ కార్యాలయంలో నిర్వహించిన తల్లిపాల వారోత్స వ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడారు. తల్లిపాలతో పిల్లలకు వ్యాధి నిరోధశక్తి పెరుగుతుందని, తల్లిపాలతో పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. తల్లిపాలు తాగిస్తే వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందని, గర్భిణీలు ఆరోగ్యంగా ఉండేందుకు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తవలస మండల పార్టీ అధ్యక్షుడు గొరపల్లి రాము, ఉపాధ్యక్షుడు ఎల్లపు సూరిబాబు, ప్రధాన కార్యదర్శి కనకల శివ, చింతపాలెం సర్పంచ్ మాకెన నవీన్‌పాత్రుడు, క్లస్టర్ ఇన్‌చార్జి పొట్నూరు వెంకట రత్నాజీ, ఎంఈఒ, సూపర్‌వైజర్ , అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఫోక్స్ చట్టం కేసులో 20 సంవత్సరాలు శిక్ష, ఆరువేల జరిమానా

**రామభద్రపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త :** మండలంలోని రొంపల్లి గ్రామానికి చెందిన 11 ఏళ్ళ బాలికను రామభద్రపురం మండలానికి చెందిన బవిరెడ్డి రవితేజ మాయమాటలు చెప్పి పరిచయం పెంచుకుని బాలికను తన ఇంటికి తీసుకుని వెళ్ళి అత్యాచారానికి పాల్పడినట్లుగా బాలిక తల్లి రామభద్రపురం పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్.ఐ కృష్ణమూర్తి ఫోక్స్ చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ కేసుకు అప్పటి దిశా మహిళా డిఎస్పీ త్రినాథ్ దర్యాప్తు చేసి నిందింతుడిని అరెస్టు చేసి కోర్టు హాజరు పరిచారు. మైనర్ బాలికపై అత్యాచారం పాల్పడినట్లుగా నేరం రుజువు కావడంతో విజయనగరం స్పెషల్ జడ్జి ఫోక్స్‌కోర్టు కె.నాగమణి నిందితుడికి 20 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష, ఆరు వేల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ఈ కేసులో నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసువారి తరపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శంకరరావు వాదనలు వినిపించగా, బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీనివాసరావు పర్యవేక్షణలో దిశా సిఐ నాగేశ్వరరావు, రామభద్రపురం ఎస్.ఐ జ్ఞానప్రసాద్, కోర్టు హెడ్ కానిస్టేబుల్ జి.ఎస్.ప్రసాద్ ఇతర అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు.

### మొండెంఖల్ పిహెచ్‌సిని తనిఖీ చేసిన

# డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ జగన్మోహన్ రావు



**కురుపాం, ఆగస్టు 7 ప్రభాతవార్త :** మొండెంఖల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ టి.జగన్మోహనరావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధులతో ప్రతీ రోజు ఎంత మంది ఆసుపత్రికి వస్తున్నారు. నిర్వహిస్తున్న ఆరోగ్య తనిఖీలు, పరీక్షలు, ఆ ప్రాంతాల్లో ఏ మేరకు నివారణ చర్యలు చేపడుతున్నారు తదితర వివరాలపై ఆరా తీశారు. ల్యాబ్ రికార్డులు తనిఖీ చేసి మలేరియా జ్వరాల నమోదు వివరాలను పరిశీలించి క్షేత్రస్థాయి నిర్ధారణ పెంచాలన్నారు. మందుల లభ్యతను అడిగి తెలుసుకున్నారు. కుక్క కాటు, పాముకాటు, అత్యవసర చికిత్సకు అవసమైన మందులు పిహెచ్‌సిలో కొరత లేకుండా సిద్దంగా ఉంచాలన్నారు. పిహెచ్‌సిలో ప్రసవం జరగే వార్డులో ఉన్న బాలింత, శిశు ఆరోగ్య పరిశీలన చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహన్ అక్కడ రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ హర్ష, ఎపిడిమిక్ ఈఓ సత్తిబాబు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

### నేడు ఎస్ఎంసి ఎన్నికలు

# ఆధిపత్యం కోసం అధికార పార్టీ కసరత్తు



**గజపతినగరం, ఆగస్టు 7 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో గురువారం స్కూల్ మేనేజ్‌మెంటు కమిటి (ఎస్ఎంసి) ఎన్నికలు జరుగునున్నాయి. ఇందులో భాగంగానే మండలంలోని 42 ప్రాథమిక, 5 ప్రాథమికోన్నత, 8 ఉన్నత పాఠశాలల్లో ఎన్నికలు నిర్వహించేందుకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సర్వం సిద్దం చేవారు. అయితే ఈ ఎన్నికలకు సంబంధించి ఎటువంటి రాజకీయ ప్రమేయం లేకపోయినా అధికార తెలుగుదేశం పార్టీనాయకులు మాత్రం ఎన్నికలకు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఆ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత గ్రామ స్థాయిలో జరుగుతున్న తొలా ఎన్నికలు కావడంతో తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించాలనే లక్ష్యంతో టిడిపి శ్రేణులు పనిచేస్తున్నారు. ఇందులో భాగంగానే గత కొద్ది రోజుల క్రితం ఆ పార్టీ నియోజక వర్గ అధినాయకుడు కొండపల్లి కొండలరావు మండలాల వారీగా సమావేశాలు నిర్వహించి పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ ఆదేశాల మేరకు మండల స్తాయిలో కూడా ఆయా నాయకులు పనిచేస్తున్నారు. అయితే మండలంలో కెంగువ, రామన్నపేట, వేమలి,పురిటపెంట గ్రామాల్లో గల పాఠశాలల్లో పోటీ అనివార్యంగా కనిపిస్తున్నది. కొన్ని చోట్ల వైకాపా నాయకులు డిమాండ్‌ను టిడిపి శ్రేణులు తిరస్కరించడంతో పోటీ రసవత్తరంగా మారే అవకాశం కనిపిస్తున్నది. గత ఐదేళ్లగా కెంగువ ప్రాథమికోన్నత పాఠశాలలో ఎటువంటి కమిటి ఏర్పడకపోవడంతో ఈ దఫా అక్కడ ఎన్నికలు జరిగేలా చూసేందుకు బుధవారం ఎంపీడీఓ జయంతి ప్రసాద్, తహసీల్దార్ రత్నకుమార్, ఉప తహసీల్దార్ సత్యనారాయణ అక్కడి నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ ప్రయత్నం ఏమేరకు ఫలిస్తుందో చూడాలి మరి.

# అన్న క్యాంటీన్లను పరిశీలించిన ఎమ్మెల్యే అదితి



**విజయనగరం, ఆగస్టు 7 ప్రభాతవార్త ప్రతినిధి** ఆగస్టు 15వ తేదీ నుంచి ప్రారంభించ నున్న అన్న క్యాంటీన్ల స్థితిగతులను విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజు బుధ వారం పరిశీలించారు. ముందుగా ఘోషా ఆస్పత్రిలో ఏర్పాటు చేస్తున్న అన్న క్యాంటీన్‌ను, అనంతరం నగర పాలక సంస్థ సమీపంలో ఉన్న క్యాంటీన్‌ను, అనంతరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేస్తున్న క్యాంటీన్‌ను ఆమె సందర్శించారు. పున: నిర్మాణంలో ఉన్న క్యాంటీన్ల పనులను ఆమె ఈ సందర్భంగా సమీక్షించారు. పనుల వివరాలను ఆమె అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఆదేశానుసారం అన్న క్యాంటీన్లను ఈనెల 15వ తేదీ నుంచి పున: ప్రారంభం కానున్నాయన్నారు. పార్టీ నాయకులు ఐవీపీ రాజు, పూసపాటి రాజేష్ బాబు, ప్రసాదుల లక్ష్మీ వర ప్రసాద్, అవనాపు విజయ్, ఆల్తి బంగారుబాబు తదితరులు కూడా ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఉన్నారు.

# నాలుగు వేల మంది జనసేన పార్టీ సభ్యత్వం



**శృంగవరపుకోట, ఆగస్టు 7 ప్రభాతవార్త :** జనసేనపార్టీ అధినేత రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలు మేరకు నాలుగో విడత నిర్వహించిన పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమానికి సంబందించి ఎస్.కోట నియోజకవర్గంలో సుమారు నాలుగు వేల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారని ఎస్.కటో నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి వబ్బిన సత్యనారాయణ తెలిపారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నియోజకవర్గంలో పార్టీ నాయకులు, వాలంటీర్లు, జనసైనికులు అహర్నిశలు కృషి చేశారని వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# గిరిజనులకు జివో నెంబర్-3 అవసరం

### - మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర



**సాలూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త :** గతంలో గుమ్మిడి సంధ్యారాణి టీడీపీ ప్రభుత్వం వస్తే తప్పకుండా జివోనెంబర్ 3 అమలు చేస్తామని నియోజకవర్గ గిరిజనులకు భరోసా ఇచ్చారని ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రి సంధ్యారాణి ఆ మాట నిలబెట్టుకోవాలని మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర డిమాండ్ చేశారు. బుధవారం ఆయన నివాసం వద్ద విలేకర్లతో మాట్లాడుతూ గతంలో నియోజకవర్గంలో షెడ్యూల్ గ్రామల కోసం సుమారు 300 రోజులు గిరిజనులు నిరాహారదీక్షలు దర్నాలు చేయడం జరిగిందని దానికి మంత్రి సంధ్యారాణి, అప్పటి మాజీ ఎమ్మెల్యే భంజ్‌దేవ్ కూడా మద్దతు పలికారని తెలిపారు. అప్పుడు హామీ ఇచ్చిన ప్రకారం టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది కాబట్టి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అలాగే విద్యాశాఖమంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్ళి జీవోనెంబర్ 3 అమలు చేసే బాధ్యత గిరిజన సంక్షేమశాఖ మంత్రి సంధ్యారాణిపై ఉందన్నారు. గిరిజనులకు మంచి కోరేవారైతే వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# తల్లిపాలు పిల్లలకు అమృతంతో సమానం

### ఘనంగా తల్లిపాలు వారోత్సవాల ముగింపు ర్యాలీ



**గరగుబిల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త :** తల్లిపాలు పిల్లలకు అమృతం అని, అదే విధంగా తల్లిపాలు పుట్టిన వెంటనే పిల్లలకు అందించాలని మండల పరిషత్ అధక్షుడు ఉరిటి రామారావు, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిచర్ల బాపూజీ నాయుడులు అన్నారు. తల్లిపాలు వారోత్స వాలు ముగింపు సందర్భంగా కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గరుగుబిల్లి మండల అంగన్వాడీ కార్యకర్తలు బుధవారం మండల కేంద్రంలో బారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాలు ప్రాముఖ్యత తెలిజేస్తే నినాదాలు చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎంపిపి రామారావు, జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీ నాయుడులు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపుల తల్లి పాలు తాగించాలని, ఇందులో బిడ్డకు కావాల్సి న పోషకాలు ఉంటాయని, ఆ పాలు తాగిన పిల్లలలో వ్యాధి నిరోధకశక్తి ఎక్కువగా ఉంటుందన్నారు. కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి గొట్టాపు సుగుణకుమారి మాట్లాడుతూ మన దేశంలో ఆసుపత్రి ప్రసవాలలో నలబైశాతం మందికి మాత్రమే పుట్టిన వెంటనే తల్లిపాలు పడుతున్నారన్నారు. ఈ విషయంలో తల్లులకు అవగాహన కల్పించాల్సి న అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ప్రతినిధి దేవాతి జోజి, పిహెచ్‌సి డాక్టర్ ఎస్.సంతోష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్‌పై పట్టు సాధించాలి




**గరివిడి, ఆగస్టు 7 ప్రభాతవార్త :** విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్‌పై పట్టు సారించాలని స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ ఉద్బోదించారు. జీవన నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలని ఆయన సూచించారు. గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో జీవన నైపుణ్యాలు కమ్యూనికేషన్ స్కిల్స్‌పై డిప్లమో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు బెంగుళూరుకు చెందిన ఇన్ఫోసిస్ సౌజన్యంతో నెల రోజుల పాటు జరిగిన శిక్షణా కార్యక్రమం బుధవారం ముగిసింది. కార్యక్రమంలో పాల్గన్న ప్రిన్సిపాల్ జాషువా జయప్రసాద్ ఉపన్యసిస్తూ విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్‌పై పూర్తి స్థాయి పట్టుసారించాలన్నారు. ఎస్‌బిబిఎస్ ఫౌండేషన్ ప్రతినిధులు టి.ప్రత్యూష, పి.శాంతిలతలు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు అనేక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శిక్షణలో అవగతం చేసుకున్న అంశాలపై ప్రదర్శించిన స్కిట్ ఆహూతులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, పరిపాలన అధికారి జి.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అనస్థీషియా విద్యార్థులకు కొత్త కోర్సులపై అవగాహన



**నెల్లిమర్ల, ఆగస్టు 7 ప్రభాతవార్త :** అనస్థీషియా విద్యార్దులకు కొత్తకోర్సులపై అవగాహన కలిగి ఉండాలని సెంచూరియన్ విశ్వ విద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్‌కుమార్ మహంతి అన్నారు. రానున్న కాలంలో ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేపడతామని అన్నారు. బుధవారం మూడు, ఐదో సెమిస్టర్ విద్యార్దులకు నూతన కోర్సులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.పల్లవి, రిసోర్స్‌పర్సన్‌లుగా డాక్టర్ సివికెవి చైతన్య,కె.వి.కళ్యాణ్, ప్రీతం పరిడా,డాక్టర దేవికారాణి, డాక్టర్ మాధవి తదితరులు వ్యవహరించారు.



# రోగులకు రొట్టెలు పంపిణీ

**గరగుబిల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త :** పార్వతీపురం మన్యం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు పుట్టిన రోజు సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం బిజెపి నాయకులు రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడు తుమ్మగంట రాము, బిజెపి నాయకులు పెద్దిరెడ్డి గౌరినాయుడు, పెంట సురేష్, పెద్దిరెడ్డి అశోక్, అప్పలనాయుడు తదితరులు రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అదేవిధంగా మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పెన్‌లు, వాటర్ పెయింట్స్‌ను ప్రధానోపాధ్యాయులు పి.మాలతి, ఉపాధ్యాయులు పి.శివరామకృష్ణల ఆధ్వర్యంలో అందజేశారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

# ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించాలి

### - అధికారులను ఆదేశించిన కలెక్టర్ అంబేద్కర్



**విజయనగరం, ఆగస్టు 7 ప్రభాతవార్త ప్రతినిధి :** ఇకపై అన్ని తహశిల్దార్ కార్యాలయాల్లోను, రెవెన్యూ డివిజన్ స్థాయిలో గ్రీవి యెన్స్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించాలని కలెక్టర్ అంబేద్కర్ అధికారు లను ఆదేశించారు. ఆర్డీవోలు, తహశిల్దార్లు, ఇతర రెవెన్యూ అధికారులతో ఆయన బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ గ్రీవియెన్స్‌లో వచ్చిన వినతులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఒకవేళ పరిష్కరించలేని సమస్యలేమైనా ఉంటే అందుకు కారణాలను సవివరంగా ఫిర్యాదుదారుడికి తెలియచేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని రెవెన్యూ ఉద్యోగుల సంఖ్య, ఖాళీలు, రేషన్ డిపోలు, కుల వివాదాలు, రెవెన్యూ రికవరీ యాక్ట్, రెవెన్యూ భవనాల స్థితిగతులు తదితర అంశాలను ఆయన ఈ సందర్భంగా సమీక్షించారు. అనంతరం ఆ యా అంశాలకు సంబంధించి డీఆర్వో అనిత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ గృహ నిర్మాణం కోసం ఇప్పటి వరకూ సేకరించిన భూముల వివరాలు, రూపొందించిన లేఅవుట్లు, పంపిణీ చేసిన ఇళ్ళ స్థలాలు, ఖాళీగా ఉన్న స్థలాల వివరాలు అందించాలని అధికారులను ఆదేశించారు. కౌలు రౌతులకు గుర్తింపు కార్డుల జారీ ప్రక్రియ శత శాతం పూర్తి చేయాలని చెబుతూ రేషన్ డీలర్లకు సంబంధించి త్వరలో ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ కానున్నాయని పేర్కొన్నారు.

# ఉప విద్యాశాఖాధికారి ఆకస్మిక తనిఖీ



**బాడంగి, ఆగస్టు 7 ప్రభాతవార్త :** స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను బొబ్బిలి డివిజన్ ఉప విద్యాశాఖాధికారి కె.మోహనరావు ఆకస్మికంగా పరిశీలించారు. ఈ పరిశీలనలో గురువారం జరగనున్న తల్లి దండ్రుల కమిటీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని ఓటర్లు అందరూ హాజరయ్యేలా చూడాలని తెలుపుతూ ఓటర్ల లిస్టును పరిశీలించారు. ఈ పరిశీలనలో అతని వెంట ఇన్‌చార్జి హెచ్ఎం లక్ష్మి, ఉపాధ్యాయులు, ఈశ్వరరావు, సత్యనారాయణ, రమేష్, రామారావు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలపై పోలీసులు తనిఖీలు



**బొబ్బిలి, ఆగస్టు 7 ప్రభాతవార్త :** అక్రమ మాధక ద్రవ్యాలుపై పోలీసు పట్టణ చివారులో పాతబొబ్బిలి వద్ద నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలతో బొబ్బిలి డిఎస్పీ బి శ్రీనివాసరావు ఆద్వర్యంలో , బొబ్బిలి సిఐ ఎం నాగేశ్వరరావు తన సిబ్బందితో ఒరిస్సా ప్రాంతాల నుంచి వచ్చే వాహానాలను చెక్ చేస్తున్నారు. అక్రమ మాదక ద్రవ్యాలు, గంజాయి నాటు సారా,డ్రగ్స్ మత్త పానీయాలు అక్రమరవాణాపై ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను అనుసరించి పోలీసులు పక్కా ప్రణాలికతో 24గంటలు పరివేక్షణ చేస్తున్నారు. పాత బొబ్బిలి జంక్షన్‌వద్ద చెక్ పోష్టు ఏర్పాటుచేసి తని ఖీలు చేస్తున్నారు.

# సంస్థానం ఉన్నత పాఠశాలలో ఓపెన్ బ్యాట్‌మెంటన్ పోటీలు



**బొబ్బిలి, ఆగస్టు7 ప్రభాతవార్త :** స్థానిక సంస్థానం ఉన్నతపాఠశాలో ఆర్‌జివికె రంగారావు బహుదూర్ జన్నదిన సందర్బంగా బ్యాట్‌మెంటన్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈపోటీలు 7,8తేదీలలో నిర్వహించనున్నారు. ఈకార్యక్రమంలో సంస్థానం పాఠశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు అద్వర్యంలో నిర్వహిస్తున్నారు.

# నేడు తారాపురంలో గ్రామ సందర్శన

**రామభద్రపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త :** కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గురువారం జరిగే గ్రామ సందర్శన కార్యక్రమం గురువారం తారాపురం గ్రామంలో గ్రామంలో జరగనున్నట్లు స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి సి.హెచ్ ఈశ్వరమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రత్యేక అధికారి కె.గోవిందరావు ఆధ్వర్యంలో మండల స్థాయి అధకిఆరులు అందరూ పాల్గొనాలని ప్రజల సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు.

# వరిలో తెగుళ్లు రాకుండా జాగ్రత్తలు పాటించాలి



**దత్తిరాజేరు, ఆగస్టు 7 ప్రభాతవార్త :** వరిలో తెగులు రాకుండా రైతులు పాటించాల్సి న జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరగిందని వ్యవసాయ అధికారి అనురాధ అన్నారు. మండలంలోని ఇంగిలాపల్లి గ్రామంలో రైతులు పొలాలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు యాజమాన్య పద్దతులు పాటించాలని తెలిపారు. వర్షాలు వల్ల కలుపు సమస్య పెరిగే అవకాశం ఉందన్నారు. కాబట్టి నివారణ కోసం ఎకరాకు 500 లీటర్ల మిల్లీమీటర్ల ప్రీటిలక్లోర్ 500 మిల్లి నీటిలో కలిపి ఆ ద్రావణాన్ని ఎకరాకు 20 కిలోల పొడి ఇసుక వేసుకుని కలిపి నాటిన మూడు ఐదు రోజుల్లో పలాసలగా నీరు ఉంచి సమానంగా చల్లాలన్నారు. వరినాట్లు నాటిన తరువాత ప్రతి రెండు మీటర్లకు 20 సెంటీమీటర్లు బాటలు తీయడం వల్ల పైరకు గాలి వెలుతురు బాల ఉధృతి కొంతవరకు అదుపు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

### జరజాపుపేటలో ఘనంగా సంతోషిమాత

# ఆలయ ప్రతిష్టా మహోత్సవాలు ప్రారంభం



**నెల్లిమర్ల, ఆగస్టు 7 ప్రభాతవార్త :** నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటలో సంతోషిమాత బింబ, శిఖరాలయ ప్రతిష్టా మహోత్స వాలు బుధవారం ఉదయం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అంతకు ముందు గ్రామానికి చెందిన భక్తులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున ఊరేగింపుగా గ్రామ ముఖద్వారానికి వెళ్లి శుక్రవారం ప్రతిష్టించనున్న సంతోషిమాత విగ్రహాన్ని మేళతాళాలు, వేదమంత్రాల మధ్య ఆలయం వద్దకు తీసుకువచ్చారు. సాయంత్రం మత్స్యంగ్రహణం, అంకురారోపణ, అగ్ని ప్రతిష్టాపన, ధ్వజారోహణం, బలిహరణ , నీరాజన మంత్ర పుష్పాలు తదితర కార్యక్రమాలను వేదపండితులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను వేదపండితులు బాదంపూడి నాగరామలింగేశ్వర శర్మ (నాగబాబు) పర్యవేక్షణలో బాదంపూడి శేఖర్ శర్మ, వెలపలపల్లి హర్షవర్ధన్ నిర్వహించారు. ఆలయ కమిటి ప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ ప్రతిష్టా మహోత్స వాలు మూడు రోజుల పాటు జరుగునున్నాయి.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి : ఎమ్మెల్యే అశోక్



కంచిలి, ఆగస్టు 7 ప్రభాతవార్త : విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబు కోరారు. బుధవారం కంచిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యాశాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్‌బాబు విద్యార్థుల కోసం ఉచితంగా అందజేస్తున్న పాఠ్యపుస్తకాలను, నోట్సు పుస్తకాలను ఎమ్మెల్యే అశోక్‌బాబు విద్యార్థులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ నారా లోకేష్‌బాబు విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేందుకు ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా బాగా రాణించాలని తాము చదువుకున్న పాఠశాలకు, రాష్ట్రానికి మంచి పేరు తేవాలని కోరారు. కార్యక్రమంలో మాదిన రామారావు, బంగారు కురయ్య, మద్దిల కేశవరావు, మద్దిల ఆనంద్, మద్దిల భాస్కరరావు, పి.చిన్నబాబు, ఎంఎం పట్నాయక్, బి.పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈదుపురంలో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు



ఇచ్ఛాపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త : మండలం ఈదుపురం పంచాయతీలో పోలీస్ పికెటింగ్ కొనసాగుతుంది. ఇటీవల రెండు వర్గాల మధ్య ఘర్షణ తలెత్తగా పోలీసులు గ్రామంలో పికెటింగ్ ఏర్పాటు చేశారు. గురువారం పాఠశాల విద్యాకమిటీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో కాశీబుగ్గ డిఎస్పీ పాత్రుని శ్రీనివాసరావు గ్రామాన్ని పరిశీలించారు. ఇరు వర్గాలను పిలిచి కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రశాంత వాతావరణానికి సహకరించాలని కోరారు. సర్పంచ్ నర్తు వరప్రసాద్, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డిలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానంతోనే ఆధునిక సమాజ అభివృద్ధి




కాశీబుగ్గ, ఆగస్టు 7 ప్రభాతవార్త : సాంకేతిక పరిజ్ఞానంతోనే ఆధునిక సమాజ అభివృద్ధి, మనుగడ ముడిపడి ఉందని తద్వారా జీవనం సులభతరం చేయడంతో పాటు భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను అధిగమించవచ్చని బ్రాహ్మణతర్లా హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్వి రమణారావు అన్నారు. బుధవారం పలాస మండలంలోని బ్రాహ్మణతర్లా హైస్కూల్‌లో టిసిఎస్ (టాటా కన్సల్టేన్సీ సర్వీసెస్) కంపెనీవాళ్లు టాటా బిల్డింగ్ ఇండియా పాఠశాల వ్యాసరచన పోటీల్లో భాగంగా స్మార్ట్ ఇండియా నిర్మాణంలో యువత పాత్ర అనే అంశంపై విద్యార్థులకు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం సాధించిన వారికి మెడల్స్‌తో పాటు ప్రశంసాపత్రాలు అందించారు. ప్రధానోపాధ్యాయులు ఎస్‌వి రమణారావు, టిసిఎస్ సభ్యులు భుజంగరావు ఆధ్వర్యంలో జరగగా సీనియర్ ఉపాధ్యాయులు అప్పన్న ఈశ్వర రావు, ఉపాధ్యాయ సిబ్బంది మధుబాబు, కొయ్యల శ్రీనివాసరావు, పద్మలోచనం, జనార్ధనరావు, పద్మ, చంద్రశేఖర్, శివప్రసాద్, ఈశ్వర్, యామిని, మెహర్ సుధ, కిషోర్, రజనికుమారి, జ్యోతమ్మ, కృష్ణవేణి, చిన్నారావు, లక్ష్మిభాయి, విష్ణాచారి, రవితేజ, కోటేశ్వరరావు, తులసిరాణి పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యానికి విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు

### - ఎస్ఐ ఫక్రుద్దీన్ హెచ్చరిక



వీరఘట్టం, ఆగస్టు 7 ప్రభాతవార్త : వీరఘట్టాన్ని ఎంతో సుందరంగా తీర్చిదిద్దాలని, పారిశుద్ధ్యానికి విఘాతం కల్పిస్తే చర్యలు తప్పవని ఎస్సై ఫక్రుద్దీన్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన పరిసరాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జంక్షన్ వద్ద జొన్నపొత్తులు తొక్కులతో మెయిన్‌రోడ్డులో చిందరవందరగా ఉన్న దృశ్యాన్ని చూసి ఆయన చలించిపోయి ప్రజలకు ఒక ప్రకటన చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే రోగాలను దూరంగా ఉంచవచ్చునని ఇందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. భవిష్యత్తులో రహదారులపై ఇటువంటి చెత్తా చెదరాలను వేస్తే చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. లా అండ్ ఆర్డర్ పరిరక్షించడంతో పాటు పరిసరాలపై కూడా దృష్టి సారించడం పట్ల ప్రజలు ఎస్సైకు ప్రత్యేక అభినందనలతో ముంచెత్తుతున్నారు.

## గ్రామాల్లో తల్లిపాలు ఆవశ్యకతపై అవగాహన కల్పించాలి

### - ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్



రణస్థలం, ఆగస్టు 7 ప్రభాతవార్త : తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమని, పిల్లల సక్రమమైన అభివృద్ధికి తల్లిపాలు దోహదపడతాయని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు సూచించారు. స్త్రీ శిశు సంక్షేమశాఖ, చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ ఝాన్సీ ఆధ్వర్యంలో మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రపంచ తల్లిపాలు వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలు రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయని ఈ తల్లిపాలే శిశువుకు సంజీవినిగా ఉపకరిస్తూ ఆరోగ్యంతో భావి పౌరులుగా తయారయ్యేందుకు దోహదపడుతుందన్నారు. ఐసిడిఎస్ పీఓ ఝాన్సీ మాట్లాడుతూ ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే బిడ్డకు ఇవ్వాలన్నారు. అనంతరం కొంతమంది గర్భిణీలకు సీమంతాల కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్ ప్రసాధరావు, ఇన్ చార్జ్ ఎంపీడీఓ ధనుంజయరావు, ఎన్డీయే నాయకులు పిసిని జగన్నాధంనాయుడు, డీజీఎం ఆనంద రావు, లంక శ్యామలరావు, రౌతు శ్రీనివాసరావు, దుమ్ము అశోక్, మండపాక కనకారావు పాల్గొన్నారు.

## శాంతినికేతన్ స్కూల్‌లో ఠాగూర్ వర్ధంతి వేడుకలు



ఇచ్ఛాపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త : స్థానిక శాంతినికేతన్ స్కూల్‌లో విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి వెలిగించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి, స్కూల్ మేనేజర్ కెసిపూరి, సురేఖ పట్నాయక్, పద్మజ, తనూజ, తేజస్, హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు అందజేయాలి



కోటబొమ్మాళి, ఆగస్టు 7 ప్రభాతవార్త : మండలంలో కౌలు రైతులందరికీ కౌలు గుర్తింపు కార్డులను అందజేయాలని స్థానిక తహశీల్దార్ బి.అప్పలరాజు అన్నారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఈ-పంట నమోదుపై గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతులు గుర్తింపు కార్డు పొందడం ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని రకాల సదుపాయాలు, రాయితీలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు, అర్టికల్చర్ అధికారి కె.సునీత, గ్రామ రెవెన్యూ అధికారులు, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రణస్థలం, ఆగష్టు 7ప్రభాతవార్త : విద్యుత్ లైన్లకు ఇబ్బందిగా ఉన్న చెట్లును తొలగించడం పాటు ఇతర మరమ్మత్తులు చేపట్టుకు గాను రణస్థలం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల మండల కేంద్రం జెఆర్‌పురం, గరికిపాలేం, గొల్లపేట, బావరాజుపాలేం, వైఎస్సార్ కాలనీ, దిగువ రణస్థలం గ్రామాలకు గురువారం ఉదయం 9గంటల నుంచి మద్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎస్ బయ్యన్‌నాయుడు తెలిపారు. అలాగే ఎర్రవరం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల గోసాం, కృష్ణాపురం, మహంతిపాలేం, గొర్లెపేట, చుక్కపేట, లంకపేట ఎన్‌జిపురం గ్రామాలకు కూడా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌పై విచారణ



ఆముదాలవలస, ఆగస్టు 7 ప్రభాతవార్త : మండలంలోని తోటాడ పంచాయతీ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పైడి సత్య నారాయణపై ఉపాధి హామీ ఏపీడీ కె.లోకేష్ బుధవారం సచివాలయంలో విచారణ చేపట్టారు. ఫీల్డ్ అసిస్టెంట్ సత్య నారాయణ గ్రామంలో దొంగ మస్టర్లు వేసి సొమ్ము చేసుకున్నారని ఇటీవల ఉపాధిహామీ పీడీకి గ్రామస్తులు తాండ్ర రంగారావు, రమణమ్మతో పాటు మరో 13 మంది ఫిర్యాదు మేరకు ఏపీడీ కె.లోకేష్ గ్రామంలో విచారణ చేపట్టారు. పైడి సత్యనారాయణ ఉపాధి కూలీలకు జాబ్‌కార్డులు ఇవ్వడం లేదని, పని దగ్గరకు రాకుండా ఇంటి నుంచే మస్టర్లు వేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఉపాధి పనులకు రాని వారి పేర్లు కూడా రాసి సొమ్ము చేసుకున్నారని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. సత్య నారాయణపై గతంలో కూడా ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని ఆరోపించారు. బినామీ మస్టర్‌లతో నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరిగిందని వివరించారు. బాధితులు తెలిపిన వివరాలన్నీ నమోదు చేసుకున్నామని తదుపరి చర్యలు నిమిత్తం జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపుతామని వారి ఆదేశాల మేరకు చర్యలు ఉంటాయని ఏపీడి కె.లోకేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఎస్.అప్పల నరసమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేశుపురంలో సబ్సిడీ ఎరువులు పంపిణీ



ఇచ్ఛాపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త : మండలం కేశుపురం రైతు సేవా కేంద్రం వద్ద సబ్సిడీ ఎరువులను పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు యూరియా, డిఎపి బస్తాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు భవానీశంకర్, విఆర్వో శంకర్, దక్కత కామేశ్వరరావు, నరేంద్ర, పురుషోత్తం, హరికృష్ణ, నీలాద్రి, హేమసుందర్, తిమ్మరాజు, శ్యామసుందర్, తిరుపతి, మన్మధ, ధర్మ, గణేష్, నూకరాజు, వాసు, తదితరులు పాల్గొన్నారు.

## రాజాం రూరల్ సీఐగా ఉపేంద్ర



రాజాం, ఆగస్టు 7 ప్రభాతవార్త : రాష్ట్రంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ల బదిలీలలో భాగంగా ప్రస్తుతం రాజాం గ్రామీణ సీఐగా పని చేస్తున్న శ్రీనివాసరావును విజయనగరం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. గతంలో రాజాం గ్రామీణ సీఐగా పని చేసిన ఉపేందర్ మరల అదే స్థానానికి బదిలీ చేశారు. ఆయన ప్రస్తుతం ఎస్.కోట సీఐగా పని చేస్తున్నారు. ఆయన రెండోసారి రాజాం గ్రామీణ సీఐగా బాధ్యతలు చేపట్టినందుకు గాను పోలీస్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## 9న విద్యుత్ సరఫరాకు అంతరాయం



జలుమూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త : జలుమూరు సబ్‌స్టేషన్ పరిధిలో గల 11కెవి శ్రీముఖలింగం ఫీడర్ చెట్టుకొమ్మలు తొలగించే నిమిత్తం ఈ నెల 9 శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జలుమూరు మండల పరిధిలో గల కిల్లివానిపేట, పెద్దనామానపేట, చిన్న నామానపేట, గంగాధర్‌పేట, సుబ్రహ్మణ్యపురం, వెంకటాపురం, జోనంకి, ఊడికలపాడు, టి.లింగాలపాడు, తలతరియా, ఎర్రన్నపేట, తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నలిపివేయబడును. కావున ప్రజలు సహకరించాలని టెక్కలి విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.శంకరరావు కోరారు.

## ఏఐ వాషింగ్ మెషిన్‌ను తీసుకొస్తున్న శామ్‌సంగ్

టెక్కలి, ఆగస్టు 7 ప్రభాతవార్త : శామ్‌సంగ్ భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్. ఈ రోజు భారతీయ మార్కెట్ కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన దాని రాబోయే ఏఐ ఆధారిత లాండ్రీ స్పెషలిస్ట్‌ను ప్రవేశపెట్టింది. శామ్‌సంగ్ ఈ తాజా ఆవిష్కరణతో భారతీయ కస్టమర్లకు వాషింగ్ అనుభవాన్ని మార్చడానికి సిద్ధంగా ఉంది. రోజువారీ దినచర్యలలో అత్యాధునిక సాంకేతికతను సజావుగా అనుసంధానించే దాని సామర్థ్యంతో, ఏఐ శక్తితో కూడిన కొత్త వాషింగ్ మెషిన్ ప్రక్రియను సరళంగా మరియు మరింత ప్రభావవంతంగా చేయడం ద్వారా లాండ్రీలో గొప్ప మార్పులకు హామీ ఇస్తుంది. శామ్‌సంగ్ సౌలభ్యాన్ని పునరుద్దరించాలని మరియు కస్టమర్‌లకు తక్కువతో ఎక్కువ కాలం మన్నే సామర్థ్యాన్ని అందించాలని కోరుకుంటుంది. ఆ లక్ష్యానికి ఈ ఆవిష్కరణ అనుగుణంగా ఉంది.

## రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

### - సీనియర్ మండల టీడీపీ నాయకులు తమ్మినేని



ఆముదాలవలస, ఆగస్టు 7 ప్రభాతవార్త : మండలంలోని రైతులందరికీ సాగునీరు నిరంతరం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని మండల టీడీపీ మాజీ ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని చంద్రశేఖర్ అన్నారు. బుధవారం ఈసర్లపేట వద్ద నిర్మించిన ఎత్తిపోతల పథకానికి మరమ్మతులు పనులను సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతిరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తమ్మినేని చంద్రశేఖర్ మాట్లాడుతూ టీడీపీ హయాంలో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. టీడీపీ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పాటు పడుతుందని వివరించారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ చొరవతో ఆధునీకరణ పనులు నిమిత్తం 6లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని వివరించారు. బొడ్డేపల్లి రాజగోపాలరావు వంశధార ప్రాజెక్టు 2008లో 20 ఆర్ ప్రాజెక్ట్ నిర్మించడం జరిగిందని డిఈ పద్మజ వివరించారు. అప్పట్లో 4800 ఎకరాలకు సాగునీరు అందించడం జరిగిందని, ఇప్పుడు 3150 ఎకరాలకు సాగునీరు అందుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో నూకరాజు, సనపల ఢిల్లేశ్వరరావు, తమ్మినేని అమర్నాథ్, బొడ్డేపల్లి లక్ష్మీనారాయణ, వంశధార అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## చురుగ్గా దేశాయ్ ఛానల్ పనులు.. ఆనందంలో అన్నదాత



బూర్జ, ఆగస్టు 7 ప్రభాతవార్త : ఆముదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆదేశాల మేరకు నీటి పారుదల శాఖ అధికారుల పర్యవేక్షణలో పాలకొండ మండలం అన్నవరం నుంచి బూర్జ మండలంలోని అల్లిన వరకు దేశాయ్ ఛానల్ సాగునీటి కాలువ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ పనులను తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వావిలపల్లి రాంజీ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో సాగునీటి కాలువలను పట్టించుకోకపోవడంతో పిచ్చిమొక్కలు, పూడికలతో పూర్తిగా నిండిపోయాయని, దీంతో రైతుల పంటలకు సకాలంలో సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అన్నదాత పంట పొలాలకు అవసరమైన సాగునీరు అందక పంటలు పండక దుర్భరమైన జీవితాన్ని అనుభవించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ఎమ్మెల్యే కూన రవికుమార్ రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తూ ముందుగా సాగునీటి కాలువ మరమ్మతు పనులు పూడికతీతలు పనులు చేపట్టేందుకు కంకణం కట్టుకున్నారన్నారు. ఎమ్మెల్యే నీటిపారుదల శాఖ అధికారులకు ఆదేశించడంతో తక్షణమే పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఎట్టకేలకు సాగునీటి పనులు చేపట్టడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు.

## దోమల నివారణకు ఫాగింగ్



పాతపట్నం, ఆగస్టు 7 ప్రభాతవార్త : పాతపట్నం గ్రామ పంచాయతీ పరిధిలోని పలు వీధులతో పాటు కస్తూర్బా హాస్టల్ వద్ద బుధవారం ఉదయం దోమల నివారణకు ఫాగింగ్ చేశారు. పంచాయతీ ఇన్‌చార్జ్ ఈఓ దిలీప్‌కుమార్ దగ్గరుండి ఈ కార్యక్రమాన్ని చేయించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ఈఓ దిలీప్‌కుమార్ మాట్లాడుతూ దోమలు విపరీతంగా పెరిగాయని, దీని వల్ల ప్రజలు అనారోగ్యానికి గురి కాకుండా ఉండటానికి ముందస్తు చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ప్రజలందరూ కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని దోమలు లేకుండా చూసుకోవాలన్నారు. దోమల వల్ల డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, విష జ్వరాలు తదితర వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున చుట్టుప్రక్కల మురికి నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



### ప్రధానికి తన లఘుచిత్రం వేసి

## చేనేత వస్త్రాన్ని బహుకరించిన ఎంపీ కలిశెట్టి



రణస్థలం, ఆగష్టు 7 ప్రభాతవార్త : జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా దేశ ప్రధాని నరేంద్రమోదీకి తన లఘుచిత్రం వేసిన చేనేత వస్త్రాన్ని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు బహుకరించారు. లఘు చిత్రాన్ని అందుకోవడం ఆనందంగా ఉందని ప్రధాని తెలిపారు. 40రోజుల పాటు శ్రమించి చేనేత వస్త్రంపై తన లఘు చిత్రాన్ని వేసిన శ్రీకాకుళం జిల్లా లావేరు గ్రామానికి చెందిన బాసిన నాగేశ్వర రావు, లక్ష్మి దంపతులకు అభినందనలు తెలిపినట్లు తెలియజేయాలని ప్రధాని ఎంపీ కలిశెట్టికి సూచించారు.

## ఆర్‌డబ్ల్యుఎస్ పాత కార్యాలయంలో ఫైళ్లు మాయం

### - తిరిగి స్వాధీనం చేసుకున్న పోలీసులు

### - కార్యాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే శిరీష



కాశీబుగ్గ, ఆగస్టు 7 ప్రభాతవార్త : స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమీపంలోని ఆర్‌డబ్ల్యుఎస్ పాత కార్యాలయంలో ఫైళ్లు మాయమైన ఘటనపై పోలీసులు తక్షణమే స్పందించి తిరిగి స్వాధీనం చేసుకున్నారని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. బుధవారం ఆ కార్యాలయాన్ని సందర్శించి చోరీ ఘటనకు సంబంధించిన అంశాలపై ఆరా తీశారు. కార్యాలయ వెనుకభాగంలోని కిటికీలో నుంచి కొంత మంది ఆగంతకులు లోపలకు వచ్చి ఫైళ్లను ఎత్తుకెళ్లిపోయారని, అయితే సమీపంలోని సీసీ పుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించి, ఆ ఫైళ్లను తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు ఆమెతో చెప్పారు. ఇటీవల కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ఫైళ్లు మాయమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు దృష్టి సారించారు. శిథిలావస్థకు చేరిన పాత ఫైళ్లను ఎందుకు దొంగిలించారనే అంశమై ప్రస్తుతం దర్యాప్తు కొనసాగు తోంది. ఆమెతో పాటు పోలీసు, ఆర్‌డబ్ల్యుఎస్ సిబ్బందితో పాటు టీడీపీ నాయకులు టంకాల రవిశంకర్‌గుప్తా, బడ్డ నాగరాజు, సప్ప నవీన్‌కుమార్, జోగ మల్లేష్, దడియాల నరసింహ తదితరులు ఉన్నారు.

## సమస్యలను తక్షణమే పరిష్కరించాలి : ఎమ్మెల్యే మామిడి



పాతపట్నం, ఆగస్టు 7 ప్రభాతవార్త : పాతపట్నం నియోజకవర్గంలోని పాతపట్నం, మెళియాపుట్టి, హిరమండలం, కొత్తూరు, ఎల్.ఎన్.పేట మండలాలకు చెందిన ప్రజా సమస్యలపై పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రజా దర్బార్ నిర్వహించారు. గత ప్రభుత్వ పాలనలో ప్రజా సమస్యలు గాలికి విడిచిపెట్టడంతో ప్రజా సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. ముఖ్యంగా ఐదు మండలాల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో రహదారుల సమస్యలు, విద్యుత్ కోతలు, తాగునీటి సమస్యలు ప్రధాన సమస్యలే ఎమ్మెల్యే దృష్టికి వచ్చాయి. వీటితో పాటు రేషన్‌కార్డులు కావాలని, గృహనిర్మాణాలు చేపట్టాలని, వృద్ధులు, వికలాంగుల, వితంతువులు వ్యక్తిగత ఫిర్యాదులు కూడా వచ్చాయి. ప్రభుత్వం మారడంతో స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు వచ్చి అనేక సమస్యలు సామాజిక సాంఘిక సమస్యలపై స్పందించి ఫిర్యాదులు ఇవ్వడం జరిగింది. ప్రజాదర్బార్‌లో ఆయా రెవెన్యూ, విద్యుత్‌శాఖ, ఆరోగ్యశాఖ, ఐటీడీఏ, ఐసిడిఎస్, మండల పరిషత్, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఆధ్యాత్మిక చింతన పెంపొందించాలి



కోటబొమ్మాళి, ఆగస్టు 7 ప్రభాతవార్త : గ్రామాల్లో ఆధ్యాత్మిక చింతన మరింతగా పెంపొందించాలని మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్ అన్నారు. బుధవారం మండలం నరసింగపల్లి గ్రామంలో గ్రామదేవత ఆలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో ఐకమత్యంగా ఉండి ఎటువంటి కార్యక్రమాన్ని అయినా దిగ్విజయంగా నిర్వహించుకోవాలని ప్రజల మధ్య విభేదాలు లేకుండా సోదర భావంతో మెలగాలని ఆయన అన్నారు. ఇందుకోసమే పూర్వీకులు దేవాలయాలు నిర్మించి ఏటా ఉత్సవాలు చేస్తుంటారని అందరూ కలగలుపుగా మెలిగేందుకు ఇటువంటి దేవాలయాలు ఉత్సవాలు ఎంతో దోహదపడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ, మాజీ సర్పంచ్‌లు సిమ్మ నారాయణరావు, మాజీ ఎంపీటీసీ అప్పలస్వామి పాల్గొన్నారు.

## తల్లిపాలు అమృతం కన్నా మిన్న : ఎమ్మెల్యే శిరీష



కాశీబుగ్గ, ఆగస్టు 7 ప్రభాతవార్త : మారుతున్న సమాజంలో పాశ్చాత్య సంస్కృతికి అలవాటు పడిపోతున్నామని, కానీ తల్లిపాలు బిడ్డకు అమృతం కంటే ఎక్కువని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పలాస ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో ఎమ్మెల్యే శిరీష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుతున్న పరిస్థితుల రీత్యా భార్యాభర్తలిరువురూ ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ఉంటూ కుటుంబాలను నెట్టుకొస్తున్న పరిస్థితులున్నాయన్నారు. బిడ్డకు తల్లిపాలే శ్రేష్టమని, రోగ నిరోధక శక్తిని పెంచుతాయన్నారు. తల్లిపాలు ప్రాముఖ్యతను గడపగడపకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉద్యోగులతోపాటు పాలకులపై కూడా ఉందన్నారు. ప్రభుత్వాలు మారినా, పార్టీలు ఏవైనా ఆయా ప్రాంతాల్లోని ప్రజాప్రతినిధులను కలుపుకుని ఈ తరహా మంచి కార్యక్రమాలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందని పిలుపునిచ్చారు. అంతకు ముందు పలువురు గర్భిణీలకు సామూహిక సీమంతాన్ని వేడుకగా చేపట్టారు. చిన్నారులకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించారు. ఆమెతో పాటు సిడిపిఓ లావణ్య, పిడి శాంతిశ్రీ, డిసిపిఓ రమణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, విఠల్‌రావు, బడ్డ నాగరాజు, లోడగల కామేశ్వరరావు, కుత్తుం లక్ష్మణ, అంగన్వాడీ కార్యకర్తలు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆముదాలవలస, ఆగస్టు 7 ప్రభాతవార్త : సరుబుజ్జిలి మండల పరిధిలో 9వ తేదీ శుక్రవారం 11కెవి ఎరగాం ఫీడర్ పరిధిలో చెట్టు కొమ్మలు, ట్రాన్స్‌ఫార్మర్స్ మరమ్మతులు చేయబడును. ఈ మేరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుంది. సరుబుజ్జిలి నుంచి గోనిపాడు, ఎ.ఎల్.నగర్, మతలబ్‌పేట పరిధిలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపి వేయబడును. ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.బయ్యనాయుడు తెలిపారు.

**CHANGE OF NAME & DATE OF BIRTH**

I, **SUVVARI HAMALATA** is legally wedded spouse of JC. No:313428K, Rank:SUB, **THAVITINAIDU SUVVARI** at D.No:62/3 Kammavaripeta Village & Ponnada Post, Etcherla Mandalam, Srikakulam - Dist, Pin-532408.Andhra Pradesh have changed my name and date of birth from **HEMALATHA S** to **SUVVARI HAMALATA**, and **DATE OF BIRTH** From **10.10.1985** To **01.01.1987 (zero one. Zero one one thousand nine hundred eighty seven).** Affidavit Date:22.07.2024 for all purpose.

8-8pg10.qxd:8-8pg10.qxd 1/1/02 5:48 AM Page 1



# పాకిస్థాన్ టెస్ట్ సిరీస్ రద్దు!

### పిసిబి ఆఫర్‌కు బంగ్లా నో రిప్లై

**ఢిల్లీ:** పాకిస్థాన్-బంగ్లాదేశ్ మధ్య త్వరలో జరగనున్న టెస్టు సిరీస్ క్యానిల్స్ చేయాలని దాదాపు నిర్ణయం ఖరారైంది. బంగ్లాదేశ్‌లో నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో ఆ జట్టు పర్యటన ప్రశ్నార్థకంగా మారింది. నిరసనకారుతో బంగ్లాదేశ్‌లో ఆందోళనలు మిన్నుంటుతున్నాయి. ఆందోళనకారులు దేశ వ్యాప్తంగా విధ్వంసం సృష్టిస్తున్నారు. ఇప్పటికీ అక్కడ ఇంకా పరిస్థితులు పూర్తి స్థాయిలో అదుపులోకి రాలేదు. ఇదే సమయంలో ఈ



నెల 21వ తేదీ నుండి బంగ్లాదేశ్-పాకిస్థాన్ జట్ల మధ్య రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ నిర్వహించేందుకు గతంలోనే షెడ్యూల్ ఖరారైంది. రావల్పిండి వేదికగా తొలి టెస్టు ఈ నెల 21 నుండి 25 తేదీ వరకూ, 30 నుండి సెప్టెంబరు 3వ తేదీ వరకూ కరాచీలో రెండో టెస్టు జరగాల్సి ఉంది. అయితే బాంగ్లాదేశ్‌లో ప్రస్తుతం జరుగుతున్న అల్లర్లు, ఆందోళనలతో విమానాల రాకపోకలు సైతం నిలిపివేశారు. ఈ పరిస్థితుల్లో బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు పాకిస్థాన్ పర్యటన జరపడంలో భద్రతాపరమైన సమస్యలు ఎదురవుతాయని, ఈ సమయంలో దేశం వదలి వెళ్లేంత రిస్క్ చేయడం ప్లేయర్లకు ఏ మాత్రం శ్రేయస్కరం కాదనే దిశగా ఆలోచన జరుగుతోంది. దీనికి తగినట్లుగా ఇప్పటికే బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మొర్తజా ఇంటిని ఆందోళన కారులు ధ్వంసం చేసి, నిప్పంటించారు. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ విడిచి వెళ్లడం కరెక్ట్ కాదని బంగ్లా జట్టు భావిస్తోంది. ఈ విషయమై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) స్పందిస్తూ బంగ్లాదేశ్ క్రికెటర్లను సురక్షితంగా పాక్‌కు తీసుకెళ్లడంతో పాటు, అదనంగా మరికొన్ని రోజులు ఆతిథ్యం ఇచ్చేందుకు కూడా తాము సిద్ధంగా ఉన్నట్లు పాక్ క్రికెట్ బోర్డు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు లేఖ రాసింది. రావల్పిండిలో బాంగ్లాదేశ్ ఆటగాళ్ల కోసం ప్రత్యేక సదుపాయాలు కూడా ఏర్పాటు చేస్తామని ఆఫర్ ఇచ్చింది. అయితే పాక్ క్రికెట్ బోర్డు రాసిన లేఖపై ఇంత వరకూ బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డునుండి ఎటువంటి స్పందన రాలేదు. బంగ్లా బోర్డు అధ్యక్షుడు కూడా దేశం విడిచి వెళ్లే పరిస్థితి లేకపోవడంతో, బోర్డు కార్యకలాపాలకు కూడా అంతరాయం ఏర్పడింది. కాగా 2019-2020లో బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు చివరిసారిగా పాకిస్థాన్‌లో పర్యటించింది


ఆట

# భారత్‌కు భారీ షాక్

## వినేశ్ ఫొగాట్‌పై అనర్హత వేటు

### పసిడి పతక ఆశలు ఆవిరి

### 100 గ్రాముల బరువు ఎక్కువతో నిర్ణయం



**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు భారీ షాక్ తగిలింది. పతకం సాధించే దిశగా చివరి అంచుకు చేరిన భారత్ స్టార్ రెజ్లర్ల వినేశ్ ఫొగాట్‌పై అనర్హత వేటు పడింది. ఫైనల్ పోరుకు ముందు బరువు కొలతల్లో తేడా ఉన్నట్లు ఒలింపిక్ సంఘం బుధవారం ఈ మేరకు నిర్ణయాన్ని తీసుకుంది. దీంతో పారిస్ ఒలింపిక్స్ రెజ్లింగ్ ఫైనల్‌కు చేరిన ఫొగాట్ పతకం సాధిస్తుందని భారీ ఆశలు, అంచనాలతో ఎదురు చూస్తున్న భారత్ అభిమానులకు అవన్నీ ఆవిరయ్యాయి. నంబర్ వన్ రెజ్లర్ సుసాకిపై విజయం సాధించి ఫైనల్‌కు చేరిన ఫొగాట్‌పై అనర్హత వేటు పడటం సర్వత్రా షాక్‌కు గురి చేసింది. 50 కేజీల విభాగంలో బుధవారం రాత్రి ఫైనల్‌లో ఫొగాట్ గోదాలోకి దిగాల్సి ఉంది. ఈ క్రమంలో ఆమె బరువును చూసిన ఒలింపిక్ నిర్వహకులు 100 గ్రాములు అదనంగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో వినేశ్‌పై అనర్హత వేటు వేస్తూ ఒలింపిక్స్ కమిటీ, రెజ్లింగ్ కమిటీలు నిర్ణయం తీసుకున్నాయి. "వినేశ్ ఫొగాట్ 50 కేజీల విభాగం నుండి అనర్హత వేటును ఎదుర్కోవాల్సి వచ్చింది. కేవలం కొన్ని గ్రాముల బరువు పెరగడంతో వేటు పడుపడింది. దయచేసి వినేశ్ ప్రైవసీకి భంగం కలగకుండా ప్రవర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. అనర్హత వేటు వార్తను పంచుకోవడం అత్యంత బాధాకర్మ" అని భారత్ ఒలింపిక్ అసోసియేషన్ (ఐఒఎ) ప్రకటించింది.

**అనర్హత వేటును సవాల్ చేసిన ఐఒఎ**

భారత్ స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌పై అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం, రెజ్లింగ్ కమిటీలు తీసుకున్న అనర్హత వేటు నిర్ణయంపై ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ సవాల్ చేసింది. ఒలింపిక్ అసోసియేషన్ నిబంధనల ప్రకారం పోటీ జరిగే రోజున బరువుతో పాటు, వైద్య పరీక్షలను నిర్వహించడం ఆనవాయితి. అయితే మంగళవారం రాత్రి సెమీస్ పోరులో తలపడిన ఫొగాట్ బుధవారం ఉదయానికే 100 గ్రాములు బరువు పెరగడంపైనా ఐఒఎ అనుమానాలు వ్యక్తం చేసింది. ఒక వేళ దీనిపై ఒలింపిక్ కమిటీ పున్ససమీక్షించకపోయినట్లయితే మాత్రం ఫొగాట్‌పై అనర్హత వేటు కొనసాగుతుంది. కాగా ఒలింపిక్ సంఘం నియమ, నిబంధనల ప్రకారం ఫైనల్ సమయంలో రెజ్లర్‌పై వేటు పడటంతో తన ప్రత్యర్థి అయిన మరో ఫైనలిస్ట్‌కు స్వర్ణం దక్కనుంది. అయితే రెండో స్థానంలో ఉన్న వారికి సిల్వర్ మెడల్‌ను మాత్రం ఎవరికీ కేటాయించకుండా అలాగే వదిలేస్తారు. రెండు కాంస్య పతాలను అందచేస్తారు. అందులో ఒకటి సెమీస్‌లో ఓడిన ఇద్దరు రెజర్లు కాంస్యం కోసం తలపడాల్సి ఉంటుంది. మరొకటి రెపిఛేజ్ రౌండ్‌లో ఢీకొట్టుకుని విజేతగా నిలిచిన రెజ్లర్‌కు దక్కనుంది. ఫైనల్‌కు చేరిన తొలి భారత రెజ్లర్‌గా ఘన సాధించిన ఫొగాట్ ఒలింపిక్ సంఘం నిర్ణయంతో పతకం లేకుండానే స్వదేశానికి తిరిగి రావాల్సిన పరిస్థితి ఎదురైంది.

**అస్వస్థతతో ఆసుపత్రిలో చేరిన ఫొగాట్**

ఒలింపిక్స్ సంఘంచే అనర్హత వేటు పడిని ఫొగాట్ అస్వస్థకు గురైంది. అనర్హత వేటు విషయం తెలియగానే అక్కడే కుప్పకూలిపోయింది. ఈ నేపథ్యంలో ఆమె అనారోగ్యానికి గురి కావడంతో ఆసుపత్రిలో చేర్పించినట్లు సమాచారం. డీ హైడ్రేషన్ కారణంగా స్పృహ కోల్పోవడంతో ఈ పరిస్థితి కలిగింది.

**నువ్వు ఛాంపియన్లకే ఛాంపియన్: ప్రధాని నరేంద్ర మోడీ ఓదార్పు**

వినేశ్ ఫొగాట్‌పై అనర్మత వేటు వార్తపై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించారు. ఈ నిర్ణయం తనను ఎంతగానో బాధించిందని విచారం వ్యక్తం చేశారు. "వినేశ్.. నువ్వు ఛాంపియన్లకే ఛాంపియన్!. నీ ప్రతిభ దేశానికి గర్వకారణం. భారతీయులందరికీ నువ్వు స్ఫూర్తిదాయకం. ఈ రోజు నీకు తగిలిన ఎదురు దెబ్బ ఎంతో బాధించింది. దీనిపై వ్యక్తం చేయడానికి నా దగ్గర మాటల్లేవు. కానీ, ఈ బాధ నుండి బయటపడి నువ్వు బలంగా తిరిగి రాగలవని నేను నమ్ముతున్నా. సవాళ్లను ఎదిరించడం నీ నైజం. నీకు మేమంతా అండగా ఉన్నాం" అని ప్రధానమంత్రి మోడీ భరోసా ఇచ్చారు.

## క్వార్టర్స్‌లో టేబుల్ టెన్నిస్ మహిళా టీమ్ ఓటమి

### ఒలింపిక్స్‌లో పతకం వేట నుండి నిష్క్రమణ

**మహిళల రెజ్లింగ్, జావెలిన్, పురుషుల హైజంప్‌లో నిరాశ**

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో మహిళల టేబుల్ టెన్నిస్ ఈవెంట్‌లో భారత్ టీమ్ పోరాటం ముగిసింది. ఇప్పటికే పురుషుల టేబుల్ టెన్నిస్‌లో భారత్ ఆటగాళ్ల ఓటమి పాలై ప్రిక్వార్టర్స్‌లోనే ఇంటిదారి పట్టగా, తాజాగా బుధవారం జరిగిన క్వార్టర్స్‌లో మహిళల జట్టు కూడా ఓటమి పాలైంది. దీంతో పతక వేట నుండి నిష్క్రమించక తప్ప లేదు. ఈ మహిళల టేబుల్ టెన్నిస్ క్వార్టర్స్‌లో జర్మనీ 3-1తేడాతో భారత్‌పై విజయం సాధించింది. తొలుత డబుల్స్‌లో ఆకుల శ్రీజ, అర్చనా కామత్1-3 (5-11, 11-8, 10-12, 6-11)తో యువాన్, జియోనా జట్టు చేతిలో పరాజయం చెందింది. దీంతో జర్మనీ ఆధిక్యంలోకి వెళ్లింది. ఇక సింగిల్స్ తొలి మ్యాచ్‌లో మనికా బత్రా 1-3 ( 11-8, 5-11, 7-11, 5-11)తో కౌఫ్మాన్ అన్నెట్ చేతిలోఓటమి చవిచూసింది. మూడో మ్యాచ్‌లో అర్చనా కామత్ 3-1 (19-17, 1-11, 11-5, 11-9)తో అద్భుతంగా పోరాడి షాన్ జియోనాపై విజయం కైవసం చేసుకుంది. నాగులో మ్యాచ్‌లో శ్రీజ 0-3 (6-11, 7-11, 7-11)తో నిరాశపర్చడంతో భారత్ ఎట్టకేలకు ఓటమి పాలైంది. కాగా మహిళల రెజ్లింగ్‌లో భారత్ రెజ్లర్ అంతిమ్ ఫంగల్ నిరాశపరిచింది. మహిళల 53 కేజీల ప్రిక్వార్టర్స్‌లో అంతిమ్‌పై 0-10తో తుర్కియేకు చెందిన యెట్గిల్ విజయం సాధించింది. ఇందులో ఓడినా రేపిఛెంజ్ రౌండ్ ద్వారా కాంస్య పతక పోరులో తలపడేందుకు అంతిమ్‌కు అవకాశం ఉంటుంది. అలా జరగాలంటే యెట్గిల్ ఫైనల్ చేరాల్సి ఉంటుంది. ఇక అథ్లెటిక్స్ మహిళల జావెలిన్ త్రో క్వాలిఫికేషనల్‌లో భారత్ అథ్లెట్ అన్ను రాణి నిరాశే మిగిల్చింది.ఓవరాల్‌గా తన గ్రూప్‌లో 15వ స్థానంలో నిలిచింది. కాగా పురుషుల హైజంప్ క్వాలిఫికేషన్‌లో సర్వేశ్‌అనిల్ నిరాశపర్చాడు. హైజంప్‌లో2.15 మీటర్లతో సరిపెట్టడంతో ఫైనల్స్‌కు వెళ్లే అవకాశాన్ని కోల్పోయాడు.



వాణిజ్యం

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 7:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో మన సూచీలూ దూసుకెళ్లాయి. సెన్సెక్స్ ఓ దశలో వెయ్యి పాయింట్ల మేర లాభపడగా, నిఫ్టీ 24వేల స్థాయికి తిరిగి చేరింది. దీంతో మూడు రోజుల వరుస నష్టాలకు బ్రేక్‌పడింది. ఉదయం సెన్సెక్స్ 79,565.40 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 79,639.20 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరిన సూచీ చివరికి 875 పాయింట్లు పుంజుకొని 79,468 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 305 పాయింట్లు పెరిగి 24,297పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతోమారకంలో రూపాయి విలువ రూ.83.80గా ఉంది. అదానీ పోర్ట్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఇన్ఫోసిస్ వంటి షేర్లు ముఖ్యంగా లాభపడ్డాయి. ఇండస్‌ఇండ్‌బ్యాంకు, హిందుస్థాన్ యూని లీవర్, టెక్ మహీంద్రా, టైటాన్, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఇటీవలి ప్రపంచ మార్కెట్ల పతనానికి జపాన్ వడ్డీరేట్ల పెంపు ఒక కారణంగా నిలిచింది. అయితే వడ్డీరేట్లు కొంతకాలం పాటు స్థిరంగా కొనసాగిస్తామని బ్యాంకు ఆఫ్ జపాన్ ఇన్వెస్టర్లకు తాజాగా హామీఇవ్వడం ప్రపంచ మార్కెట్లకు ఊపిరిపోసింది. దీంతో డాలరుతో పోలిస్తే జపనీస్ యెన్ విలువ కూడా పడిపోయింది. జపాన్ ప్రకటనతో ఆసియా మార్కెట్లు సానుకూలంగా స్పందించాయి. మన మార్కెట్లలోనూ అదే ఉత్సాహం కనిపించింది. అమెరికా మార్కెట్లు లాభాల్లో ముగియగా, అమెరికా స్టాక్ ఫ్యూచర్స్ కూడా లాభాల్లో కొనసాగుతున్నాయి.పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చుతాయన్న సంకేతాలూ ఇటీవలి ప్రపంచకుదుపునకు కారణమయ్యాయి. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ప్రస్తుతానికి అలాంటి వాతావరణం కనిపించకపోవడమూ ప్రపంచ మార్కెట్లు పాజిటివ్‌గా తీసుకున్నాయి.



## ఐటి స్టాక్స్ కొనుగోలు చేస్తున్న ఎఫ్‌పిఐలు

**ముంబై, ఆగస్టు 7:** భారత్ ఐటిరంగం మెరుగ్గా ఉండడంతో విదేశీ పెట్టుబడిదారుల చూపు ఈ కేటగిరిపై ఎక్కువగా పడింది. తాజాగా నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ (ఎన్‌ఎస్‌డిఎల్) వచ్చిన నివేదిక ప్రకారం, విదేశీ పోర్ట్ ఫోలియో పెట్టుబడిదారులు (ఎఫ్‌పిఐలు) జులై నెలలో 1.40బిలియన్ డాలర్ల విలువైన భారతీయ ఐటి స్టాక్‌లను కొనుగోలు చేశారు. ఇది 2022 తర్వాత అత్యధికం కావడం విశేషం. సెప్టెంబరులో అమెరికా ఫెడ్ వడ్డీరేట్ల తగ్గింపు ఉండడం, అలాగే ఇటీవల కాలంలో భారత ఐటి కంపెనీల ఆర్థిక ఫలితాలు ఆశాజనకంగా ఉండడంతో ఎఫ్ఐలు ఐటి షేర్లను కొనుగోలు చేయడానికి ఆసక్తి కనబరిచారని మార్కెట్ నిపుణులు అంచనా వేశారు. విదేశీ ఇన్‌ఫ్లోల కారణంగా నిఫ్టీ ఐటి ఇండెక్స్ జులైలో దాదాపు 13శాతం లాభపడింది. ఇది ఆగస్టు 2021 నుంచి దాని అత్యుత్తమ నెలవారీ పనితీరుగా నిలిచింది. ముఖ్యంగా జూన్ త్రైమాసికంలో నిర్వహణ పనితీరులో పుంజుకోవడం, మెరుగైన డీల్ మార్పిడి రేట్లు ఎఫ్‌పిఐ ఆసక్తిని పెంచడానికి దోహదపడ్డాయి. దేశీయ దిగ్గజ కంపెనీలు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్), ఇన్ఫోసిస్ వంటి ప్రముఖ ఐటి కంపెనీలు జూన్ త్రైమాసిక అంచనాలను అధిగమించి సానుకూల అంచనాలను అందించా




యి. ఐటి రంగం కాకుండా ఆటోమొబైల్, మెటల్స్, కేపిటల్ గూడ్స్ రంగాలలో స్థిరమైన ఆదాయాలు ఊపందుకోవడంతో కూడా ఎఫ్‌పిఐలు తమ హోల్డింగ్‌లను పెంచారు. ఎన్ఎస్‌సిఎల్ డేటా ప్రకారం, జులైలో భారతీయ మార్కెట్లలో మొత్తం ఎఫ్‌పిఐ ఇన్‌ఫ్లోలు నాలుగు నెలల గరిష్ట స్థాయిక 323.65 బిలియన్ రూపాయలకు పెరిగాయి.

## సుజ్లాన్ షేర్ల ర్యాలీ

**ముంబై, ఆగస్టు 7:** భారత్ గ్రీన్ ఎనర్జీ దిశగా వేస్తున్న ప్రతి అడుగు సుజ్లాన్ ఎనర్జీ కంపెనీ షేర్లపై ఇన్వెస్టర్ల దృష్టిని పెంచుతోంది. దీనికి తోడు కంపెనీ వేగంగా వ్యాపారవృద్ధిలో భాగంగా చేస్తున్న ప్రయత్నాలు సైతం కంపెనీ షేర్లను సానుకూలంగా ప్రభావితం చేస్తున్నాయి. విదేశీ బ్రోకరేజీ మోర్గాన్ స్టాన్లీ దేశీయ పునరుత్పాదక ఇంధన పరిష్కారాల సంస్థ సుజ్లాన్ షేర్లపై 'ఓవర్ వెయిట్' సిఫార్సును కొనసాగిస్తూ షేరుకు రూ.73.40 టార్గెట్ ధరగా ప్రకటించింది. దీంతో కంపెనీ షేర్ల ధర ఇంట్రాడేలో 5శాతం పెరిగాయి. సుజ్లాన్ ఎనర్జీ క్రితం ముగింపు ధర కంటే టార్గెట్ ధర దాదాపు 11శాతం ఎక్కువ. అలాగే సంజయ్ ఘోదావత్ గ్రూప్ రెనోమ్ ఎనర్జీ సర్వీసెస్‌లో 76శాతం వాటాను రెండు విడతలుగా కొనుగోలు చేసేందుకు ఎగ్జిక్యూటెడ్ డెఫినిటివ్ ఒప్పందాలపై సంతకం చేయడం కూడా స్టాక్ పెరుగుదలకు దారితీసింది. విండ్‌లో 1,782 మెగావాట్లు, సోలార్‌లో 148 మెగావాట్లు, కస్టమర్ విభాగాల్లో నిర్వహణలో ఉన్న బిఒపిలో 572 మెగావాట్ల ఆస్తులతో రీనోమ్ దేశంలోనే అతిపెద్ద మల్టీ బ్రాండ్ ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ సర్వీస్ ప్రొవైడర్ సంస్థగా కొనసాగుతోంది. రెనమ్ ఎనర్జీ డీల్‌లో మొదటి విడతగా రూ.400 కోట్లతో 51శాతం వాటాను కొనుగోలు చేయనున్నట్లు సుజ్లాన్ యాజమాన్యం తెలిపింది. అలాగే రెండవ విడతలో సుజ్లాన్ ఎనర్జీ 18నెలల్లోపు రూ.260 కోట్లతో అదనంగా 25 శాతం వాటాను కొనుగోలు చేస్తుంది. 2023 నాటికి 500 జిడబ్ల్యూ పునరుత్పాదక ఇంధన సంస్థాపనలను సాధించాలనే భారతదేశ లక్ష్యంతో తాము మార్కెట్లో వివిధ రకాలైన సాంకేతికతలు, విండ్ టర్బైన్‌లు ముందుకు సాగడం చూస్తున్నట్లు కొనుగోలుపై సుజ్లాన్ ఎనర్జీ 18 నెలల్లోపు రూ.260 కోట్లతో అదనంగా 25 శాతం వాటాను కొనుగోలు చేస్తుంది. బుధవారం ఎన్ఎస్ఇలో సుజ్లాన్ ఎనర్జీ లిమిటెడ్ స్టాక్ ధర రూ.69.58గా ఉంది. ఇదే క్రమంలో మార్కెట్లోని ఇతర బ్రోకరేజ్ సంస్థలు కంపెనీ షేర్లపై అందించిన టార్గెట్ ధరలను గమనిస్తే, సుజ్లాన్ ఎనర్జీపై జెఎం ఫైనాన్షియల్ టార్గెట్ ధరను రూ.71గా ఉంచింది. అలాగే జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ టార్గెట్ ధరను రూ.73గా ఉండగా, ఆనంద్ రాఠీ షేర్లు అండ్ స్టాక్ బ్రోకర్ల టార్గెట్ రూ.68, నువామా ఇనిస్టిట్యూషనల్ ఈక్విటీస్ రూ.64 వద్ద టార్గెట్ ధరను కలిగి ఉన్నాయి.




## చైనాలో 16 లక్షల టెస్లా కార్ల బైబ్యాక్

**బీజింగ్, ఆగస్టు 7:** ప్రముఖ విద్యుత్తు వాహన తయారీ సంస్థ టెస్లా కీలక నిర్ణయం తీసుకుంది. చైనాలో దాదాపు 16 లక్షల కార్లను రీకాల్ చేయాలని నిర్ణయించింది. చిన్న సాఫ్ట్‌వేర్ లోపమే అందుకు కారణమని తెలిపింది. సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్‌ను అందించి లోపాన్ని సవరిస్తామని తెలిపింది. కారు ట్రంక్ లాక్ విషయంలో కొన్ని లోపాలున్నట్లు గుర్తించామని టెస్లా ప్రకటించింది. కారు ప్రయాణిస్తున్న సమయంలో ట్రంక్ డోర్ దానికదే తెరుచుకునే ప్రమాదం ఉందని తెలిపింది. ఈ సమస్యను సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్ ద్వారా ఉచితం గానే పరిష్కరిస్తామని తెలిపింది. దిగుమతి చేసుకున్న మోడల్ ఎస్, మోడల్ ఎక్స్ సహా దేశీయంగా తయారు చేసిన మోడల్ 3, మోడల్ వై కార్లలో ఈ సమస్య ఉన్నట్లు తెలిపింది. 2020 అక్టోబర్ 15 నుంచి 2024 జులై 17 వరకు తయారు చేసిన కార్లకు అప్‌గ్రేడ్ అవసరమని వెల్లడించింది. టెస్లాకు చైనా ప్రధాన మార్కెట్. అమ్మకాలతో పాటు తయారీ కూడా అక్కడే ఎక్కువగా జరుగుతోంది. ఈ మధ్య టెస్లాకు అక్కడి దేశీయ సంస్థల నుంచి తీవ్రపోటీ ఎదురవుతోంది. దీంతో కార్ల ధరలను పెద్ద ఎత్తున తగ్గించింది. అయినప్పటికీ, చివరి త్రైమాసికంలో కంపెనీ ఆదాయం భారీగా తగ్గడం విశేషం.



## రూపే క్రెడిట్ కార్డుదారులకు గుడ్‌న్యూస్..

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** రూపే క్రెడిట్ కార్డులకు సంబంధించి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ (ఎన్‌పిసిఐ) బ్యాంకులకు కీలక సూచన చేసింది. ఇతర కార్డు లావాదేవీలపై అందించే రివార్డులు, ఇతర ప్రయోజనాలు మాదిరిగానే రూపే కార్డులకు, వాటితో చేసే యుపిఐ లావాదేవీలకూ అందించాలని పేర్కొంది. సెప్టెంబర్ 1 నుంచి తమ ఆదేశాలు పాటించాలని సూచించింది. దీనివల్ల రూపే కార్డులను ఉపయోగించి సాధారణ, యుపిఐ లావాదేవీలు చేసే వారు మరిన్ని రివార్డులను అందుకొనే అవకాశం ఉంది. క్రెడిట్ కార్డు రివార్డులు అనేవి కార్డు వినియోగం పెంచడంలో కీలకభూమిక పోషిస్తాయి. రూపే క్రెడిట్ కార్డు, రూపే క్రెడిట్ కార్డు యుపిఐ లావాదేవీలపై అందించే ప్రయోజనాలు, ఇతర కార్డు లావాదేవీలపై అందిస్తున్న రివార్డులు, ఇతర ప్రయోజనాలతో పోలిస్తే ఏ మాత్రం తక్కువ కాకుండా చూసుకోవాలని అని ఎన్‌పిసిఐ బ్యాంకులకు సూచించింది. సెప్టెంబర్ 1 నుంచి తమ ఆదేశాలు అమలయ్యేలా చూడాలని పేర్కొంది. ఇంటర్‌ఛేంజ్ ఫీజు వర్తించే లావాదేవీలను దీన్నుంచి మినహాయించింది. క్రెడిట్ కార్డులను వినియోగించి యుపిఐ లావాదేవీలు చేసే వెసులుబాటును ఆర్‌బిఐ 2022లో కల్పించిన విషయం విదితమే. దీంతో రూపే క్రెడిట్ కార్డుల జారీని బ్యాంకులు మొదలు పెట్టాయి. ఫిజికల్‌గానూ, డిజిటల్‌గానూ ఈ క్రెడిట్ కార్డులను జారీచేస్తున్నాయి. అయితే రూపే క్రెడిట్ కార్డు లావాదేవీలపై ఇస్తున్న రివార్డులు, ఇతర క్రెడిట్ కార్డుల కంటే తక్కువగా ఉంటున్నాయి. ఈ అంతరాన్ని తొలగించేందుకు తాజాగా ఎన్‌పిసిఐ ఆదేశాలు ఇచ్చింది. ఉదాహరణకు సాధారణ కార్డులు ఏదేని లావాదేవీపై ఒకశాతం ప్రయోజనాన్ని అందిస్తుంటే, రూపే వెర్షన్ కార్డులకు కూడా అవే ప్రయోజనాలను అందించాల్సి ఉంటుంది. ఫ్యూయల్, ఇఎంఐ లావాదేవీలు, ఇ-వ్యాలెట్ లోడింగ్ వంటి లావాదేవీలకు క్రెడిట్ కార్డు రివార్డులు వర్తించవు.




## టెల్కోలకు ట్రాయ్ అల్టిమేటం..

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** టెలికం సేవల్లో నాణ్యతా ప్రమాణాలకు సంబంధించిన నిబంధనల అమలు విషయంలో వెనక్కి తగ్గేదిలేదని టెలికం రెగ్యులేటరీ ట్రాయ్ స్పష్టం చేసింది. విస్తృత సంప్రదింపుల అనంతరం వీటిని జారీ చేశామని, పునరాలోచన చేసే అవకాశమే లేదని ట్రాయ్ చైర్మన్ అనిల్ కుమార్ లహోతి పేర్కొన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకపోతే యూజర్లకు పరిహారం, వాటిని పాటించడంలో విఫలమైతే కంపెనీలకు విధించే జరిమానా పెంచుతూ ఇటీవల ట్రాయ్ నిబంధనలు తీసుకొచ్చింది. వీటి అమలుకు ఆరు నెలల గడువు నిర్దేశించింది. ఈ నిబంధనలపై టెలికం కంపెనీలు పెదవి విరుస్తున్న వేళ ట్రాయ్ చీఫ్ ఈ విధంగా స్పందించడం విశేషం. నాణ్యతా ప్రమాణాలకు సంబంధించి దీర్ఘకాలం పాటు సంప్రదింపులు జరిపిన అనంతరమే ఈ నిబంధనలు తీసుకొచ్చామని ట్రాయ్ చైర్మన్ పేర్కొన్నారు. వినియోగదారుడికి నాణ్యతతో కూడిన సేవలు అందాలనే ఉద్దేశంతోనే వీటిని తీసుకొచ్చామన్నారు. వినియోగ దారులకు మెరుగైన సేవలు అందించడానికి టెలికం కంపెనీలు తమ మౌలిక సదుపాయాలను మెరుగుపరుచుకుంటాయని పేర్కొన్నారు. బ్రాండ్‌బ్యాండ్ ఇండియా ఫోరమ్ నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా దీనిపై మాట్లాడారు. అలాగే శాటిలైట్ ఆధారిత టెలికం సర్వీసులకు సంబంధించి అనుసరించాల్సిన నియమనిబంధనలపై నెల రోజుల్లో సంప్రదింపుల ప్రక్రియను ప్రారంభించనున్నట్లు ట్రాయ్ చీఫ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. సిఫార్సులు చేయాలని తమను కోరిన నేపథ్యంలో త్వరలోనే సంప్రదింపులను ప్రారంభించనున్నట్లు చెప్పారు. జిల్లా స్థాయిలో నెట్‌వర్క్ అంతరాయం కలిగితే పోస్ట్‌పెయిడ్ కస్టమర్లకు అద్దెపై రిబేటు ఇవ్వాలి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.